

# సంక్షిప్త మార్గదర్శిని :
# నవముస్లిములకు ఇస్లాం వివరణ

## నవముస్లిముల కోసం సంక్షిప్త పాఠ్యప్రణాళిక

Osoul Center
www.osoulcenter.com
Rabwah

# సంక్షిప్త మార్గదర్శిని :
# నవముస్లిములకు ఇస్లాం వివరణ

నవముస్లిముల కోసం సంక్షిప్త పాఠ్యప్రణాళిక

مركز أصول
Osoul Center
www.osoulcenter.com

مركز أصول
Osoul Center
www.osoulcenter.com


- ఈ ప్రచురణను ఒసూల్ సెంటర్ రూపకల్పన చేసినది.
- సెంటర్ ఈ ప్రచురణను ఏ విధంగానైనా ముద్రించడానికి మరియు ప్రచురించడానికి అనుమతిస్తుంది, అయితే మూలాన్ని సూచించడంతోపాటు అసలు వచనం(టెక్స్ట)లో ఎటువంటి మార్పులు చేయకపోవడం వంటి నిబంధనలకు లోబడి ఉంటుంది.
- ముద్రణ విషయంలో, ఒసూల్ సెంటర్ ఆమోదించిన నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉండవలసి ఉంటుంది.

بسم الله الرحمن الرحيم

అపార కరుణామయుడు, పరమ
కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

# పరిచయం

మనకు ఇస్లాం మార్గం చూపించి, శాంతి వైపు నడిపించిన అల్లాహ్‌కే సర్వస్తుతులు చెల్లుతాయి. ఆయన మన మధ్యలో సర్వ మానవాళిలోకెల్లా సర్వశ్రేష్ఠుడైన వ్యక్తి(స)ని మనకు ప్రవక్తగా పంపాడు. ఆయన(స) పై అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీర్వాదాలు నిత్యం కురిపించుగాక. ఇక అసలు విషయానికి వస్తే :

మీకు సత్యధర్మమైన ఇస్లాంతో పరిచయం చేసే ఈ కోర్సును అందించడం మాకు ఆనందంగా ఉంది. ఇస్లాం యొక్క ప్రాథమిక సిద్ధాంతాలను మరియు ఆచరణలను వివరించే ఈ కోర్సు, మీ ధర్మం గురించి తెలుసుకోవడానికి మరియు ఇస్లామీయ ఆచారాలను పాటించడానికి మీకు ఒక మార్గదర్శిగా ఉపయోగపడుతుంది. ఈ కోర్సు మీకు ఈ క్రింది అంశాలను అందిస్తుంది:

1. ఇస్లాం మరియు దాని అత్యంత ప్రధాన అంశాల గురించిన సంక్షిప్త వివరణ.
2. పవిత్ర ఖుర్ఆన్ యొక్క అవలోకనం మరియు కొన్ని చిన్న చిన్న ఖుర్ఆన్ అధ్యాయాల (సూరాల) అర్థాల వివరణ.
3. తప్పనిసరి ఆరాధనల యొక్క నియమాల సంక్షిప్త వివరణ.
4. ఇస్లాంలో లావాదేవీలు, ఆచారాలు మరియు నైతిక నడవడిక యొక్క అత్యంత ప్రముఖమైన నియమాల సంక్షిప్త వివరణ.

ఈ పాఠ్యాంశాన్ని బోధనా ప్రణాళిక ప్రకారం పలు విభాగాలుగా విభజించారు. ప్రతి విభాగంలోని పాఠాలు ఆరు రోజుల పాటు బోధించేలా రూపొందించబడ్డాయి, ప్రతి పాఠం ఎంత సమయం తీసుకుంటుందో కూడా పేర్కొన్నారు. కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారు సమాచారాన్ని గుర్తుంచుకోవడానికి, అర్థం చేసుకోవడానికి సహాయపడేలా అనేక యాక్టివిటీలు, అభ్యాసనాలతో ఈ పాఠ్యాంశాన్ని ఒక బోధనా పద్ధతిలో రూపొందించారు. అంతేకాకుండా ప్రతి విభాగం చివరలో మూల్యాంకన ప్రశ్నలు కూడా ఉన్నాయి.

తద్వారా విద్యార్థులు తాము నేర్చుకున్న దానిపై తమ అవగాహన స్థాయిని అంచనా వేసుకోవచ్చు.

కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారి అభ్యాస ప్రక్రియను మెరుగుపరచడానికి, పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడంలో వారికి సహాయపడటానికి ఈ పాఠ్యాంశంలో అనేక అంశాలు చేర్చబడ్డాయి. అవి:

ముఖ్యమైన సమాచారం: ఈ రంగు ఈ సమాచారం యొక్క ప్రాముఖ్యతను మరియు పాఠం చివరిలో దానికి సంబంధించిన ప్రశ్న వచ్చే అవకాశాన్ని సూచిస్తుంది.



ఈ గమనిక వచనంలో పేర్కొన్న పదం యొక్క నిర్వచనం మరియు వివరణను సూచిస్తుంది.

చర్చించండి



ఈ పేరా ఒక ఉపాధ్యాయుడు మరియు విద్యార్థి మధ్య జరిగే చర్చను సూచిస్తుంది, దీని లక్ష్యం విద్యార్థి యొక్క ఆలోచనా మరియు హేతుబద్ధంగా ఆలోచించగలిగే నైపుణ్యాలను పెంపొందించడం.



అదనపు పఠనం

అదే అంశంపై విలువైన మరింత అదనపు సమాచారం, ఈ పాఠం ఒసూల్ సెంటర్ ద్వారా రూపొందించబడింది

అభ్యసనము



ఇందులో ఆలోచింపజేసే, విశ్లేషించేలా చేసే లేదా గుర్తుపెట్టుకునేలా చేసే ఒక ఆచరణాత్మక అభ్యసనం ఉంటుంది.

ఆనందదాయకమైన విద్యా యాత్రకు స్వాగతం.

# బోధనా ప్రణాళిక

| సమావేశం | అంశాలు | సమయం |
|---|---|---|
| **మొదటి రోజు** | | |
| మొదటి సమావేశం | పరిచయాలు<br>1. పరిచయం మరియు గమనికలు<br>2. అస్తిత్వానికి సంబంధించిన ప్రశ్నలు: (మనం ఎవరం? మనం ఎక్కడికి వెళ్తున్నాం?)<br>3. మార్గదర్శకత్వం యొక్క అనుగ్రహం | 10 నిమిషాలు |
| | ఇస్లాం :<br>1. ఇస్లాం అంటే ఏమిటి?<br>2. నేను ఇస్లాం ఎందుకు స్వీకరించాలి?<br>3. ఇస్లాం యొక్క సార్వత్రికత<br>4. గతపాపాలన్నింటినీ ఇస్లాం క్షమించివేస్తుంది<br>5. చిట్టచివరి ధర్మం ఇస్లాం<br>6. దైవదైవప్రవక్త ముహమ్మద్ (స)<br>7. ఇస్లాంలో విశిష్టత, గొప్పతనం యొక్క ప్రమాణం<br>8. ఇస్లాం యొక్క మూల స్థంబాలను (అర్కానుల్ ఇస్లాం) నేర్చుకోవడం. | 30 నిమిషాలు |
| | నేను ఇస్లాం ఎలా స్వీకరించాలి?:<br>1. రెండు విశ్వాస ప్రకటన సాక్ష్యాలు<br>2. రెండు సాక్ష్యాల అర్థం ?<br>3. రెండు సాక్ష్యాల యొక్క బాధ్యతలు, ఆవశ్యకాలు | 20 నిమిషాలు |
| **విరామం** | | |
| రెండవ సమావేశం | నేను వదూ ఎలా చేయాలి? (ఆచరణాత్మకంగా) | 20 నిమిషాలు |
| | నేను నమాజు ఎలా చేయాలి? (ఆచరణాత్మకంగా) | 20 నిమిషాలు |
| | సూరా అల్-ఫాతిహాను కంఠస్థం చేయడం మరియు దాని అర్థాన్ని అవగాహన చేసుకోవడం | 20 నిమిషాలు |

మొదటి రోజు నోట్ చేయవలసిన గమనికలు

........................................

........................................

........................................

........................................

........................................

| సమావేశం | అంశాలు | సమయం |
|---|---|---|
| | **రెండవ రోజు** | |
| మొదటి సమావేశం | విశ్వాసం అంటే ఏమిటి?<br>విశ్వాసం యొక్క మూలస్తంభాలు (అర్కానుల్ ఈమాన్):<br>1. అల్లాహ్‌పై విశ్వాసం.<br>2. దైవదూతలపై విశ్వాసం.<br>3. అవతరించిన దైవ గ్రంధాలపై విశ్వాసం.<br>4. దైవదూతలపై విశ్వాసం.<br>5. తీర్పు దినం పై విశ్వాసం.<br>6. విధిరాత పై విశ్వాసం.<br>విశ్వాసం యొక్క ఫలాలు | **20** నిమిషాలు |
| | దివ్య ఖుర్ఆన్ :<br>1. ఖుర్ఆన్ అంటే ఏమిటి?<br>2. ఆత్మ మరియు బుద్ధికి ఆహారం ఈ ఖుర్ఆను.<br>3. ఖుర్ఆన్ అనేది ఒక జీవన విధానం.<br>4. ఖుర్ఆన్ లో దైవప్రవక్తల గాథలు. | **20** నిమిషాలు |
| | సూరా అల్-ఇఖ్లాస్‌ను కంఠస్తం చేయడం మరియు దాని అర్థాన్ని అర్థం చేసుకోవడం | **20** నిమిషాలు |
| | **విరామం** | |
| రెండవ సమావేశం | ఆరాధన:<br>1. ఆరాధన అంటే ఏమిటి.<br>2. ఆరాధనలు స్వీకరించబడేందుకు షరతులు.<br>3. ఆరాధనలో రకాలు. | **15** నిమిషాలు |
| | శుద్ధి (తహారా)<br>శుద్ధి యొక్క రకాలు :<br>1. భౌతిక శుద్ధి: వస్తువులు/పదార్థాలలో ప్రాథమిక, మూల నియమం 'శుద్ధత'. అశుద్ధ పదార్థాల విషయానికి వస్తే అశుద్ధతను తొలగించడం ప్రాథమికాంశం, ఉదాహరణకు బహిర్భూమికి వెళ్ళడం. అశుద్ధతను దూరం చేయడం వగైరా.<br>2. అంతర్గత శుద్ధి: హదస్(అశుద్ధత) ను తొలగించడం, నీటి ద్వారా హదస్ తొలగింపబడుతుంది | **45** నిమిషాలు |

రెండవ రోజు నోట్స్

| సమావేశం | అంశాలు | సమయం |
|---|---|---|
| | **మూడవ రోజు** | |
| మొదటి సమావేశం | నేను వదూ ఎలా చేయాలి? (సైద్ధాంత పరంగా)<br>1. వదూ అంటే ఏమిటి.<br>2. మనం వదూ ఎలా చేయాలి ?<br>3. వదూను భంగపరిచే అంశాలు<br>4. వదూలోని వాజిబులు (తప్పనిసరి అంశాలు)<br>5. సాక్సుల పై మసహ్ చేయడం | **40** నిమిషాలు |
| | సూరా అల్-ఫలక్‌ను కంఠస్తం చేయడం మరియు దాని భావాన్ని అర్థం చేసుకోవడం | **20** నిమిషాలు |
| | **విరామం** | |
| రెండవ సమావేశం | గుసుల్ (స్నానం యొక్క ధార్మిక విధానం) ఎలా చేయాలి?<br>1. గుసుల్ అంటే ఏమిటి ?<br>2. మనం గుసుల్ ఎలా చేయాలి?<br>3. గుసుల్ ఎప్పుడు తప్పనిసరి అవుతుంది ?<br>4. లైంగిక అశుద్ధతలో ఉన్న వ్యక్తికి నిషిద్ధమైన అంశాలు<br>5. తయమ్ముమ్. | **20** నిమిషాలు |
| | ఋతుస్రావం మరియు ప్రసవానంతర రక్తస్రావం:<br>1. స్త్రీ నుండి వెలువడే రక్తం యొక్క రకాలు.<br>2. ఋతుస్రావం మరియు ప్రసవానంతర రక్తస్రావం గురించిన నియమాలు. | **20** నిమిషాలు |
| | సూరా అన్-నాస్‌ను కంఠస్తం చేయడం మరియు దాని భావాన్ని అర్థం చేసుకోవడం | **20** నిమిషాలు |

మూడవ రోజు నోట్ చేయవలసిన గమనికలు

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

| సమావేశం | అంశాలు | సమయం |
|---|---|---|
| | **నాల్గవ రోజు** | |
| మొదటి సమావేశం | సూరా అల్-కాఫిరూన్‌ను కంఠస్థం చేయడం మరియు దాని భావాన్ని అర్థం చేసుకోవడం | **20** నిమిషాలు |
| | నేను నమాజును ఎలా చేయాలి?<br>1. నమాజు అంటే ఏమిటి?<br>2. మనం నమాజు ఎందుకు చేస్తాం?<br>3. నమాజు యొక్క ఔన్నత్యం మరియు స్థానం.<br>4. నమాజు యొక్క షరతులు.<br>5. ఐదు నమాజులు.<br>6. నమాజు ఎలా చేయాలి ? | **40** నిమిషాలు |
| | **విరామం** | |
| రెండవ సమావేశం | నమాజు:<br>1. పరిపూర్ణమైన విధానముతో నమాజును ఆచరించడం<br>2. శుక్రవారపు  నమాజు. | **60** నిమిషాలు |

నాల్గవ రోజు నోట్ చేయవలసిన గమనికలు

| సమావేశం | అంశాలు | సమయం |
|---|---|---|
| | **ఐదవ రోజు** | |
| మొదటి సమావేశం | సూరా అల్-కౌతర్‌ను కంఠస్థం చేయడం మరియు దాని అర్థాన్ని అర్థం చేసుకోవడం | **20** నిమిషాలు |
| | జకాత్:<br>1. జకాత్ అంటే ఏమిటి?<br>2. మనం ఎందుకు జకాతు ఇస్తాము?<br>3. జకాతును ఇచ్చే విధానం ఏమిటి? | **20** నిమిషాలు |
| | ఉపవాసం:<br>1. ఉపవాసం అంటే ఏమిటి?<br>2. మనం ఉపవాసం ఎందుకు ఉంటాము?<br>3. ఉపవాసాన్ని భంగపరిచే అంశాలు<br>4. రమదానులో ఉపవాసం విరమించుకోవడం అనుమతించబడిన వారు. | **20** నిమిషాలు |
| | హజ్:<br>1. హజ్ అంటే ఏమిటి?<br>2. మనం ఎందుకు హజ్ చేస్తాము?<br>3. హజ్ ఎవరికి తప్పనిసరి? | **10** నిమిషాలు |
| | **విరామం** | |
| రెండవ సమావేశం | సూరా అల్-అసర్‌ను కంఠస్థం చేయడం మరియు దాని భావాన్ని అర్థం చేసుకోవడం | **20** నిమిషాలు |
| | దుస్తులు:<br>1. దుస్తుల విషయంలో ప్రాథమిక నియమం.<br>2. నిషేధించబడిన దుస్తులు. | **30** నిమిషాలు |
| | ఆహారం మరియు పానీయం:<br>1. ఆహారం మరియు పానీయాలలోని ప్రాథమిక/ మూల నియమం.<br>2. నిషేధించబడిన ఆహారాలు మరియు పానీయాలు.<br>3. జంతువును జబహ్ చేయడం లోని ధార్మిక షరతులు?<br>4. రెస్టారెంట్లు మరియు దుకాణాలలో జబహ్ చేయబడిన జంతువుల విషయంలోని నియమాలు. | **30** నిమిషాలు |

ఐదవ రోజు నోట్ చేయవలసిన గమనికలు

| సమావేశం | అంశాలు | సమయం |
|---|---|---|
| | **ఆరవ రోజు** | |
| మొదటి సమావేశం | ఆర్థిక లావాదేవీలు:<br>1. ఆర్థిక లావాదేవీలు అంటే ఏమిటి?<br>2. ఆర్థిక లావాదేవీలలోని ప్రాథమిక నియమం.<br>3. నిషిద్ధ ఆర్థిక లావాదేవీలు. | |
| | ఉత్తమ నడవడిక :<br>1. ఇస్లాంలో నైతిక నడవడిక.<br>2. ఉత్తమ నడవడిక యొక్క ఔన్నత్యం.<br>3. ఇస్లాంలో ఉత్తమ నడవడికలకు అవకాశం గల క్షేత్రాలు. | |
| | **విరామం** | |
| రెండవ సమావేశం | కంఠస్థం చేసిన సూరాల సమీక్ష. | |
| | వదూ మరియు నమాజు యొక్క విధానం యొక్క సమీక్ష. | |

ఆరవ రోజు నోట్ చేయవలసిన గమనికలు

# పార్యాంశాలు

మొదటి విభాగం (యూనిట్)

## ఇస్లాం ధర్మం


1 ఇస్లాం మరియు కీలక ప్రశ్నలు 16
2 ఇస్లాం అంటే ఏమిటి? 20
3 నేను ఇస్లాంను ఎలా స్వీకరించాలి ? 26
4 విశ్వాసం 30




రెండవ విభాగం

## పవిత్ర ఖుర్ఆన్


1 ఖుర్ఆన్ గురించి తెలుసుకోండి 38
2 చిన్న సూరాల వివరణ 44




## మూడవ విభాగం

# ఆరాధనలు


1 ఆరాధన 54

2 శుద్ధత 58

3 వుదూ 62

4 గుస్ల్ 68

5 ముస్లిం మహిళకు సంబంధించిన నియమాలు 72

6 నమాజు 76

7 జకాత్ (విధి దానం) 84

8 ఉపవాసం 88

9 హజ్ 92




## నాల్గవ విభాగం

# ఇస్లామీయ నియమాలు


1 దుస్తులు 100

2 ఆహారం మరియు పానీయాలు 104

3 ఆర్థిక లావాదేవీలు 108

4 ఉత్తమ నడవడిక 112






## మొదటి విభాగం

# ఇస్లాం ధర్మం







## విభాగంలోని పాఠాలు


1. ఇస్లాం మరియు కీలక ప్రశ్నలు
2. ఇస్లాం అంటే ఏమిటి?
3. నేను ఇస్లాంను ఎలా స్వీకరించాలి ?
4. విశ్వాసం








## మొదటి పాఠం

# ఇస్లాం మరియు కీలక ప్రశ్నలు

### పరిచయం

మానవ ఉనికి సంబంధించిన ప్రశ్నలు మానవ మనస్సును ఎల్లప్పుడూ తడుతూ ఉంటాయి. మనం ఎవరం? మనం ఎక్కడి నుండి వచ్చాము? మన జీవిత ఉద్దేశ్యం ఏమిటి? మన అంతిమ గమ్యం ఏమిటి? మరణానంతరం ఏం జరుగుతుంది? ఇలాంటి శాశ్వత ప్రశ్నలకు ఇస్లాం సమగ్రమైన మరియు సంతృప్తికరమైన సమాధానాలు అందిస్తుంది.

### మొదటి ప్రశ్న

## మనం ఎవరం?

ఇస్లాం మానవుడిని సృష్టికర్త అయిన అల్లాహ్ సృష్టించిన అనేక జీవులలో ఒకడిగా పరిచయం చేస్తుంది. అల్లాహ్ అతడిని ఇతర సృష్టితాల కంటే శ్రేష్ఠమైన స్థానాన్ని ఇచ్చి, తన జీవితకాలంలో తన విధులను నెరవేర్చడంలో సహాయపడటానికి అనేక ఇతర సృష్టితాలను అతనికి అధీనంలో ఉంచాడు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "మేము ఆదం సంతతికి గౌరవం నొసంగాము. వారికి నేలపైనా, నీటిలోనూ నడిచే వాహనాలను ఇచ్చాము. ఇంకా పరిశుద్ధమైన వస్తువులను వారికి ఆహారంగా ప్రసాదించాము. మేము సృష్టించిన ఎన్నో సృష్టితాలపై వారికి ఆధిక్యతను ఇచ్చాము". (అల్ ఇస్రా 70)

అల్లాహ్ మానవునిలో ఈ క్రింది వాటి నుండి పోలికలను ఉంచాడు:

- శుద్ధత మరియు ఆరాధనలో దైవదూతల మాదిరి పోలికలు ఇచ్చాడు.
- అవిధేయత మరియు మొండితనంలో షైతానుల మాదిరి పోలికలు ఇచ్చాడు.
- కోరికలు మరియు వాంఛలను తీర్చుకోవడంలో జంతువుల మాదిరి పోలికలు ఇచ్చాడు.

మరియు అతనిలో మంచికి, చెడుకి సిద్ధపడే స్వభావాన్ని ఉంచాడు, అలాగే మంచిని చెడు నుండి వేరు చేయగలిగే సహజజ్ఞానం మరియు బుద్ధిని ప్రసాదించాడు.

అతనిని స్వేచ్ఛాయుతంగా, తన ఎంపికలకు మరియు ఆచరణలకు బాధ్యత వహించేలా చేశాడు.

దైవదూతలు: అల్లాహ్ సృష్టించిన సృష్టిలో ఒక భాగం, వారు కాంతి నుండి సృష్టించబడ్డారు. వారు అల్లాహ్ ఆజ్ఞలకు లోబడి, ఆయన ఆదేశాలను శిరసావహించే పవిత్రమైన దాసులు. వారి సంఖ్య ఎంత ఉన్నదో కేవలం అల్లాహ్'కు మాత్రమే తెలుసు.

## రెండవ ప్రశ్న

### మనం ఎక్కడి నుండి వచ్చాము, ఎందుకు వచ్చాము?

మానవ సృష్టి మూలం మట్టి అని ఇస్లాం వివరిస్తుంది. అల్లాహ్ ఆదం(అ)ను మట్టి నుండి సృష్టించాడు, ఆయన(అ) మానవాళి అందరికీ పితామహుడు.

> **ఆదం (అ)**
> ఖుర్ఆన్'లో అల్లాహ్ ఆదం(అ) సృష్టి గాథను మరియు వారి(అ)తో షైతాన్ ఎలా శత్రుత్వం ప్రారంభించాడో వివరించాడు. (బఖరా:30-39).

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "నిశ్చయంగా మేము మనిషి(ఆదం)ని మట్టిసారముతో సృజించాము". (మోమినున్: 12).

అయితే, ఈ మానవుడిని సృష్టించడంలో ఉన్న ప్రధాన ఉద్దేశ్యం - తన సృష్టిపై ఎటువంటి అవసరం లేనివాడై ఉండి కూడా - అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించడం.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "నేను జిన్నాతులను, మానవులను సృష్టించినది వారు నన్ను ఆరాధించటానికి మాత్రమే". (జారియాత్: 56).

## చర్చించండి

ఇస్లాం స్వీకరించడానికి ముందు మరియు తరువాత మీ ఉనికి యొక్క అర్థం గురించి మీ దృక్పథాన్ని పోల్చండి:

.............................................................................................

.............................................................................................

.............................................................................................

.............................................................................................

## మూడవ ప్రశ్న

### మనం ఎక్కడికి వెళ్తున్నాం?

ప్రతి మనిషి ఈ లోకంలో మరణిస్తాడని, అతని మరణంతో ఆచరణల దశ ముగుస్తుందని, తీర్పు మరియు ప్రతిఫల దశ ప్రారంభమవుతుందని ఖుర్ఆన్ స్పష్టం చేస్తోంది.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "నిశ్చయంగా (ఏదో ఒకనాడు) నీకూ మరణం వస్తుంది. వారికీ మరణం వస్తుంది. తర్వాత మీరంతా ప్రళయదినాన మీ ప్రభువు ఎదుట గొడవపడతారు". (జుమర్ 30-31)

ఇలా ఒక వ్యక్తి మరణించినప్పుడు, అతను తన కర్మల గురించి ప్రశ్నించబడే మరియు ఆ కర్మలకు ప్రతిఫలం ఇవ్వబడే ఒక దశకు చేరుకుంటాడు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "ప్రతి ప్రాణీ మృత్యువు రుచి చూడవలసిందే. ప్రళయదినాన మీరు అందరూ మీ కర్మల పూర్తి ఫలితాన్ని పొందుతారు. అప్పుడు ఎవడు నరకాగ్ని నుంచి కాపాడబడి, స్వర్గంలో ప్రవేశం కల్పించబడతాడో అతడు నిశ్చయంగా సఫలీకృతుడయ్యాడు. ప్రాపంచిక జీవితమైతే ఒక మాయావస్తువు తప్ప మరేమీ కాదు." (ఆలె-ఇమ్రాన్: 185).

తీర్పు దినం వచ్చినప్పుడు, అల్లాహ్ మృతులను వారి సమాధుల నుండి తీర్పు మరియు ప్రతిఫలం కోసం పునరుత్థానం చేస్తాడు. విశ్వాసులు స్వర్గంతో ప్రతిఫలం పొందుతారు, మరియు అవిశ్వాసులు నరకంతో శిక్షించబడతారు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "అలాగే నీవు ఉమ్ముల్ ఖురా (మక్కా) వారినీ, దాని పరిసరాల వారిని హెచ్చరించటానికి, సందేహానికి ఆస్కారమేలేని, అందరూ సమావేశమయ్యే రోజు గురించి అప్రమత్తం చేయటానికి మేము నీ వద్దకు అరబీ ఖుర్ఆన్'ను వహీ చేశాము. (తీర్పు అనంతరం) ఒక వర్గం స్వర్గంలో ఉండగా, మరో వర్గం నరకాగ్నిలో ఉంటుంది". (షూరా: 7).



### మార్గదర్శకత్వం(హిదాయత్) యొక్క అనుగ్రహం:

తన సృష్టిలోని విజ్ఞతను, మరియు తీర్పు దినమున ప్రజలు ఎదుర్కొనే పరిణామాలను ఎవరైతే గ్రహించారో వారు అల్లాహ్ తన దాసులకు అనుగ్రహించే అత్యుత్తమమైన అనుగ్రహం హిదాయత్ మరియు సత్కార్యాలకు మార్గదర్శకత్వం అని ఖచ్చితంగా అర్థం చేసుకుంటారు, అందుకే అల్లాహ్ తన దాసులపై నమాజులో, తనను సరైన మార్గమునకు మార్గదర్శనము చేయమని వేడుకోవడాన్ని తప్పనిసరి చేసాడు. ఆ సరైన మార్గమే ఇస్లాం, ఇది అల్లాహ్ యొక్క సంతుష్టత వైపుకు చేరుస్తుంది.

## చర్చించండి

భూమిని నివాసయోగ్యం, పురోభివృద్ధి చేయడం మానవుడు తన జీవితంలో నిర్వర్తించే ఒక కీలకమైన పాత్ర. ఈ గొప్ప లక్ష్యాన్ని సాధించడంలో మనిషికి సహాయపడేందుకు, అల్లాహ్ అతని స్వభావాన్ని ఈ పాత్రను పోషించే విధంగా రూపొందించాడు. మిగతా సృష్టిలోని ఇతర జీవులకంటే భిన్నంగా మనిషి భూమిని ఎలా వికాసం చేయగలడో వివరించండి ?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

మరణానంతరం సృష్టి యొక్క అంతిమ పరిణామం గురించి తెలుసుకోవడం వల్ల కలిగే కొన్ని ఆచరణాత్మక ప్రభావాలు ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## సమీక్షాత్మక ప్రశ్నలు

**1** ఇస్లాంలో మానవుడు ఇతర సృష్టిరాశుల కంటే ఎలా ఉన్నతుడు?

..............................................................................................

..............................................................................................

**2** మానవుడిని సృష్టించడంలో ఉద్దేశ్యం ఏమిటి?

..............................................................................................

..............................................................................................

**3** సృష్టి ప్రారంభ గాథను ఖుర్ఆన్  ఎందుకని వివరంగా చెబుతోంది?

..............................................................................................

..............................................................................................

**4** ఒక వ్యక్తి మరణించినప్పుడు, అతను తన ధర్మం గురించి ప్రశ్నించబడే మరియు అతని ఆచరణలకు ప్రతిఫలం ఇవ్వబడే ఒక దశకు చేరతాడు.

◯ ఒప్పు ◯ తప్పు

మానవుడిని సృష్టించడంలో ఉద్దేశ్యం భూమిని నివాసయోగ్యంగా మార్చడం మరియు దానిని సుసంపన్నం చేయడం.

◯ ఒప్పు ◯ తప్పు

**5** మానవ ఉనికి గురించి ఇస్లామీయ భావనను మీరు అధ్యయనం చేసిన తరువాత:

మీ అంతర్గత సహజ స్వభావం మరియు హృదయపూర్వక భావాలతో అది ఎంతవరకు సరిపోతుందో వివరించండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................



## రెండవ పాఠం

# ఇస్లాం అంటే ఏమిటి?

### పరిచయం

ఇస్లాం: ఇది అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్(స) ద్వారా పంపిన ధర్మం, మరియు ఇది మునుపటి దైవప్రవక్తలు తెచ్చిన దానికి కొనసాగింపు. దీని పునాది ఏమిటంటే, ఆరాధనకు అర్హమైన ఏకైక దైవం అల్లాహ్ మాత్రమే, ఆయనకు సహచరుడు లేడు, ఆయన తన రాజ్యంలో ఎవరి సహాయం తీసుకోడు మరియు ఆయనకు ఆయన దాసులకు మధ్యవర్తి లేడు.

కానీ నేను ఇస్లాం ఎందుకు స్వీకరించాలి? ఇది అందరి ధర్మమా లేక అరబ్బులకు మాత్రమే ప్రత్యేకమైనదా? దీని ప్రవక్త ఎవరు? ఆయన తరువాత మరొక దైవప్రవక్త వస్తాడా?

## నేను ఇస్లాంను ఎందుకు స్వీకరించాలి?

ఎవరైనా ఇలా ప్రశ్నించవచ్చు: నేను ఇస్లాంను ఎందుకు స్వీకరించాలి?

దానికి సమాధానం: నేను ఇస్లాంను స్వీకరించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి:

మొదటిది: ఇస్లాం ధర్మం సృష్టికర్త అయిన అల్లాహ్ తన దాసుల కోసం ఎంచుకున్న ధర్మం, మరియు దానిని కాకుండా ఇతర ధర్మం ఎవరి నుండి అంగీకరించబడదు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "మరియు ఎవరైతే ఇస్లాం కాకుండా ఇతర ధర్మాన్ని కోరుకుంటారో, అది అతని నుండి అంగీకరించబడదు, మరియు అతను పరలోకంలో నష్టపోయే వారిలో ఉంటాడు." (ఆలె ఇమ్రాన్: 85).

రెండవది: ఇస్లాం ధర్మం దైవప్రవక్తలందరి ధర్మం, మరియు అది దైవప్రవక్తలందరిని విశ్వసించమని ఆదేశిస్తుంది, మరియు వారి మధ్య వ్యత్యాసం చూపదు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "(ముస్లిములారా!) మీరు ఇలా ప్రకటించండి : మేము అల్లాహ్ ను విశ్వసించాము. మాపై అవతరింపజేయబడిన దానినీ, ఇబ్రాహీం, ఇస్మాయిల్, ఇస్'హాఖ్, యాఖూబ్ మరియు వారి సంతతిపై అవతరింపజేయబడిన దానినీ, మూసా, ఈసా ప్రవక్తలకు వారి ప్రభువు తరఫున వొసగబడిన దానిని కూడా మేము విశ్వసించాము. మేము వారిలో ఎవరి మధ్య కూడా ఎలాంటి విచక్షణ (వివక్ష)ను పాటించము. మేము ఆయనకే విధేయులము." (బఖరా: 136)

దైవప్రవక్తల మధ్య వ్యత్యాసం అనేది ప్రజల ఆచరణలకు సంబంధించిన ధార్మిక నియమావళులలో(షరీయత్ లలో)వ్యత్యాసం మాత్రమే.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "మీలో ప్రతి ఒక్కరికీ మేము ఒక విధానాన్ని మరియు మార్గాన్ని నిర్దేశించాము" (అల్ మాయిదా: 48).

అంటే, అల్లాహ్ ప్రతి సమాజానికి వారు పాటించాల్సిన ఒక విధానాన్ని మరియు ఆయనకు దగ్గరయ్యే మార్గాన్ని ఇచ్చాడు. కాబట్టి ప్రతి ధర్మానికి చెందిన ప్రజలకు వారికి ప్రత్యేకమైన నియమాలు మరియు వారికి సరిపోయే విధానాలు ఉన్నాయి. కానీ విశ్వాసం విషయంలో దైవప్రవక్తలందరి విశ్వాసం మాత్రం ఒక్కటే.

ఆ తరువాత అల్లాహ్ తన దైవప్రవక్తలలో చివరివారు అయిన ముహమ్మద్ (స) వారిని పంపాడు, వారి(స)తో ఈ దైవప్రవక్తల పరంపర అనేది ముగిసింది మరియు వారి ధర్మంతో ఇతర ధర్మాలు రద్దయ్యాయి. కాబట్టి ఇస్లాం కాకుండా ఇతర ధర్మం అనేది స్వీకరించబడదు.

మూడవది: ఇస్లాంను స్వీకరించడం ఈ లోకంలో ఆనందానికి మరియు పరలోకంలో రక్షణకు మార్గం. దైవప్రవక్త ముహమ్మద్ (స) యొక్క సందేశం చేరిన వారిలో, వారి(స)ని విశ్వసించి అనుసరించిన వారు తప్ప ఎవరూ పరలోకంలో రక్షింపబడరు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "మరియు ఎవరైతే ఇస్లాం కాకుండా ఇతర ధర్మాన్ని కోరుకుంటారో, అది అతని నుండి అంగీకరించబడదు, మరియు అతను పరలోకంలో నష్టపోయే వారిలో ఉంటాడు." (ఆలె ఇమ్రాన్: 85).

దైవప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా సెలవిచ్చారు: "ముహమ్మద్ యొక్క ప్రాణం ఎవరి చేతిలో అయితే ఉన్నదో అతడే సాక్షిగా చెబుతున్నాను, నేను దేనిద్వారా పంపబడ్డానో దానిని అర్థం చేసుకున్న తరువాత కూడా, జనులలో ఎవరైనా - అతడు యూదుడైనా, క్రైస్తవుడైనా - నన్ను విశ్వసించకుండా మరణిస్తే అతడు నరకానికి వెళతాడు" (ముస్లిం-153)

నాల్గవది: ఇస్లాం నా ప్రధాన ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానాలను ఇస్తోంది: నేను ఈ లోకంలో ఎందుకు వచ్చాను? నేను ఎక్కడి నుండి వచ్చాను? మరణం తరువాత నేను ఎక్కడికి వెళతాను?

ఐదవది: ఇస్లాం సహజ స్వభావానికి అనుగుణంగా ఉండే ధర్మం, ఇది సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క ఏకత్వానికి అత్యున్నత విలువనిస్తుంది మరియు మంచి నడవడికకు దారితీసే నైతిక విలువలతో ముగుస్తుంది.

**చర్చించండి**

ఇస్లాం దైవప్రవక్తలందరి ధర్మం ఎలా అవుతుంది?

..............................................................................................................................

..............................................................................................................................

## ముఖ్యమైన కొన్ని ప్రత్యేకతలు ఇక్కడ ఉన్నాయి:

ఇస్లాం అనేక విభిన్న గుణాలు, లక్షణాల ద్వారా ఇతర ధర్మాల నుండి విభిన్నంగా ఉంటుంది, మరియు ఈ గుణాలలో అతి ముఖ్యమైనవి:

## 1 ఇస్లాం ఒక సార్వజనీన ధర్మం:

ఇస్లాం కేవలం అరబ్బులకు మాత్రమే పరిమితమైనది కాదు. అల్లాహ్ మానవాళి అంతటికీ ఎంచుకున్న ధర్మం ఇస్లాం.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "(ఓ ముహమ్మద్!) మేము నిన్ను సమస్త లోకవాసుల కోసం కారుణ్యంగా చేసి పంపాము". (అన్బియా: 107)

అల్లాహ్, ప్రవక్త ముహమ్మద్ (స) ను మానవాళికి మార్గదర్శిగా, సన్మార్గానికి దారి చూపే వెలుగుగా నియమించాడు. ఇస్లాం ధర్మాన్ని అల్లాహ్ అత్యంత కరుణతో, అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకుని అత్యంత సమగ్రంగా రూపొందించాడు.

**ప్రయోజనం**

ఇస్లాం ప్రజల ఆచారాలు, సాంప్రదాయాలను గౌరవిస్తుంది. ఇస్లాం సూత్రాలకు విరుద్ధంగా లేనంత వరకు వాటిని మార్చమని బలవంతపెట్టదు.

## 2 ఇస్లాం గత పాపాలను క్షమిస్తుంది

ఒక వ్యక్తి నిజాయితీతో ఇస్లాంను స్వీకరిస్తే, అల్లాహ్ అతని గత పాపాలన్నింటినీ క్షమిస్తాడు. ఇది ఇస్లాం యొక్క గొప్ప గుణాలలో ఒకటి.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "(ఓ ప్రవక్తా!) ఈ అవిశ్వాసులకు చెప్పు: వారు గనక మానుకుంటే గతంలో వారివల్ల జరిగిన పాపాలన్నీ క్షమించబడతాయి. ఒకవేళ వారు మళ్ళీ అదే వైఖరిని అవలంబిస్తే గత జాతులపై విధించబడిన ఉత్తర్వుల ఉపమానం ఉండనే ఉంది."(అన్ఫాల్ :38).

ఒక వ్యక్తి దైవప్రవక్త ముహమ్మద్ (స) వారివద్దకు వచ్చి ఇస్లాం స్వీకరించాలనుకున్నాడు, కానీ తన గత పాపాలన్నీ క్షమించబడాలనే షరతు పెట్టాడు. దైవప్రవక్త(స) వారు అతనికి శుభవార్త చెప్పి, "ఇస్లాం గతంలోని పాపాలను తుడిచివేస్తుందని నీకు తెలియదా?" అని సెలవిచ్చారు. (ముస్లిం:121)

## 3 అంతిమ ధర్మం ఇస్లాం

అల్లాహ్ ఇస్లాంను మునుపటి దైవిక ధర్మాలకు కొనసాగింపుగా, తీర్పుదినం వరకు ప్రజలందరికీ ధర్మంగా నిర్ణయించాడు. ఇస్లాం తప్ప భూమిపై నిజమైన ధర్మం మరొకటి లేదు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "(ఇస్లాం తప్ప వేరే ధర్మమును ఎవడైన కోరుకుంటే అది అతని వద్దనుండి స్వీకరించబడదు. మరియు అతడు పరలోకమున నష్టపోయిన వారిలో ఉంటాడు.)" (ఆలె ఇమ్రాన్ :85)

### చర్చించండి

ఇస్లాం కేవలం అరబ్బుల ధర్మం అని ఎవరైనా పేర్కొంటే మీరు ఎలా స్పందిస్తారు?

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

............................................................

## ఇస్లాం యొక్క దైవప్రవక్త ఎవరు?

ముస్లిము దైవప్రవక్త ముహమ్మద్ (స) అల్లాహ్ పంపిన చివరి దైవప్రవక్త అని విశ్వసిస్తాడు. వారి(స) తరువాత ఇంకెవరూ దైవప్రవక్తగా రాబోరు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "(ప్రజలారా!) ముహమ్మద్ (స) మీ మగవారిలో ఎవరికీ తండ్రి కాడు. అయితే ఆయన అల్లాహ్ యొక్క సందేశహరుడు. ప్రవక్తల పరంపరను పరిసమాప్తం చేసే (చివరి) వాడు. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు". (అహ్జాబ్ :40)

## ధర్మాన్ని నేర్చుకోవడం:

- ఒక ముస్లిము తన ధర్మం గురించి అవసరమైన అంశాలను నేర్చుకోవడం తప్పనిసరి, తద్వారా అతడు తన ప్రభువును జ్ఞానపూర్వకంగా ఆరాధించగలడు.
- దైవప్రవక్త(స) వారు ధర్మం గురించి లోతైన అవగాహన పొందేందుకు ప్రోత్సహించారు, వారు(స) ఇలా సెలవిచ్చారు: "ఎవరికైతే అల్లాహ్ మంచిని కోరుకుంటాడో, ఆయన వారికి ధర్మం గురించిన లోతైన అవగాహనను ప్రసాదిస్తాడు." (బుఖారి 71).
- దైవప్రవక్త(స) వారు ధార్మిక జ్ఞానార్జన స్వర్గానికి కారకం అవుతుందని ఇలా సెలవిచ్చారు: "ఎవరైతే జ్ఞానాన్ని వెతకడానికి ఒక మార్గంలో నడుస్తాడో, అల్లాహ్ అతడికి స్వర్గానికి మార్గాన్ని సులభతరం చేస్తాడు." (ముస్లిం : 2699).

అదనపు పఠనం

దైవప్రవక్త ముహమ్మద్ (స) వారి జీవిత చరిత్ర గురించి మరింత తెలుసుకోవడానికి, అనేక ప్రపంచ భాషలలో ఒసూల్ స్టోర్‌లో లభించే "దైవప్రవక్త ముహమ్మద్(స)" అనే పుస్తకాన్ని చదవండి.

పుస్తకాన్ని డౌన్‌లోడ్ చేయడానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి



ఒక ముస్లిము తన ధర్మం యొక్క ఆదేశాలను, నిబంధనలను గురించి నేర్చుకోగల అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి, తద్వారా వారు తన ప్రభువును జ్ఞానాపూర్వకంగా ఆరాధించగలరు. ఈ పుస్తకాలలో ఉత్తమమైన వాటికి మార్గనిర్దేశం పొందడానికి పండితుల, నిష్ణాతుల సహాయం తీసుకోవడం ఉత్తమం.

## ఇస్లాంలో విశిష్టత/గొప్పతనం యొక్క ప్రమాణం:

అల్లాహ్ తన దాసుల మధ్య విశిష్టతను నిర్ణయించే ప్రమాణంగా విశ్వాసాన్ని, అల్లాహ్ పట్ల భయభక్తులను నిర్ణయించాడు. కాబట్టి ముస్లింల మధ్య ఉన్నతత్వం వారి విశ్వాసబలం మీద ఆధారపడి ఉంటుంది, వారి రూపం, వంశం, రంగు లేదా సంపద మీద కాదు.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "ఓ మానవులారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుడు, ఒకే స్త్రీ ద్వారా సృష్టించాము. మరి మీ (పరస్పర పరిచయం కోసం) మిమ్మల్ని వివిధ వర్గాలుగా, తెగలుగా చేశాము. యదార్థానికి మీలో అందరికన్నా ఎక్కువగా భయభక్తులు గలవాడే అల్లాహ్ సమక్షంలో ఎక్కువగా ఆదరణీయుడు. నిశ్చయంగా అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, అప్రమత్తుడు". (హుజురాత్: 13).

దైవప్రవక్త(స) వారు ఇలా సెలవిచ్చారు: "ఓ ప్రజలారా! మీ ప్రభువు ఒక్కడే, మరియు మీ తండ్రి ఒక్కడే అని తెలుసుకోండి. ఒక అరబ్‌కు అరబ్ కాని వ్యక్తిపై ఎటువంటి శ్రేష్ఠత లేదు, అరబ్ కాని వ్యక్తికి అరబ్‌పై ఎటువంటి శ్రేష్ఠత లేదు, తెల్లవారికి నల్లవారిపై ఎటువంటి శ్రేష్ఠత లేదు, నల్లవారికి తెల్లవారిపై ఎటువంటి శ్రేష్ఠత లేదు, తఖ్వా (అల్లాహ్ పట్ల భయభక్తులు) తప్ప మరే ఇతర విషయంలోనూ శ్రేష్ఠత లేదు." (బైహఖీ, షుఅబ్ అల్ ఈమాన్ 4774).

## ఇస్లాం యొక్క మూల స్తంభాలు:

ఇస్లాం ధర్మం ఐదు మూల స్తంభాలపై నిర్మించబడినది:



# సమీక్షాత్మక ప్రశ్నలు

**1** ఈ వీడియోని చూసిన తరువాత (ముస్లిము యొక్క కొత్త జీవితం), ఇస్లాంలో మిమ్మల్ని ఎక్కువగా ఆకర్షించే వాటి గురించి మాట్లాడండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

వీడియోని చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

**2** ఒక ముస్లిము అల్లాహ్ ఆదేశించినట్లుగా ఆయనను ఆరాధించడానికి నేర్చుకోవలసిన ధర్మం యొక్క ప్రాథమిక అంశాలు ఏమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

**3** ఇస్లాం ధర్మంలో ఈ క్రింది బోధనలు ఉంటాయి:

- ◯ నైతిక నడవడిక
- ◯ జ్ఞానపరమైన
- ◯ ఆచరణాత్మకమైన
- ◯ పైన పేర్కొన్నవన్నీ

ఇస్లాం యొక్క మూల స్తంభాల సంఖ్య:

- ◯ 6
- ◯ 5
- ◯ 4
- ◯ 3

**4** ఒక వ్యక్తి అల్లాహ్ అనుగ్రహంతో ఇస్లాంలోకి ప్రవేశించిన తరువాత, అల్లాహ్ ఆదేశించినట్లుగా ఆయనను ఆరాధించడానికి వీలు కల్పించే ధర్మం యొక్క ప్రాథమిక అంశాలను వారు నేర్చుకోవాలి.

◯ ఒప్పు ◯ తప్పు



మూడవ పాఠం

# నేను ఇస్లాంను ఎలా స్వీకరించాలి ?

## పరిచయం

షహాదాను పలికి ఇస్లాంలోకి ప్రవేశించిన క్షణం ఒక నవ ముస్లిము ఎప్పటికీ మరచిపోలేని క్షణాలలో ఒకటి. ఈ ప్రకటన ద్వారా, ఇతరులకన్నా ముందు తనకు తానుగా, ఇకపై తాను గతంలో ఉన్న వ్యక్తి కాదని, ఈ క్షణం నుండి అతను సత్యాన్ని తెలుసుకోవడం మరియు దానికి కట్టుబడి ఉండటం వైపు తన మొదటి అడుగులు వేస్తున్నాడని ప్రకటిస్తాడు. ఈ పాఠంలో, మనం షహాదా, దాని అర్థం మరియు ఒక ముస్లిము పై దాని బాధ్యతల గురించి తెలుసుకుంటాము.

## రెండు సాక్ష్యాలు :

ఇస్లాంలోకి ప్రవేశించడానికి అల్లాహ్ షహాదతైన్ (విశ్వాసప్రకటన వాక్యాల)ను ప్రధానమైనదిగా చేసాడు. అవి: "అష్'హదు అల్లాఇలాహ ఇల్లల్లాహ్, వ అష్ హదు అన్న ముహమ్మదన్ రసూలుల్లాహ్"

- అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దైవం లేదని నేను సాక్ష్యమిస్తున్నాను
- మరియు ముహమ్మద్(స) అల్లాహ్ యొక్క ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను.

## షహాదతైన్ (రెండు విశ్వాసప్రకటన సాక్ష్యాలు) యొక్క అర్థం ఏమిటి?

మొదటిది: "లా ఇలాహ ఇల్లల్లాహ్" అనే సాక్ష్యం యొక్క భావం :

(అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దైవం లేదని నేను సాక్ష్యమిస్తున్నాను) అనగా: అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను.

ఈ విశ్వాస ప్రకటన వాక్యంలో రెండు విషయాలు ఉన్నాయి:

**మొదటిది**
అల్లాహ్ తప్ప ఇతరుల ఆరాధనార్హతను తోసిపుచ్చడం.

**రెండవది**
అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడని ధృవీకరించడం

ఇస్లాం ధర్మం యొక్క సారాంశం ఏమంటే ఇది గత దైవప్రవక్తలందరూ కూడా బోధించిన ధర్మమే ఇది, అదేమంటే ఏకైక సృష్టికర్త అయిన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించడం మరియు అతనిని కాకుండా ఇతరులను ఆరాధించడాన్ని తోసిపుచ్చడం.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "నీకు పూర్వం మేము ఏ ప్రవక్తను పంపినా 'నేను తప్ప మరో ఆరాధ్యుడు లేదు, కనుక మీరు నన్నే ఆరాధించండి' అనే సందేశాన్ని (వహీని) అతనికి పంపాము". (అంబియా:25).

ఎట్టి పరిస్థితుల్లోనూ సర్వ సృష్టిని సృష్టించిన అల్లాహ్ తప్ప మరేదానికీ ఎటువంటి దైవత్వాన్ని ఆపాదించకూడదు, అల్లాహ్ తప్ప మరెవరినీ ఎలాంటి ఆరాధనలతోనూ ఆరాధించకూడదు.

**రెండవది: ముహమ్మద్ అల్లాహ్ యొక్క ప్రవక్త అని సాక్ష్యమివ్వడం యొక్క అర్థం**

(ముహమ్మద్(స) అల్లాహ్ యొక్క ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను) అనగా: ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త అని మరియు ఆయన ప్రవక్తలలో చివరివారని, ఆయన తరువాత ఎవరూ ప్రవక్తలు లేరని, ఆయన సందేశం సర్వ మానవాళికి అని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "సమస్త లోకవాసులను హెచ్చరించే వానిగా ఉండటానికిగాను తన దాసునిపై గీటురాయిని అవతరింపజేసిన అల్లాహ్ గొప్ప శుభకరుడు. ఆయన సర్వలోకాలకు హెచ్చరిక చేసేవాడుగా ఉండాలని." (ఫుర్ఖాన్:1).

**అభ్యసనము**

"ముహమ్మద్(స) అల్లాహ్ యొక్క ప్రవక్త "అనే పుస్తకాన్ని చదివిన తరువాత, ప్రవక్త ముహమ్మద్ (స) గురించి ఈ క్రింది పరిచయ సమాచారాన్ని వ్రాయండి:

పుస్తకాన్ని డౌన్లోడ్ చేయడానికి బార్‌కోడ్ ను స్కాన్ చేయండి.



వారి(స) పేరు:

వారి(స) వంశం:

వారి(స) జననం:

వారి(స) పెంపకం :

వారు(స) దైవప్రవక్తగా నియమించబడటం:

వారి(స) వలస:

వారి(స) మరణం:

## రెండు సాక్ష్యాల యొక్క బాధ్యతలు, ఆవశ్యకాలు :

సాక్ష్యాన్ని పలకడం మాత్రమే సరిపోదు, దాని అర్థం తెలుసుకోవడం మరియు దాని నుండి అవసరమైన వాటిని ఆచరించడం కూడా అవసరం. “అల్లాహ్ తప్ప వేరొక దైవం లేదు” అనే సాక్ష్యం నుండి, అల్లాహ్ కాకుండా ఆరాధించబడే వాటన్నింటినీ తోసిపుచ్చడం మరియు అల్లాహ్‌ను మాత్రమే ప్రభువుగా మరియు ఆరాధనకు అర్హమైన దైవంగా విశ్వసించడం, ఆయన ఆరాధనలో నిష్కపటంగా ఉండటం అవసరం.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: “కనుక ఎవరయితే అల్లాహ్ తప్ప వేరితర ఆరాధ్యులను (తాగూత్'ను) తిరస్కరించి అల్లాహ్'ను మాత్రమే విశ్వసిస్తారో వారు దృఢమైన కడియాన్ని పట్టుకున్నారు. అది ఎన్నటికీ తెగదు”. (బఖరా: 256)

“ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేసహరులు” అనే సాక్ష్యం అనగా వారు(స) చెప్పే వాటిని విశ్వసించడం, వారు(స) ఆదేశించిన వాటిని పాటించడం మరియు నిషేధించిన వాటి నుండి దూరంగా ఉండటం మరియు వారికి అందిన సందేశం ప్రకారమే అల్లాహ్‌ను ఆరాధించడం అని అర్థం.

### చర్చించండి

“అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దైవం లేదు” అనే సాక్ష్యంలో అల్లాహ్ కాకుండా ఆరాధించబడే వాటన్నింటినీ తిరస్కరించడం ఎందుకు అవసరం?

...................................................................................................

...................................................................................................

...................................................................................................

...................................................................................................

...................................................................................................

...................................................................................................

కొంతమంది వివిధ రకాల దైవాలను సృష్టించి, ప్రజలను వారిని ఆరాధించమని పిలవడానికి గల కారణాలను మీ సహచరులతో పంచుకోండి.



దైవప్రవక్త ఇబ్రాహీం(అ) తన ప్రజలతో వాదించిన హేతుబద్ధమైన వాదనలలో ఒకటి, వారిని ఇలా ప్రశ్నించడం: తన దివ్యవచనములో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: “ఏమిటి? మీరు (మీ స్వహస్తాలతో) చెక్కిన వాటిని పూజిస్తారా?” (సాప్ఫాత్: 95)

# సమీక్షాత్మక ప్రశ్నలు

**1** ఈ విశ్వానికి సృష్టికర్త అల్లాహ్ అని మీకు తెలియడం అనేది ఇస్లాంలోకి ప్రవేశించడానికి సరిపోతుంది :

○ సరైనది ○ తప్పు

"ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క ప్రవక్త "అనే సాక్ష్యంలో, దానిని విశ్వసించి, వారికి(స) విధేయత చూపించకుండా ఉండటం సరిపోతుంది:

○ సరైనది ○ తప్పు

**2** ఈ వీడియోని చూసిన తరువాత (Who is Muhammad?), దైవప్రవక్త ముహమ్మద్ (స) వ్యక్తిత్వంలోని విశిష్టత యొక్క అంశాల గురించి మాట్లాడండి మరియు ఆయన గౌరవప్రదమైన వ్యక్తిత్వాన్ని వక్రీకరించడానికి ఇస్లాం శత్రువులు ఉపయోగించే పద్ధతులను విశ్లేషించండి.

వీడియోను చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................

**3** " ఖుర్ఆన్'లో యేసు - https://jesusandquran.com" వెబ్ సైటును తెరిచి, ప్రవక్త ముహమ్మద్ (స) మరియు ప్రవక్త ఏసు(స) మధ్య ఉన్న సంబంధం గురించి మాట్లాడండి.

వెబ్‌సైటులో ప్రవేశించడానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

......................................................................

......................................................................

......................................................................

......................................................................

......................................................................



# నాలుగవ పాఠం

# విశ్వాసం

## పరిచయం

ఒక ముస్లిము ఖుర్ఆన్ చదివేటప్పుడు లేదా నమాజు లేదా ఇతర ఆరాధనల ద్వారా అల్లాహ్ ను ఆరాధించేటప్పుడు ప్రశాంతత మరియు భరోసా భావనను అనుభూతి చెందుతాడు. కొంతమందిలో ఈ భావన ఉన్నత స్థాయి సంతృప్తి మరియు ఆనందాన్ని అందిస్తుంది. ఇది విశ్వాసం యొక్క ప్రభావాలలో ఒకటి, ఇది ఒక ముస్లిము తన జీవితాన్ని అల్లాహ్ కు అంకితం చేయడానికి, ఆయన ఆదేశాలను ఆనందంతో మరియు ప్రేమతో పాటించడానికి మరియు ఆయన నిషేధాలను పూర్తి విధేయత మరియు వినయముతో దూరంగా ఉండటానికి ప్రేరేపిస్తుంది. ఈ పాఠంలో, మనం విశ్వాసం యొక్క భావన, దాని ప్రాథమికాంశాలు మరియు దాని ఫలితాల గురించి తెలుసుకుంటాము.

## విశ్వాసం (ఈమాన్) అంటే ఏమిటి?

ఈమాన్ (విశ్వాసం) : అంటే అల్లాహ్ నుండి వచ్చిన వాటిని హృదయపూర్వకంగా మరియు మౌఖికంగా దృఢంగా నమ్మడం, ప్రేమ, ఆశ మరియు భయంతో హృదయపూర్వకంగా ఆయనకు విధేయత చూపడం, శారీరక ఆచరణల ద్వారా వ్యక్తమయ్యే విధేయతను కూడా కలిగి ఉండడం.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "ఓ విశ్వాసులారా! అల్లాహ్ ను, ఆయన ప్రవక్త (స)ను, ఆయన తన ప్రవక్త (స) పై అవతరింపజేసిన గ్రంథాన్ని, అంతకు మునుపు ఆయన అవతరింప జేసిన గ్రంథాలన్నిటినీ విశ్వసించండి. ఎవడు అల్లాహ్, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, అంతిమ దినాన్ని తిరస్కరించాడో వాడు మార్గం తప్పి చాలాదూరం వెళ్ళిపోయాడు. (నిసా: 136).

## చర్చించండి

ఆశ మరియు భయం మధ్య వ్యత్యాసం ఏమిటి?

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## విశ్వాసం యొక్క మూలస్తంభాలు (ప్రాధమిక అంశాలు):

విశ్వాసం ఆరు ప్రాధమికాంశాల పై (మూల స్తంభాలపై) ఆధారపడి ఉన్నది:

1. అల్లాహ్‌పై విశ్వాసం: అల్లాహ్ ఉనికి, ఆయన శుభ నామాలను, గుణగనాలను, ఈ విశ్వం యొక్క సృష్టికర్త, యజమాని, నిర్వాహకుడు మరియు పోషకుడు ఆయనే అని విశ్వసించడం. అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడు అని మరియు ఆయన పరిపూర్ణ గుణాలను కలిగి ఉన్నాడని విశ్వసించడం.

2. దైవదూతలపై విశ్వాసం: దైవదూతలు అల్లాహ్ సృష్టించిన ఉనికి గలవారని, వారు అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తారని, ఆయన ఆదేశాలను శిరసావహిస్తారని విశ్వసించడం మరియు ఖుర్ఆన్ మరియు హదీథ్ లో ప్రస్తావించబడిన వారి ప్రత్యేక గుణాలు మరియు విధులను విశ్వసించడం.

3. అవతరింపబడిన దైవగ్రంథాలపై విశ్వాసం: అల్లాహ్ తన ప్రవక్తలపై దివ్యగ్రంథాలను అవతరింపజేశాడని, ప్రజలకు మార్గనిర్దేశం చేయడానికి మరియు వారి ధర్మం గురించి వారికి బోధించడానికి అవి పంపబడ్డాయని విశ్వసించడం. తౌరాత్, జబూర్, ఇంజీల్ మరియు ఖుర్ఆన్ వంటి నిర్దిష్ట గ్రంథాలపై విశ్వాసం ఉంచడం మరియు ఖుర్ఆన్ వాటిలో చివరిది మరియు వాటిని ఇది ధ్రువీకరిస్తుంది అని విశ్వసించడం.

### అల్లాహ్‌తో భాగస్వామ్యం కల్పించడం(షిర్క్):

ఈ విశ్వమంతటినీ సృష్టించిన సర్వోన్నతుడైన అల్లాహ్‌ను కాకుండా, ఆయన సృష్టిలోని దేనినైనా దైవంగా భావించడం, ఆయనకు మాత్రమే చెందవలసిన ఆరాధనను ఇతరులకు అర్పించడం అనేది పరమ పవిత్రుడైన అల్లాహ్ ఎన్నటికీ క్షమించని మహా పాపం.

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "తనకు భాగస్వామిగా మరొకరిని కల్పించటాన్ని (షిర్కును) అల్లాహ్ సుతరామూ క్షమించడు. ఇది తప్ప ఆయన అల్లాహ్ కు భాగస్వామ్యం కల్పించినవాడు ఘోర పాపంతో కూడిన కల్పన చేశాడు". (నిసా: 48)

ఖుర్ఆన్ మరియు సున్నత్ అంటే:
ఖురాన్ మరియు సున్నహ్ అనగా పవిత్ర దైవగ్రంధమైన ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (స) వారి బోధనలు(హదీథ్‌లు). ఇవి ఇస్లామీయ ధార్మిక నియమావళి(షరీయ) యొక్క ప్రాధమిక, ప్రధాన చట్ట వనరులుగా పరిగణించబడతాయి.

4. దైవప్రవక్తలపై విశ్వాసం: అల్లాహ్ తన దాసులకు మార్గనిర్దేశం చేయడానికి దైవప్రవక్తలను పంపాడని, వారి సత్యాన్ని నిరూపించే అద్భుతాలతో వారికి మద్దతు ఇచ్చాడని విశ్వసించడం. దైవప్రవక్తలకు విధేయత చూపడం మరియు వారిని అనుసరించడం అవసరం, మరియు ముహమ్మద్ (స)వారు చివరి మరియు అంతిమ దైవప్రవక్త అని విశ్వసించడం.

5. అంతిమ దినంపై విశ్వాసం: పునరుర్థాన రోజు, చనిపోయినవారిని అల్లాహ్ వారి సమాధుల నుండి లేపి, వారి ఆచరణల గురించి వారిని ప్రశ్నించి, వారికి ప్రతిఫలమిస్తాడని విశ్వసించడం. కొందరు స్వర్గానికి, మరికొందరు నరకానికి వెళతారని విశ్వసించడం.

6. విధిపై విశ్వాసం: ఈ విశ్వంలో జరిగే ప్రతిదీ, మంచి లేదా చెడు, అల్లాహ్ యొక్క చిత్తం ప్రకారం జరుగుతుందని విశ్వసించడం. దాని గురించి అల్లాహ్ ముందుగానే జ్ఞానం కలిగి ఉండి, దానిని సంరక్షించబడిన ఫలకం (లౌహ్-మహ్'ఫూజ్) పై వ్రాసాడని మరియు ఈ విశ్వంలో ఆయన కోరుకున్నది తప్ప మరేమీ జరగదని విశ్వసించడం.

సంరక్షించబడిన ఫలకం(లౌహ్-మహ్ఫూజ్): ఇది పునరుర్థాన రోజు వరకు సృష్టిపై విధించబడిన విధిని అల్లాహ్ వ్రాసిన గ్రంథం.

విధి: అనగా సర్వోన్నతుడైన అల్లాహ్ తన అనంత జ్ఞానంతో సృష్టి ఆరాంభంలోనే సమస్త ఘటనలను నిర్ణయించడం. ఆయనకు సమస్త ఘటనల గురించి సంపూర్ణ జ్ఞానం ఉంది, అవి ఎప్పుడు, ఎలా జరుగుతాయో ఆయనకు ముందే తెలుసు.

## విశ్వాసం యొక్క ప్రయోజనాలు:

విశ్వాసం మన జీవితాలను సుసంపన్నం చేసే అనేక ఫలాలను ఇస్తుంది, వాటిలో కొన్ని:

- మనశ్శాంతి : విశ్వాసం ఒక విశ్వాసి మనస్సును ప్రశాంతంగా మరియు అల్లాహ్ మరియు ఆయన విధితో సంతృప్తి చెందేలా చేస్తుంది, అల్లాహ్ తప్ప మరెవరికీ ఆ మనస్సు భయపడదు.
- అల్లాహ్ గురించి తెలుసుకోవడం: ఒక విశ్వాసి తన ప్రభువును తెలుసుకుంటాడు, ఆ జ్ఞానం అతనిని తన ప్రభువుతో మరింత అనుబంధానికి దారి తీస్తుంది. ఆయన శుభనామాలు, గుణగణాలు మరియు చర్యలను అతడు తెలుసుకుంటాడు.
- అల్లాహ్‌ను గౌరవించడం: ఒక విశ్వాసి తన ప్రభువును ఎంత ఎక్కువగా తెలుసుకుంటే, అతడు ఆయనను అంత ఎక్కువగా గౌరవిస్తాడు, మరియు అల్లాహ్ పట్ల అతడి ప్రేమ మరియు ఆశ పెరుగుతుంది, మరియు అతడి భయభక్తులు మరియు వినయం కూడా పెరుగుతుంది.
- "అల్లాహ్ తన దాసులపై చూపిన అపారమైన కరుణను గుర్తించడం: ఆయన వారిని చీకటి నుండి వెలుగులోకి సన్మార్గంలో నడిపించడానికి ప్రవక్తలను పంపాడు మరియు వారికి మార్గనిర్దేశం చేయడానికి పవిత్ర గ్రంథాలను అందించాడు."
- దైవదూతల పట్ల ప్రేమ: అల్లాహ్ పట్ల వారి ఆరాధన మరియు విధేయత కారణంగా.
- ప్రవక్తల పట్ల ప్రేమ: అల్లాహ్ వారిని ప్రజలకు తన సందేశాన్ని తెలియజేయడానికి ఎంచుకున్నాడు కాబట్టి.
- ఆరాధనలో శ్రద్ధ: విశ్వాసం బలపడినప్పుడు, ఒక వ్యక్తి యొక్క ఆరాధన కూడా పెరుగుతుంది.
- ఆనందమయ జీవితం : ఒక విశ్వాసి అల్లాహ్ తనకు కేటాయించిన దానితో సంతృప్తి చెందుతాడు మరియు ఈ లోకంలో వారికి ఎదురయ్యే కష్టాలు అనేవి వారి స్థాయిని పెంచడానికి మరియు వారి పాపాలకు ప్రాయశ్చిత్తం చేయడానికి అని తెలుసుకుంటాడు. అంతేకాకుండా, వారు పరలోకంలో విశ్వాసుల కోసం అల్లాహ్ సిద్ధం చేసిన అనుగ్రహాలను ఆశిస్తారు.
- ఇహలోక జీవితం యొక్క మాయలు, మోసాలకు లొంగకపోవడం: ఈ జీవితం తాత్కాలికమైనది మరియు ఇది పరలోకంలో శాశ్వత జీవితానికి ఒక మార్గం.
- మూఢనమ్మకాలను బహిర్గతం చేయడం: విశ్వాసం అనేక మూఢనమ్మకాలను బహిర్గతం చేస్తుంది మరియు వాటిని తిరస్కరిస్తుంది.
- స్వర్గప్రవేశం: ఇది ఎప్పటికీ అంతం కాని శాశ్వత ఆనంద నివాసం, దీనిని అల్లాహ్ తన విశ్వాసపాత్రులైన దాసుల కోసం ప్రత్యేకించాడు.

### నా గమనికలు/నోట్స్

ఇస్లాంలోకి ప్రవేశించిన తరువాత మీరు అనుభూతి చెందిన ఈమాన్(విశ్వాసం) యొక్క కొన్ని సానుకూల ప్రభావాలను, ఫలితాలను వ్రాయండి:

## సమీక్షాత్మక ప్రశ్నలు

**1** దైవప్రవక్తలపై విశ్వాసం అనగా దైవప్రవక్త ముహమ్మద్(స) వారి ప్రవక్తత్వాన్ని మాత్రమే విశ్వసించడం:

◯ సరైనది ◯ తప్పు

**2** (అల్లాహ్ ఎవరు?- Who is Allah?) అనే ఈ వీడియో చూసిన తరువాత సృష్టికర్త యొక్క ఔన్నత్యం గురించి మాట్లాడండి.

వీడియోను చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

**3** ఈ వీడియో చూడండి (విశ్వాసం యొక్క ఆరు ప్రాథమిక అంశాలు/మూలస్తంభాలు - The Six fundamentals of faith) మరియు విశ్వాసం యొక్క ఆరు మూలస్తంభాలలో ప్రతిదానిపై మీ విశ్వాసం నుండి మీరు అనుభూతి చెందే ప్రభావాలను పేర్కొనండి.

వీడియోను చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

# స్వీయ మూల్యాంకనం

| | అభ్యాస లక్ష్యం | మూల్యాంకన స్థాయి | | | |
|---|---|---|---|---|---|
| | | లేదు | బలహీనమైనది | మంచిది | అద్భుతం |
| 1 | మానవుని ఉనికికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు నీకు తెలుసా? | | | | |
| 2 | ఇస్లాం అంటే ఏమిటో సులభంగా వివరించగలరా? | | | | |
| 3 | ఇస్లాంలోకి ఎలా ప్రవేశించాలో మీకు తెలుసా? | | | | |
| 4 | షహాదతయిన్ అంటే ఏమిటో అర్థమైనదా? | | | | |
| 5 | రెండు సాక్ష్యాల (షహాదతయిన్) యొక్క బాధ్యతలు, ఆవశ్యకాలను వివరించగలరా? | | | | |
| 6 | ఈమాన్ యొక్క మూల స్థంబాలు (ప్రాథమిక అంశాలు) నీకు తెలుసా? | | | | |
| 7 | అల్లాహ్ పై విశ్వాసం అంటే ఏమిటో వివరించగలరా? | | | | |
| 8 | దైవదూతలపై విశ్వాసం అంటే ఏమిటో వివరించగలరా? | | | | |
| 9 | అవతరింపబడిన గ్రంథాలపై విశ్వాసం అంటే ఏమిటో వివరించగలరా? | | | | |
| 10 | దైవప్రవక్తలపై విశ్వాసం అంటే ఏమిటో వివరించగలరా? | | | | |
| 11 | తీర్పు దినంపై విశ్వాసం అంటే ఏమిటో వివరించగలరా? | | | | |
| 12 | విధిపై విశ్వాసం అంటే ఏమిటో వివరించగలరా? | | | | |
| 13 | షహాదతైన్ ను సరిగ్గా ఎలా పలకాలో మీకు తెలుసా? | | | | |
| 14 | కొత్తగా ముస్లిము అయిన వ్యక్తి తన విశ్వాసాన్ని ఎలా బలోపేతం చేసుకోవచ్చు? | | | | |
| 15 | మీ హృదయంలో ఇస్లాం పట్ల ప్రేమను అనుభూతి చెందుతున్నారా? | | | | |



## రెండవ విభాగం

# ఖుర్ఆన్







# విభాగంలోని పాఠాలు

1. ఖుర్‌ఆన్ గురించి తెలుసుకోండి
2. చిన్న సూరాల వివరణ







మొదటి పాఠం

# ఖుర్ఆన్ గురించి తెలుసుకోండి

## పరిచయం

ప్రజలను మార్గనిర్దేశం చేయడానికి అల్లాహ్ తన దైవప్రవక్తలను పంపినప్పుడు, ఆయన వారికి కొన్ని అద్భుతాల(మిరాకిల్స్)ను ఇచ్చాడు. ఈ అద్భుతాల ద్వారా వారు తమ దైవప్రవక్త పదవిని నిరూపించుకునేవారు. అయితే, దైవప్రవక్తలు మరణించిన తరువాత ఈ అద్భుతాలు ముగిసిపోయేవి. కానీ దైవప్రవక్త ముహమ్మద్ (స) వారి విషయంలో, అల్లాహ్ వారి(స)కి అత్యంత గొప్ప అద్భుతాన్ని, అంటే ఖుర్ఆన్ ను ప్రసాదించాడు. ఇది వారి(స) మరణం తరువాత కూడా భద్రంగా ఉండేలా చూసే బాధ్యత అల్లాహ్ తీసుకున్నాడు. ఈ పాఠంలో మనం ఖుర్ఆన్ యొక్క విశిష్టతలు మరియు దానిని పఠించేటప్పుడు పాటించాల్సిన మర్యాదల గురించి తెలుసుకుంటాము.

## ఖుర్ఆన్ అంటే ఏమిటి?

ఖుర్ఆన్ అనేది అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్(స) వారిపై అవతరింపజేసిన పవిత్ర గ్రంథం. ఇది అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాలలో చివరిది, దీని తరువాత మరే గ్రంథం ఉండదు.

అవతరింపజేయబడిన గ్రంథాలు: ఇవి అల్లాహ్ తన ప్రవక్తలపై అవతరింపజేసిన గ్రంథాలు.
ఒక ముస్లిము ఈ దైవగ్రంథాలను విశ్వసిస్తాడు మరియు అవి అల్లాహ్ నుండి అవతరింపజేయబడ్డాయని, మరియు అల్లాహ్ ఈ గ్రంథాలలో తనకు తగిన విధంగా మాట్లాడాడని విశ్వసిస్తాడు.
ఈ గ్రంథాలలో కొన్ని: దావూద్(అ) పై అవతరింపజేయబడిన జబూర్ గ్రంథం, మూసా(అ) పై అవతరింపజేయబడిన తౌరాత్ గ్రంథం, మరియు ఈసా (అ) పై అవతరింపజేయబడిన ఇంజీల్ గ్రంథం. ఈ గ్రంథాలు కాలక్రమేణా మార్పులు, చేర్పులకు గురయ్యాయి.

## ఖుర్ఆన్ పఠనం యొక్క ప్రాముఖ్యత:

- దైవప్రవక్త ముహమ్మద్ (స) వారు ఇలా సెలవిచ్చారు: "ఎవరైతే ఖుర్ఆన్ లోని ఒక్క అక్షరాన్ని పఠిస్తారో వారికి ఒక ప్రతిఫలం లభిస్తుంది, మరియు ఆ ప్రతిఫలానికి పది రెట్లు ప్రతిఫలం లభిస్తుంది. నేను 'అలిఫ్, లామ్, మీమ్' అనే పదాన్ని ఒక అక్షరంగా చెప్పడం లేదు, కానీ 'అలిఫ్' ఒక అక్షరం, 'లామ్' ఒక అక్షరం, మరియు 'మీమ్' ఒక అక్షరం." (తిర్మిజి-2910).
- దైవప్రవక్త ముహమ్మద్(స) వారు ఇలా సెలవిచ్చారు: "ఖుర్ఆన్'ను పఠించండి, ఎందుకంటే అది పునరుత్థాన రోజున (ప్రళయదినాన) దానిని పఠించిన వారి తరపున సిఫారసు చేస్తుంది." (ముస్లిం: 804)

## ఖుర్ఆన్ ఇది బుద్ధి మరియు ఆత్మకు ఆహారం:

పవిత్ర ఖుర్ఆన్ మనిషి యొక్క బుద్ధి మరియు ఆత్మను ఒకేసారి సంబోధిస్తుంది. అది బుద్ధిని ఈ విధంగా సంబోధిస్తుంది:

- విషయాలపై తార్కికంగా ఆలోచించేలా ప్రోత్సహిస్తుంది. తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "ఒకవేళ భూమ్యాకాశాలలో అల్లాహ్ గాక ఇతర దేవుళ్ళు కూడా ఉండి ఉంటే ఈ రెండింటిలో అరాచకం ఏర్పడేది. కాబట్టి సింహాసనానికి (అర్ష్) అధిపతి అయిన అల్లాహ్ వారు కల్పించే భాగస్వామ్య(షిర్క్) విషయాలన్నింటికీ అతీతుడు, పవిత్రుడు". (అల్-అంబియా: 22)

బుద్ధిని ఉపయోగించి, ఆధారాలు, నిదర్శనాల గురించి ఆలోచించమని పిలుపునిస్తుంది. తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "మీరు యోచన చేసేటందుకుగాను అల్లాహ్ ఈ విధంగా తన ఆదేశాలను స్పష్టంగా వివరిస్తున్నాడు". (బఖరా: 219)

- తమ బుద్ధిని ఉపయోగించని, ఆలోచించని వారిని ఖండిస్తుంది. తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "ఏమిటీ, వారిలో అత్యధికమంది వింటారనీ, అర్థం చేసుకుంటారని నువ్వు (ఇప్పటికీ) అనుకుంటున్నావా? వారు వట్టి పశువుల్లాంటివారు. పైగా వాటికన్నా ఎక్కువగా దారి తప్పారు". (ఫుర్ఖాన్: 44)

వారి హృదయాలను తాకి, మనసులను కదిలించి సంభాషిస్తుంది :

- అనేక సందర్భాల్లో మానవ భావాలను సంబోధిస్తుంది, వాటిని వ్యక్తీకరించడం, నొక్కి చెప్పడం మరియు విభిన్న సందర్భాల్లో వర్ణించడం ద్వారా వాటికి దృశ్యరూపం ఇస్తుంది. తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "కాని అల్లాహ్ ను కాదని ఆయనకు సహవర్తులుగా ఇతరులను నిలబెట్టి, అల్లాహ్ ను ప్రేమించవలసిన విధంగా వారిని ప్రేమించేవారు కూడా ప్రజలలో కొందరు ఉన్నారు. అయితే విశ్వసించినవారు అల్లాహ్ ను అంతకంటే ప్రగాఢంగా (అధికంగా) ప్రేమిస్తారు". (బఖరా: 165)
- మానవీయ భావాలను గుర్తు చేస్తుంది, వాటి మంచి, చెడు ప్రభావాలను వివరిస్తుంది. తన దివ్యవచనములో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: "ఇక విశ్వాసులతో స్నేహం విషయానికి వస్తే "మేము సహాయకులం (నసారా లేక క్రైస్తవులం)" అని చెప్పుకునే వారిని నీవు ఎక్కువ సన్నిహితులుగా చూస్తావు. ఎందుకంటే వారిలో పండితులు, భవబంధాలకు దూరంగా ఉండే మతాచార్యులు ఉన్నారు. ఇంకో విషయం ఏమిటంటే వారు అహంకారం చూపరు". (అల్-మాఇదా: 82)
- ధర్మ బోధనలో దయ, సౌమ్యతతో ఉండమని ఆదేశిస్తుంది. "నీ ప్రభువు మార్గం వైపు జనులను వివేకంతోనూ, చక్కని ఉపదేశంతోనూ పిలువు. అత్యుత్తమ రీతిలో వారితో సంభాషణ జరుపు". (నహ్ల్ : 125)
- ధార్మిక నియమాలకు సంబందించిన వాక్యాలలో విశ్వాసానికి సంబంధించిన అంశాలను కూడా చేర్చుతుంది. తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "లోగడ మీరు కూడా ఇలాగే ఉండేవారు. కాని తరువాత అల్లాహ్ మిమ్మల్ని కటాక్షించాడు". (అన్-నిసా: 94)
- హృదయాన్ని తాకే మరియు నిజమైన భావోద్వేగాలను రేకెత్తించే పదాలను ఉపయోగిస్తుంది. ఏమిటీ, అల్లాహ్ మిమ్మల్ని క్షమించాలని మీరు అభిలషించరా? (నూర్: 22)

కొన్నిసార్లు, ఒకే వాక్యంలో తార్కిక మరియు ఆత్మిక/ఆధ్యాత్మిక సంబోధన రెండూ కలిసి ఉండవచ్చు, బుద్ధితో తార్కికంగా సంబోధిస్తూ చర్చించి ఒప్పిస్తుంది. ఓ ప్రజలారా! మీపైవున్న అల్లాహ్ అనుగ్రహాన్ని కాస్త జ్ఞాపకం చేసుకోండి. ఏమిటి, అల్లాహ్ కాకుండా ఆకాశం నుంచి, భూమి నుంచి మీకు ఉపాధిని సమకూర్చే వేరే సృష్టికర్త కూడా ఎవడైనా ఉన్నాడా? ఆయన తప్ప మరో ఆరాధ్యుడెవడూ లేడు. మరి మీరు (ఆయన వైపు నుండి) ఎటు తిరిగిపోతున్నారు? (ఫాతిర్: 3)

### చర్చించండి



ఇస్లాం స్వీకరించక ముందు మీరు ఏ ఆయత్ లను చదివారు? వాటి ప్రభావం మీపై ఎలా ఉంది?

............................................................

............................................................

............................................................

## ఖుర్ఆన్ - ఒక జీవన విధానం:

ఖుర్ఆన్ అనేది సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ వాక్కు. ఆయన మానవాళిని సృష్టించాడు, ఆయనకు మన గురించి మనకన్నా బాగా తెలుసు, మనకు ఏది మంచిదో, ఏది చెడుదో ఆయనకే తెలుసు. అందుకే అల్లాహ్ తన చివరి దివ్య గ్రంథమైన ఖుర్ఆన్ ను ఒక జీవన విధానంగా మానవాళికి అందించాడు.

ఈ విషయం కింది అంశాల ద్వారా స్పష్టమవుతుంది:

- విస్తృత విశ్లేషణ : ఖుర్ఆన్ వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితం - ఈ మూడు కోణాల నుండి మానవ జీవితాన్ని విశ్లేషిస్తుంది.
- సమగ్ర అంశాలు: విశ్వాసం, ఆరాధనలు, ఆచారాలు, సామాజిక మరియు ఆర్థిక సంబంధాలు, మానసిక, భావోద్వేగ మరియు శారీరక అంశాలు, అంతర్జాతీయ సంబంధాలు, శాంతి మరియు యుద్ధ పరిస్థితులు వంటి ఎన్నో అంశాలను ఖుర్ఆన్ వివరిస్తుంది.
- న్యాయం: ఖుర్ఆన్ అన్ని సందర్భాలలోనూ న్యాయంగా ఉండమని ఆదేశిస్తుంది, శత్రువుల విషయంలో కూడా. అన్యాయాన్ని అన్ని రూపాల్లోనూ నిషేధిస్తుంది.

ఖుర్ఆన్ ప్రజలకు వారి జీవన విధానాన్ని నిర్దేశిస్తుంది, వారి హక్కులు మరియు బాధ్యతలను వివరిస్తుంది, వారికి ఏమి చెయ్యాలి, ఏమి చెయ్యకూడదో స్పష్టంగా తెలియజేస్తుంది. అంతేకాకుండా దానిలోని నియమాలు అన్ని కాలాలకు, అన్ని ప్రదేశాలకు సరిపోయేలా సరళంగా ఉంటాయి.



ప్రతి ముస్లిము ఖుర్ఆన్ ను పఠించడానికి, దానిలోని నియమాలను నేర్చుకోవడానికి ప్రయత్నించాలి.

## ఖుర్ఆన్ లోని ప్రవక్తల గాథలు:

ఖుర్ఆన్ లో పూర్వపు ప్రవక్తలు మరియు వారి ప్రజల గాథలు పుష్కలంగా ఉన్నాయి. ఆదం(అ) నుండి మొదలుకొని, నూహ్, హుద్, సాలెహ్, షుఐబ్, ఇబ్రాహీం, ఇస్మాయిల్, ఇస్'హాఖ్, యాఖూబ్, మూసా, ఈసా వంటి ప్రవక్తలు(అ) మరియు సందేశహరుల గాథలు ఇందులో ఉన్నాయి. ఖుర్ఆన్ వీరి గాథలను కొన్ని కారణాల వల్ల ప్రస్తావించింది, అవి:

- ప్రవక్తలందరి ధర్మం ఒక్కటేనని, దాని ఆధారం అల్లాహ్ ఏకత్వాన్ని విశ్వసించడమేనని తెలియజేయడం.
- ప్రవక్త ముహమ్మద్ (స) వారిని ఓదార్చడం, ధైర్యం చెప్పడం. వారికి ఎదురైనటువంటి పరిస్థితులు వారికి ముందున్న ప్రవక్తలకు కూడా ఎదురయ్యాయని చూపడం.
- అల్లాహ్ యొక్క దాసులకు గతంలో ఎదురైన కష్టాలు, బాధలు తమకు కూడా ఎదురుకావచ్చని విశ్వాసులకు ఓదార్పునివ్వడం.
- ఖుర్ఆన్ లోని గాథలు వాస్తవమైనవి కాబట్టి వాటి నుండి పాఠాలు నేర్చుకోవడం, వాటిపై జీవితంలో ఆచరించడం.

### అభ్యసనము

కింది వాక్యాలను వాటికి సంబంధించిన సరైన విభాగంలో ఉంచండి:

- అల్లాహ్ వాక్కు
- దానిని పఠించేవారి తరపున సిఫారసు చేస్తుంది
- ధర్మం వైపు ఆహ్వానించేటప్పుడు మృదువుగా, దయతో ఉండమని ఆదేశిస్తుంది
- వివేకాన్ని ఉపయోగించమని ప్రోత్సహిస్తుంది
- హృదయాన్ని తాకే పదాలను ఉపయోగిస్తుంది
- చిట్టచివరి దివ్య గ్రంథం
- ప్రవక్త ముహమ్మద్ (స) వారిపై అవతరించింది

ఖుర్ఆన్ యొక్క గుణగణాలలో:

ఖుర్ఆన్ యొక్క విశిష్టతలలో:

# దివ్య ఖుర్ఆన్



### అధ్యాయాల సంఖ్య

114 ఆధ్యాయాలు

### దాని అద్భుతం/అసాధారణత

అరబ్బులలోని అవిశ్వాసులు ఖురాన్ ను తిరస్కరించారు, కాబట్టి అల్లాహ్ వారిని దానితో సమానమైనది లేదా దానిలోని ఒక అధ్యాయం(సూరా) లేదా పది వాక్యాలను తీసుకురావాలని సవాలు చేశాడు, కానీ వారు విఫలమయ్యారు.

### భాష

దీనిని అల్లాహ్ అరబీ భాషలో అవతరింపజేశాడు

### ఖుర్ఆన్ యొక్క మూలం

అల్లాహ్ దీనిని తన ప్రవక్త ముహమ్మద్ (స) పై దైవదూత జిబ్రయీల్(అ) ద్వారా అవతరింపజేశాడు.

### దాని వచనాల సంఖ్య

వచనాల సంఖ్య: 6236

### అవతరణ:

అల్లాహ్ దీనిని 23 సంవత్సరాలలో మక్కా మరియు మదీనాలో విడతల వారీగా అవతరింపజేశాడు.

### ఖుర్ఆన్ యొక్క ఇతర పేర్లు

అల్లాహ్ దీనిని ఖుర్ఆన్, గ్రంథం, సత్యాసత్యాలను విడదీసేది, జ్ఞాపిక అని పిలిచాడు, మరియు దీనికి అనేక ఇతర పేర్లు కూడా ఉన్నాయి.

### ఖుర్ఆన్ యొక్క ప్రధాన అంశాలు:

ఖుర్ఆన్ ప్రధానంగా ఈ క్రింది అంశాలను చర్చిస్తుంది:

- అల్లాహ్ ఏకత్వాన్ని, ఆయనతో ఎవరినీ భాగస్వామిని చేయకూడదని బోధిస్తుంది.
- విశ్వం గురించి, దాని సృష్టిలో ఉన్న క్రమబద్ధత ద్వారా సృష్టికర్త గొప్పతనాన్ని తెలియజేస్తుంది.
- గుణపాఠాలు, హెచ్చరికలతో నిండిన ఖుర్ఆన్ గాధలు.
- సృష్టి ప్రారంభం, మరణం తర్వాత పునరుత్థానం, మానవుల కర్మల ఆధారంగా వారికి ప్రతిఫలం లభిస్తుందని తెలియజేస్తుంది.
- విశ్వాసులకు నైతిక, ధార్మిక మార్గదర్శకత్వం అందిస్తుంది.

# సమీక్షాత్మక ప్రశ్నలు

1 మేధస్సును సంబోధిస్తూ మాట్లాడుతుంది

- [ ] సరైనది
- [ ] తప్పు

2 ఖుర్‌ఆన్ ను అల్లాహ్ ఎందుకు అవతరింపజేశాడు?

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

3 "alnaba.ws" వెబ్‌సైట్‌ను బ్రౌజ్ చేయండి, ఆపై ఖుర్‌ఆన్ యొక్క ప్రామాణికతను, దానిలోని కొన్ని అద్భుతాలను ఉదహరిస్తూ, దానిని ఋజువు చేసే కొన్ని ఆధారాలను పేర్కొనండి.

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

4 అల్లాహ్ ఖుర్‌ఆన్ ను ఎవరిపై అవతరింపజేశాడు?

- [ ] a) ప్రవక్తలందరిపై
- [ ] b) ముహమ్మద్ (స) వారి పై



## రెండవ పాఠం

# చిన్న సూరాల వివరణ

### పరిచయం

ఖుర్ఆన్ లోని సూరాలన్నింటిలోకీ 'సూర అల్ ఫాతిహా' అత్యంత గొప్పది. దీని ప్రాముఖ్యతను, గొప్పతనాన్ని దైవప్రవక్త ముహమ్మద్ (స)వారు అనేక సందర్భాలలో నొక్కి చెప్పారు. ప్రతి ముస్లిం తప్పనిసరిగా కంఠస్తం చేయవలసిన సూరా ఇది. ఎందుకంటే ప్రతి నమాజులోనూ తప్పనిసరిగా పఠించాల్సిన ఏకైక సూరా ఇది. ఈ పాఠంలో మనం ఈ సూరా గురించి తెలుసుకుంటాం, దాని వచనాలను కంఠస్థం చేస్తాము, వాటి అర్థాలను నేర్చుకుంటాము, అలాగే గొప్ప అర్థాలను కలిగి ఉన్న అనేక చిన్న సూరాల గురించి కూడా తెలుసుకుంటాము.

### సూర అల్-ఫాతిహా:

సూరా యొక్క అర్థం:

(అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో)

నేను ఈ ఖుర్ఆన్ పఠనాన్ని అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను, ఆయన సహాయం కోరుతూ, (అల్లాహ్) ఆయనే నిజమైన ఆరాధ్య దైవం, సమస్త సృష్టిపై తన కరుణను వ్యాపింపజేసేవాడు, తన విశ్వాసులపై ప్రత్యేకమైన కరుణను చూపేవాడు.

(ప్రశంసలు, పొగడ్తలన్నీ అల్లాహ్ కు మాత్రమే శోభిస్తాయి ఆయన సమస్త లోకాలకు పోషకుడు)

తన పరిపూర్ణ గుణాలతో, తన సృష్టి అంతటిపై అతని అనుగ్రహాలతో నేను స్తుతిస్తున్నాను. ఆయన ఒక్కడే ప్రశంసలన్నింటికీ అర్హుడు. ఆయన సమస్త సృష్టికి ప్రభువు, శూన్యం నుండి వాటిని సృష్టించాడు, వాటి వ్యవహారాలను చక్కబెడుతూ, వాటి పరిస్థితులను మెరుగుపరుస్తాడు.



(అపార కరుణామయుడు, పరమ కృపా శీలుడు)

అర్రహ్మాన్: తన సృష్టి అంతటిపై తన సాధారణ కరుణను చూపేవాడు, అర్రహీమ్: తన విశ్వాసులపై ప్రత్యేకమైన కరుణను చూపేవాడు.







(ప్రతిఫల దినానికి (అంటే ప్రళయ దినానికి) యజమాని)

తీర్పు దినమునకు, కర్మలపై విచారణ జరిగి వాటికి తగిన ప్రతిఫలం ఇవ్వబడే రోజునకు అధిపతి.

(మేము నిన్నే ఆరాధిస్తున్నాము, సహాయం కోసం నిన్ను మాత్రమే అర్థిస్తున్నాము)

మా ప్రభూ, మేము నీకు మాత్రమే ఆరాధిస్తాము, మా అన్ని వ్యవహారాలలో నీకు మాత్రమే సహాయం కోరతాము. వ్యవహారాలన్నీ నీ చేతుల్లో మాత్రమే ఉన్నాయి.

(మాకు రుజుమార్గం (సన్మార్గం) చూపించు)

మాకు సరైన మార్గాన్ని చూపు, మేము నీ వద్దకు చేరే వరకు దానిపై మమ్మల్ని స్థిరంగా ఉంచు. ఆ మార్గం ఇస్లాం, అల్లాహ్ యొక్క సంతుష్టతకు, ఆయన స్వర్గాలకు దారితీసే స్పష్టమైన మార్గం.

(నీవు అనుగ్రహించిన వారి మార్గం, నీ ఆగ్రహానికి గురికానివారి, అపమార్గానికి లోనుకాని వారి మార్గం (చూపు))

ఇది ప్రవక్తలు, వారి అనుచరులు, వారి మార్గంలో నడిచిన వారి మార్గం. వారు మార్గదర్శకత్వం పొందినవారు మరియు సరైన మార్గంలో ఉన్నవారు.

మరియు సత్యాన్ని తెలుసుకుని కూడా దాని ప్రకారం ఆచరించని వారి మార్గం నుండి, నీవు ఆగ్రహించిన వారి మార్గం నుండి, సరైన మార్గాన్ని తెలుసుకోలేక తప్పిపోయిన వారి మార్గం నుండి మమ్మల్ని దూరంగా ఉంచు.

## చర్చించండి

సూరా అల్-ఫాతిహాను కంఠస్థం చేయడానికి సహాయపడే మార్గాలు ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## సూరా అల్-ఇఖ్లాస్:

సూరా యొక్క అర్థం:




(ఓ ముహమ్మద్(స)!) వారికి ఇలా చెప్పు: ఆయన (అల్లాహ్) ఒకేఒక నిజమైన ఆరాధ్యుడు).

ఓ ప్రవక్తా, నీ ప్రభువు యొక్క వర్ణన గురించి ఎవరైనా నిన్ను అడిగితే, (వారితో) ఇలా చెప్పు: ఆయనే అల్లాహ్, ఆయన ఒక్కడే ఆరాధనకు అర్హుడు, ఆయన ఒక్కడే సృష్టికర్త, ఆయన తప్ప వేరొక దేవుడు లేడు.

(అల్లాహ్ నిరపేక్షాపరుడు." (ఏ అక్కరా లేనివాడు)

ఆయన అల్లాహ్, తన గుణాలలో పరిపూర్ణుడు, సృష్టిలోని ప్రతి ఒక్కరూ తమ అవసరాల కోసం ఆయన వైపే మొగ్గు చూపుతారు, అయినప్పటికీ ఆయన వారిపై ఆధారపడడు.

(ఆయన (ఎవరినీ) కనలేదు. ఆయన (కూడా) ఎవరికీ పుట్టినవాడు కాడు)

ఆయన అల్లాహ్, ఆయనకు సంతానం లేదు, కొడుకు లేదా కూతురు లేరు, ఆయనకు తండ్రి లేదా తల్లి లేరు.

(ఆయనకు సరిసమానుడు (పోల్చదగిన వాడు) ఎవడూ లేడు)

ఆయన సృష్టిలో ఎవరితోనూ పోల్చదగినవాడు కాదు, ఆయన ఉనికిలో, ఆయన నామాలలో, ఆయన గుణాలలో, ఆయన క్రియలలో ఎవరూ ఆయనకు సాటిరారు.

## సూరా అల్-ఫలక్:

సూరా యొక్క అర్థం:




(చెప్పు: నేను ప్రాతఃకాలపు ప్రభువు శరణు కోరుతున్నాను)

ఓ ప్రవక్తా, (ప్రజలతో) ఇలా చెప్పు: నేను తెల్లవారుజామునకు ప్రభువైన అల్లాహ్ శరణు కోరుతున్నాను, అంటే ఉదయం వెలుగు ప్రసరించే సమయానికి ప్రభువైన అల్లాహ్ శరణు కోరుతున్నాను.

(ఆయన సృష్టించిన వాటన్నింటి కీడు నుండి)

కంటికి కనిపించే, కనిపించని సృష్టిలోని ప్రతిదాని చెడు నుండి (అల్లాహ్ శరణు కోరుతున్నాను).

(కటిక చీకటి క్రమ్ముకున్నప్పటి రాత్రి చీకటి కీడు నుండి)

చీకటి ఆవరించినప్పుడు రాత్రి చెడు నుండి, దానిలోని కీడు, హానికరమైన వాటి నుండి (అల్లాహ్ శరణు కోరుతున్నాను).



అల్-ఫలక్: తెల్లవారుజామున వెలుగు ప్రసరణ



అల్-ఘుసక్: రాత్రి చీకటి యొక్క గాఢత

(మంత్రించి) ముడులలో ఊదే వారి కీడు నుండి) తాము వేసే ముడులలో ఊదే, చేతబడి చేసే వారి కీడు నుండి (అల్లాహ్ శరణు కోరుతున్నాను).

(అసూయపరుడు అసూయచెందినప్పటి కీడు నుండి (నేను నా ప్రభువు రక్షణ కోరుతున్నాను) అసూయపడేవాడు తన అసూయతో ఇతరుల నుండి అనుగ్రహాలు తొలగిపోవాలని, వారికి హాని కలగాలని కోరుకున్నప్పుడు అతని కీడు నుండి (అల్లాహ్ శరణు కోరుతున్నాను).

## సూరా అన్నాస్:




సూరా యొక్క అర్థం:

(ఈ విధంగా) చెప్పు: "నేను మానవుల ప్రభువు రక్షణ కోరుతున్నాను)

ఓ ప్రవక్తా, (ప్రజలతో) ఇలా చెప్పు: నేను మానవులకు ప్రభువైన అల్లాహ్ శరణు కోరుతున్నాను, ఆయన ఒక్కడే అన్నిటిపై అధికారం కలవాడు.

(మానవుల చక్రవర్తి)

సర్వమానవులకు రాజు, వారి వ్యవహారాలన్నింటినీ నిర్వహించేవాడు.

(మానవుల ఆరాధ్య దైవాన్ని (ఆశ్రయిస్తున్నాను))

మానవులందరికీ దైవం, ఆయన తప్ప వేరొకరు ఆరాధనకు అర్హులు కారు.

(దురాలోచనలను రేకెత్తించి, తప్పించుకునేవాడి కీడు నుండి)

వారు అజాగ్రత్తగా ఉన్నప్పుడు వారిని దుర్బోధ చేసే, వారు అల్లాహ్ ను స్మరించినప్పుడు దుర్బోధ చేయడం మానేసే, మరలి, మరలి వచ్చే షైతాన్ యొక్క హాని నుండి (అల్లాహ్ శరణు కోరుతున్నాను).

(వాడు జనుల హృదయాలలో దురాలోచనలను రేకెత్తిస్తాడు)

మానవుల హృదయాలలో చెడు ఆలోచనలను కలిగించేవాడు, వారి భావాలతో, ఆలోచనలతో ఆడుకునేవాడు.

(వాడు జిన్ను వర్గానికి చెందినవాడైనా సరే, మానవ వర్గానికి చెందినవాడైనా సరే!)

జిన్ మరియు మానవులలోని షైతాన్ ల చెడు నుండి (అల్లాహ్ శరణు కోరుతున్నాను).

## సూరా అల్-కాఫిరూన్:

**సూరా యొక్క అర్థం:**




కాఫిర్: ఏకేశ్వరోపాసన యొక్క సత్యాన్ని విశ్వసించని మరియు దైవప్రవక్త ముహమ్మద్(స) వారి సందేశాన్ని అనుసరించని వ్యక్తి.

(ఓ ప్రవక్తా! వారికి) చెప్పు : (ఓ తిరస్కారులారా!)

ఓ ప్రవక్తా, అల్లాహ్ ను, ఆయన ప్రవక్తను తిరస్కరించిన వారితో ఇలా చెప్పు: ఓ అల్లాహ్ ను తిరస్కరించిన వారలారా.

(మీరు ఆరాధించే వాటిని నేను ఆరాధించటం లేదు)

విగ్రహాల వంటి మీరు ఆరాధించే అసత్య దైవాలను నేను ఆరాధించను.

(నేను ఆరాధిస్తున్న వానిని మీరు ఆరాధించరు)

నేను ఆరాధించే నిజమైన దైవాన్ని మీరు ఆరాధించరు. ఆయన ఒక్కడే ఆరాధనకు అర్హుడు.

(మీరు ఆరాధించే వాటిని నేను ఆరాధించబోను)

నేను మీరు ఆరాధించే అసత్య దైవాలను ఆరాధించను.

(మరి నేను ఆరాధించేవానిని మీరెలాగూ ఆరాధించరు)

మీరు నేను ఆరాధించే నిజమైన దైవాన్ని ఆరాధించరు. ఆయన ఒక్కడే ఆరాధనకు అర్హుడు.

(మీ ధర్మం మీది, నా ధర్మం నాది)

మీరు మీ ధర్మానికి కట్టుబడి ఉండండి, నేను నా ధర్మానికి కట్టుబడి ఉంటాను.

### చర్చించండి

సూరా ఇఖ్లాస్ మరియు సూరా కాఫిరూన్ ఏ ముఖ్యమైన అంశంపై దృష్టి సారించాయి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## సూరా అల్-కౌథర్:

సూర యొక్క అర్థం:




(నిశ్చయంగా మేము నీకు కౌసర్ (సరస్సు)ను, మరెన్నో వరాలను ప్రసాదించాము).

ఓ ప్రవక్తా! మేము నీకు ఈ లోకంలోనూ, పరలోకంలోనూ లెక్కించలేనంత, అంతులేని మేలును ప్రసాదించాము. అందులో స్వర్గంలోని కౌసర్ కొలను కూడా ఒకటి.

(కాబట్టి నువ్వు నీ ప్రభువు కోసమే నమాజు చెయ్యి, ఖుర్బానీ ఇవ్వు)

నీ ప్రభువుకు నీ నమాజును నిష్కపటంగా అర్పించు మరియు ఖుర్బానీ ఇవ్వు. ఆయనను మాత్రమే ఆరాధించు, ఆయనకు సాటి ఎవరూ లేరు. ఆయన పేరు మీద మాత్రమే ఖుర్బానీ ఇవ్వు, ఆయనకు సాటి ఎవరూ లేరు. ఆయన నీకు ప్రసాదించిన గౌరవం మరియు మేలుకు కృతజ్ఞతగా ఇది చెయ్యి.

(ముమ్మాటికీ నీ శత్రువే నామరూపాల్లేకుండా పోయేవాడు)

నిన్ను ద్వేషించేవాడు, నీవు తీసుకువచ్చిన సత్యధర్మమును ద్వేషించేవాడు, అతడే అల్పుడు, అతని జ్ఞాపకం మరువబడి పూర్తిగా విస్మరించబడేవాడు, మేలు నుండి దూరమైనవాడు.

షానిఅక: అనగా నిన్ను ద్వేషించేవాడు, నీవు తీసుకువచ్చిన సత్యధర్మమును ద్వేషించేవాడు.

## సూరా అల్-అసర్:

సూరా యొక్క అర్థం:




సూరా యొక్క అర్థం:

(కాలం సాక్షిగా!) అల్లాహ్ మానవ కార్యకలాపాలు, మంచి చెడులు జరిగే కాలం, సమయం పై ప్రమాణం చేస్తున్నాడు.

(నిశ్చయంగా మానవుడు నష్టంలో పడి ఉన్నాడు) మానవుడు నష్టంలోనే ఉన్నాడు, వినాశం వైపు వెళ్తున్నాడు.

(అయితే విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారు, పరస్పరం సత్యం గురించి ఉపదేశించుకునేవారు, సత్యం పై ఉండే విషయంలో ఒండొకరికి సహనం (స్థయిర్యం) గురించి తాకీదు చేసినవారు మాత్రం నష్టపోరు).

# స్వీయ మూల్యాంకనం

| | అభ్యాస లక్ష్యం | మూల్యాంకన స్థాయి | | | |
|---|---|---|---|---|---|
| | | లేదు | బలహీనమైనది | మంచిది | అద్భుతం |
| 1 | ఖుర్ఆన్ అంటే ఏమిటో మీరు వివరించగలరా? | | | | |
| 2 | ఖుర్ఆన్ మరియు జీవితం మధ్య సంబంధాన్ని మీరు ఊహించగలరా? | | | | |
| 3 | అల్లాహ్ ఖుర్ఆన్ లో ప్రవక్తల గాథలను ఎందుకు వివరించాడో మీకు తెలుసా? | | | | |
| 4 | సూరా అల్-ఫాతిహా యొక్క సమగ్ర అర్థం మీకు అర్థమైనదా ? | | | | |
| 5 | సూరా అల్-ఇఖ్లాస్ యొక్క సమగ్ర అర్థం మీకు అర్థమైనదా ? | | | | |
| 6 | సూరా అల్-ఫలక్ యొక్క సమగ్ర అర్థం మీకు అర్థమైనదా ? | | | | |
| 7 | సూరా అన్ నాస్ యొక్క సమగ్ర అర్థం మీకు అర్థమైనదా ? | | | | |
| 8 | సూరా అల్-కాఫిరూన్ యొక్క సమగ్ర అర్థం మీకు అర్థమైనదా ? | | | | |
| 9 | సూరా అల్-కౌథర్ యొక్క సమగ్ర అర్థం మీకు అర్థమైనదా ? | | | | |
| 10 | సూరా అల్-అసర్ యొక్క సమగ్ర అర్థం మీకు అర్థమైనదా ? | | | | |
| 11 | మీరు సూరా అల్-ఫాతిహాను సరిగ్గా పఠించగలరా? | | | | |
| 12 | మీరు సూరా అల్-ఫాతిహాను కంఠస్థం చేయగలిగారా? | | | | |
| 13 | మీరు సూరా అల్-ఇఖ్లాస్‌ను సరిగ్గా పఠించగలరా? | | | | |

| | అభ్యాస లక్ష్యం | మూల్యాంకన స్థాయి | | | |
|---|---|---|---|---|---|
| | | లేదు | బలహీనమైనది | మంచిది | అద్భుతం |
| 14 | మీరు సూరా  అల్-ఇఖ్లాస్‌ను కంఠస్థం చేయగలిగారా? | | | | |
| 15 | మీరు సూరా  అల్-ఫలక్‌ను సరిగ్గా పఠించగలరా? | | | | |
| 16 | మీరు సూరా  అల్-ఫలక్‌ను కంఠస్థం చేయగలిగారా? | | | | |
| 17 | మీరు సూరా  అన్-నాస్‌ను సరిగ్గా పఠించగలరా? | | | | |
| 18 | మీరు సూరా  అన్-నాస్‌ను కంఠస్థం చేయగలిగారా? | | | | |
| 19 | మీరు సూరా అల్-కాఫిరూన్‌ను సరిగ్గా పఠించగలరా? | | | | |
| 20 | మీరు సూరా అల్-కాఫిరూన్‌ను కంఠస్థం చేయగలిగారా? | | | | |
| 21 | మీరు సూరా  అల్-కౌథర్‌ను సరిగ్గా పఠించగలరా? | | | | |
| 22 | మీరు సూరా  అల్-కౌథర్‌ను కంఠస్థం చేయగలిగారా? | | | | |
| 23 | మీరు సూరా  అల్-అసర్‌ను సరిగ్గా పఠించగలరా? | | | | |
| 24 | మీరు సూరా  అల్-అసర్‌ను కంఠస్థం చేయగలిగారా? | | | | |
| 25 | మీరు చదివిన సూరాల అర్థాలను మీరు గ్రహించారా? | | | | |



# మూడవ విభాగం

# ఆరాధనలు







## విభాగంలోని పాఠాలు

1. ఆరాధన
2. శుద్ధత
3. వుదూ
4. గుస్ల్
5. ముస్లిం మహిళకు సంబంధించిన నియమాలు
6. నమాజు
7. జకాత్ (విధి దానం)
8. ఉపవాసం
9. హజ్







# మొదటి పాఠం

# ఆరాధన

## పరిచయం

ఒక ముస్లిము తన జీవిత ప్రయాణంలో, తన సృష్టికర్త అయిన అల్లాహ్ యొక్క సాన్నిహిత్యాన్ని మరింతగా పొందేందుకు వివిధ రకాల ఆరాధనలను నిర్వర్తిస్తాడు. ఈ ఆరాధనలన్నీ అల్లాహ్ యొక్క మహిమను కీర్తించడానికీ, ఆయనకు మాత్రమే సంపూర్ణ విధేయత చూపించడానికీ ఉద్దేశించబడ్డాయి. ఒక ముస్లిము తన హృదయంలో అల్లాహ్ యొక్క పరమోన్నత స్థానాన్ని ఎంత ఎక్కువగా గుర్తిస్తే, ఆ భావం అతని నమాజ్ మరియు ఇతర ఆరాధనలలో అంత స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. నిజమైన ముస్లిం అంటే తన జీవితంలోని ప్రతి అంశాన్ని - పని, నిద్ర, వినోదం వంటి వాటిని కూడా - అల్లాహ్ సంతృప్తిని కోరుతూ ఆచరిస్తాడు.

ఈ విషయం పవిత్ర ఖుర్ఆన్ లో ఇలా చెప్పబడినది: ఇంకా ఈ విధంగా ప్రకటించు : "నిస్సందేహంగా నా నమాజు, నా సకల ఆరాధనలు, నా జీవనం, మరణం - ఇవన్నీ సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే. ఆయనకు భాగస్వాములెవరూ లేరు. దీనిగురించే నాకు ఆజ్ఞాపించబడింది. ఆజ్ఞాపాలన చేసే వారిలో నేను మొదటి వాణ్ణి." (అన్ఆమ్ :162-163). ఈ పాఠంలో, మనం ఆరాధన అంటే ఏమిటి, దాని రకాలు, స్వీకరించబడేందుకు కావాల్సిన షరతులు మరియు దాని స్థాయిల గురించి తెలుసుకుంటాము.

## ఆరాధన యొక్క అర్థం :

ఆరాధన : అంటే అల్లాహ్ మనకు సూచించిన ఆచరణలు, ఈ ఆచరణల ద్వారా ఒక విశ్వాసి అల్లాహ్‌కు దగ్గరవుతాడు. అల్లాహ్ కు సంతుష్ఠత కలిగించే అన్ని రకాల మాటలు మరియు ఆచరణలు ఇది కలిగి ఉంటుంది, అవి బాహ్యంగా కనిపించే శారీరక ఆరాధనలు(ఉదా:నమాజ్) అయినా లేదా అంతర్గతంగా ఉండే హృదయపూర్వక ఆరాధనలు (ఉదా: అల్లాహ్‌పై ప్రేమ, భక్తి, ఆశ) వంటివి కావచ్చు. సద్సంకల్పముతో, ఒక వ్యక్తి తన రోజువారీ పనులను కూడా ఆరాధనగా మలచుకోవచ్చు. ఉదాహరణకు, ప్రవక్త చూపిన విధానంలో తినడం, త్రాగడం మరియు నిద్రపోవడం వంటి ఆచరణలు మరియు వాటి ద్వారా అల్లాహ్‌కు విధేయత చూపించడానికి శక్తిని పొందాలని సంకల్పం కలిగి ఉండడం వంటి వాటికి కూడా అతడు ప్రతిఫలం పొందుతాడు.

### ఆరాధన యొక్క రకాలు:

ఆరాధనలు ఈ క్రింది రకాలుగా విభజించబడ్డాయి:

**హృదయ సంబంధ ఆరాధనలు**

ఒక ముస్లిము తన హృదయంతో చేసేవి; ఉదాహరణకు ప్రేమ, భయం, ఆశ మరియు వినమ్రత వంటివి.

> ఆశా భావం: అల్లాహ్ యొక్క అనుగ్రహం పొందుతామనే ఆశాభావంతో ఉండటం, ఆయన కరుణ మరియు దాతృత్వం కోసం ఆశ ఉంచడం, అయితే అదే సమయంలో మనం చేయాల్సిన కృషి చేస్తూ, అల్లాహ్ పై పూర్తిగా భారం వేయడం.
> ఖుషూ: ఇది ఒక మానసిక స్థితి, నమాజు వంటి ఆరాధన చేసేటప్పుడు మనసు శాంతంగా, ఏకాగ్రతతో ఉండి, బయటి విషయాల వైపు మళ్ళకుండా ఉంటుంది. దీని ప్రభావం శరీర భాగాలు కదలకుండా ఉండటంలో అనగా ప్రశాంతతలో ఉండడంతో కనిపిస్తుంది. ఖుషూను అణకువ, వినమ్రత అని చెప్పవచ్చు.

**శారీరక సంబంధ ఆరాధనలు**

ముస్లిము తన శరీరంతో చేసేవి: నమాజు, జకాత్ మరియు హజ్ వంటివి.

**నిషేధాలను విడిచిపెట్టడం ద్వారా జరిగే ఆరాధనలు**

నిషేధించబడిన వాటికి దూరంగా ఉండడం, విడిచిపెట్టడం ద్వారా కూడా ఒక ముస్లిము తన ప్రభువుకు దగ్గరవుతాడు, ఉదాహరణకు మద్యం సేవించడం లేదా వ్యభిచారం చేయడం నుండి దూరంగా ఉండడం, లేదా కొన్ని అనుమతించబడిన పనులను కొన్ని సమయాల్లో మానుకోవడం, ఉదాహరణకు ఉపవాసం సమయంలో తినడం మరియు త్రాగటం మానుకోవడం వగైరా.

## ఆరాధనలు స్వీకరించబడడానికి షరతులు:

ఆరాధనలు స్వీకరించబడాలంటే రెండు షరతులు తప్పనిసరి:

మొదటి షరతు: ఇఖ్లాస్(సంకల్ప శుద్ధి). అంటే అల్లాహ్‌ను మాత్రమే ప్రసన్నం చేసుకోవాలనే సంకల్పంతో, ఎలాంటి భాగస్వామిని లేదా ఇతరులకు చూపించాలనే ప్రదర్శనా బుద్ధి లేకుండా ఆరాధన చేయడం.

> రియా(ప్రదర్శనా బుద్ధి): అంటే ఒక ముస్లిము తన ఆరాధనను ఇతరులు చూడాలని, తద్వారా వారు తనని మెచ్చుకోవాలనే లేదా ఇటువంటి ఇతర ఉద్దేశంతో చేయడం.

రెండవ షరతు: షరియా(ధార్మిక నియమావళి)కు అనుగుణంగా ఉండటం. అంటే ఆరాధనను అల్లాహ్ ఆదేశించిన విధంగానే మరియు దైవప్రవక్త ముహమ్మద్ (స) వారు ఆచరించినట్లుగానే నిర్వర్తించడం తప్పనిసరి.

### చర్చించండి

ప్రదర్శనా బుద్ధి కలిగి ఉండే వ్యక్తి, నిజాయితీగా అల్లాహ్ కోసం ఆరాధన చేయకపోవడం వల్ల ఏమి కోల్పోతాడు?

..........................................................................

..........................................................................

..........................................................................

..........................................................................

..........................................................................

..........................................................................

## ఆరాధనల స్థాయిలు:

ఆరాధనలు వివిధ స్థాయిలలో ఉంటాయి: తప్పనిసరి (ఫర్జ్):

- ప్రతి ముస్లిం మీద తప్పనిసరిగా చేయవలసినవి, ఉదాహరణకు నమాజు.
- షరతులతో కూడిన తప్పనిసరి (వాజిబ్): కొంతమంది ముస్లిములపై షరతులతో కూడి తప్పనిసరి అయినవి, ఉదాహరణకు ధనవంతులపై తప్పనిసరి అయిన జకాత్ పేదలపై తప్పనిసరి కాదు.
- ప్రోత్సాహకరమైనవి (ముస్తహబ్): చేయడం మంచిదైనప్పటికీ వాజిబ్ అనగా తప్పనిసరి కానివి, ఉదాహరణకు నమాజు తర్వాత చేసే దుఆలు మరియు స్మరణలు(ధిక్ర్).

### అభ్యసనము

ఈ క్రింది ప్రతి ఆరాధనను ఇస్లాంలో దాని స్థాయి ప్రకారం సరైన స్థానంలో ఉంచండి:

- అసర్ నమాజు
- ఉదయపు స్మరణలు (ధిక్ర్)
- తల్లిదండ్రుల పట్ల ఉత్తమంగా మెలగడం
- హజ్
- రమదాన్ ఉపవాసం
- జకాత్

ప్రతి ముస్లిము పై తప్పనిసరి:

కొంతమంది ముస్లిములపై తప్పనిసరి:

చేయడం మంచిది కానీ తప్పనిసరి కాదు:

## సమీక్షాత్మక ప్రశ్నలు

**1** ఈ వీడియోను చూడటం ద్వారా: (నేను అల్లాహ్‌కు ఎందుకు లొంగి ఉంటాను?- Why do i surrender to Allah?) ఒక ముస్లిము తన అన్ని ఆచరణాలలో అల్లాహ్ యొక్క సంతుష్టత పై మాత్రమే దృష్టి పెట్టడం మరియు ఆయన పట్ల నిష్కపటంగా ఉండటం ద్వారా పొందే ప్రయోజనం గురించి మాట్లాడండి.

వీడియోని చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

..................................................

**2** ఒక మంచి పని ఆమోదించబడాలంటే, అది అల్లాహ్ కోసం నిష్కపటంగా ఉండి, ఆయన ధర్మనియమాలకు అనుగుణంగా ఉండాలి.

○ ఒప్పు ○ తప్పు



## రెండవ పాఠము

# శుద్ధత

### పరిచయం

ఇస్లాం శుద్ధత(తహారా) మరియు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తుంది. ఇది ఒక ముస్లిము తన వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని నొక్కి చెబుతుంది మరియు దీనిని ధార్మిక ఆచారంగా చేసింది. అనేక ఆరాధనల చెల్లుబాటు అనేది శుద్ధత పై ఆధారపడి ఉంటుంది. ఇది ఒక విశ్వాసి యొక్క లక్షణం మరియు ఒక ముస్లిమును ఇతరుల నుండి వేరు చేసే లక్షణం. ఈ పాఠంలో, మనం శుద్ధత అంటే ఏమిటి, దాని రకాలు మరియు దానికి సంబంధించిన కొన్ని నియమాల గురించి తెలుసుకుంటాము.

## శుద్ధత అంటే ఏమిటి?

### శుద్ధత

| అల్లాహ్‌ను ఆరాధించడం: | హదత్(అశుద్ధత)ను తొలగించడం: | మాలిన్యాలను తొలగించడం: |
|---|---|---|
| అల్లాహ్‌కు విధేయత చూపించాలనే ఉద్దేశ్యంతో మరియు ఆయన సామీప్యతను పొందే ఉద్దేశ్యంతో ఒక ఆచరణను చేయడం. | హదస్ : అనగా శరీర అవయవాల్లో లేదా భాగాల్లో సంభవించే ఒక స్థితి లేదా మార్పు. ఇది ఒక వ్యక్తి యొక్క శుద్ధత(తహారా)ను భంగం కలిగిస్తుంది. ఈ పదం ఇస్లామీయ విజ్ఞానశాస్త్రం (ఫిఖ్)లో ఒక పరిభాషా పదం. | మలమూత్రాల వంటి, షరియా తొలగించమని మరియు శుభ్రం చేయమని ఆదేశించిన అపరిశుభ్రమైన పదార్థాలు. |

**అదనపు పఠనం**

శుద్ధత గురించిన నియమాల గురించి మరింత తెలుసుకోవడానికి, “ఇస్లాంలో శుద్ధత” అనే పుస్తకాన్ని చదవండి, ఇది ఒసూల్ స్టోర్‌లో అనేక అంతర్జాతీయ భాషల్లో అందుబాటులో ఉంది.

పుస్తకాన్ని డౌన్‌లోడ్ చేయడానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

## శుద్ధత రకాలు:

శుద్ధత రెండు రకాలుగా విభజించబడినది:

### భౌతిక శుద్ధత

ఇది మలినాలను తొలగించడం మరియు దాని ప్రదేశాన్ని శుభ్రపరచడం. మరియు నమాజుకు అడ్డంకిగా ఉండే కారణాలను తొలగించడం; శరీరంలోని కొన్ని భాగాలను కడుక్కోవడం ద్వారా లేదా మొత్తం శరీరాన్ని కడుక్కోవడం ద్వారా జరుగుతుంది.

### అంతర్గత శుద్ధత

అంతర్గత శుద్ధత అనగా మనస్సు యొక్క శుద్ధత: అనగా బహుదైవారాధన, ద్వేషం, మరియు అసూయ వంటి చెడు గుణాల నుండి, మరియు విశ్వాసులైన అల్లాహ్ యొక్క దాసుల పట్ల ద్వేషం, మరియు ఇతర మనసు సంబంధ అశుద్ధ రుగ్మతల నుండి దూరంగా ఉండటం. శారీరక పరిశుభ్రతలాగే ఈ శుద్ధత కూడా ముఖ్యమైనది; అంతేకాకుండా బహుదైవారాధన అనే మాలిన్యత ఉన్నప్పుడు శారీరక శుద్ధత అనేది చెల్లుబాటు కాదు. తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "నిశ్చయంగా, ముష్రిక్కులు అశుద్ధులు" (తౌబా : 28) భౌతిక శుద్ధత అనేది వుదూ లేదా గుస్ల్ (మొత్తం శరీరం కడుగుకోవడం) ద్వారా సాధించబడుతుంది



వుదూ అనగా శరీరంలోని కొన్ని భాగాలను నీటితో కడుగుకోవడం.

శుద్ధత పొందడం కోసం, పరిశుభ్రత కలిగిన నీరు ఉపయోగించబడుతుంది; మలినాలతో కలుషితం కాని సముద్రాలు, నదులు, బావులు లేదా ఇతర నీటి వనరుల నుండి వచ్చే నీరు.



గుస్ల్ అనగా మొత్తం శరీరాన్ని నీటితో కడుగుకోవడం.



శుద్ధత పొందడం కోసం, పరిశుభ్రత కలిగిన నీరు ఉపయోగించబడుతుంది; మలినాలతో కలుషితం కాని సముద్రాలు, నదులు, బావులు లేదా ఇతర నీటి వనరుల నుండి వచ్చే నీరు.

## శుద్ధతకు సంబంధించిన నియమాలు :

- ఇస్లామీయ నియమావళి ప్రకారం, ప్రాథమికంగా అన్ని వస్తువులు పవిత్రమైనవే. ఏదైనా వస్తువును షరియా ప్రత్యేకంగా అశుద్ధమైనదిగా పేర్కొనకపోతే, దానిని అశుద్ధమైనదిగా పరిగణించకూడదు, పవిత్రమైనదిగానే భావించాలి.
- శరీరం లేదా బట్టలపై ఉన్న ఏదైనా మలినాన్ని నీరు లేదా ఇతర శుద్ధి చేసే పదార్థాలతో తొలగించడం ద్వారా శుద్ధి చేసుకోవచ్చు.
- ఒక వ్యక్తి మలవిసర్జన కోసం బాత్రూమ్‌కు వెళ్ళినప్పుడు, మూత్రం, మలం ఉన్న ప్రదేశాలను శుభ్రపరచుకోవడం నీటిని ఉపయోగించాలి. అయితే, నీరు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలు ఉంటే టిష్యూలు లేదా ఇతర పదార్థాలతో శుభ్రపరచుకోవడం కూడా చెల్లుబాటు అవుతుంది, అవి మలినాన్ని తొలగించగలగాలి.

### చర్చించండి

ఒక ముస్లిము పరిశుభ్రతను కాపాడుకోవడం మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం దేనిని సూచిస్తుంది?

## సమీక్షాత్మక ప్రశ్నలు

సరైన సమాధానం ఎంచుకోండి:

**1** శుద్ధత అంటే:

- a) హదస్'ను తొలగించడం.
- b) మాలిన్యాలను తొలగించడం.
- c) పైన పేర్కొన్నవన్నీ.

**2** మొత్తం శరీరాన్ని నీటితో శుభ్రపరచుకోవడాన్ని ఏమంటారు?

- a) ఉదూ.
- b) గుస్ల్.
- c) తయమ్ముం.

**3** సాధారణంగా, శుద్ధత అనేది రెండు రకాలు. అవి ఏవి?

- a) భౌతిక పరిశుభ్రత మరియు ఆధ్యాత్మిక పరిశుభ్రత.
- b) ఉదు మరియు తయమ్ముం.
- c) ఉదు మరియు గుస్ల్.



## మూడవ పాఠం

# వుదూ

### పరిచయం

ఇస్లాంలో వుదూకు చాలా ప్రాముఖ్యత ఉంది, ఎందుకంటే ఇది ఇస్లాంలో అత్యంత ముఖ్యమైన ఆచరణాలలో ఒకటైన నమాజుతో దగ్గరి సంబంధం కలిగి ఉంది. అందువల్ల, ఒక ముస్లిము దానిని నేర్చుకోవడం మరియు సరైన పద్ధతిలో చేయడంపై శ్రద్ధ వహించాలి. ఈ పాఠంలో, మనం వుదూ అంటే ఏమిటి, దానిని తప్పనిసరి చేసే కారణాలు, దానిని భంగపరిచే అంశాలు మరియు దానిని సరిగ్గా ఎలా చేయాలో తెలుసుకుంటాము.

## వుదూ అంటే ఏమిటి?

వుదూ అనగా ముఖం, చేతులు, కాళ్ళు కడుగుకోవడం మరియు నిర్దిష్ట పద్ధతిలో తలకు మసహ్(తడి చేతులతో తలపై సరచడం) చేసుకోవడం.

## వుదూను తప్పనిసరి చేసే సందర్భాలు:

వుదూ చేయవలసిన సందర్భాలు అంటే వుదూ అవసరమయ్యే మరియు తప్పనిసరి అయిన విషయాలు. ఒక వ్యక్తి హదత్‌కు గురైతే, అతను ఈ క్రింది వాటిని చేయడం నిషిద్ధం:

హదత్: ఇది ఒక అశుద్ధ స్థితి పేరు, శుద్ధత సాధించే వరకు నమాజు చేయకుండా ఇది నిరోధిస్తుంది. ఇది మలినత వంటి భౌతిక విషయం కాదు. ఇది రెండు రకాలు, ఒకటి వుదూ ద్వారా తొలగించబడుతుంది, రెండవది గుస్ల్ ద్వారా మాత్రమే తొలగించబడుతుంది.



1 నమాజు



2 కాబా చుట్టూ తవాఫ్ (ప్రదక్షిణ) చేయడం



3 ఖుర్ఆన్‌ను తాకడం

## మనం వుదూ ఎలా చేయాలి?

ఒక ముస్లిము వుదూ చేయాలనుకుంటే, అతను ఈ క్రింది దశలను అనుసరించాలి:

**1**

తన హృదయంలో వుదూ చేయాలని సంకల్పించుకోవాలి మరియు "బిస్మిల్లాహ్" అని పలకాలి.





**2**

కుడి చేతితో ప్రారంభించి, రెండు చేతులను నీటితో కడుక్కోవాలి.



**3**

నీటిని నోటిలోకి తీసుకుని, పుక్కిలించి, ఆపై ఉమ్మివేయడం ద్వారా నోటిని శుభ్రం చేసుకోవాలి, దీనినే పుక్కిలించడం అంటారు.



**4**

నీటిని ముక్కులోకి పీల్చుకుని, ఆపై ముక్కు నుండి గాలిని బయటకు వదలడం ద్వారా ముక్కును శుభ్రం చేసుకోవాలి.



**5**

నుదుటి పైభాగంలోని జుట్టు మొదళ్ల నుండి గడ్డం క్రింది వరకు, గడ్డం ఉంటే దానితో సహా, మరియు చెవి నుండి చెవి వరకు ముఖం మొత్తాన్ని కడుక్కోవాలి.



**6**

కుడి చేతితో ప్రారంభించి, వేళ్ళ చివర్ల నుండి మోచేయి వరకు రెండు చేతులను కడుక్కోవాలి.



**7**

చేతులను నీటితో తడిపి, తల ముందు భాగం నుండి వెనుక వరకు తుడుచుకోవాలి, ఆపై చేతులను ముందుకు తీసుకురావాలి.



**8**

చూపుడు వేళ్ళతో చెవుల లోపలి భాగాన్ని మరియు బొటనవేళ్ళతో చెవుల వెనుక భాగాన్ని తుడుచుకోవాలి.



**9**

కుడి కాలుతో ప్రారంభించి, చీలమండల వరకు రెండు కాళ్ళు కడుక్కోవాలి. చీలమండ అనేది పాదం కీలు వద్ద ఉండే ఎముక.

## వుదూలో అంగాలను ఎన్నిసార్లు కడుక్కోవాలి:

వుదూలో సున్నత్ ప్రకారం ప్రతి అంగాన్ని మూడు సార్లు కడుక్కోవాలి, తల మరియు చెవులను మసహ్ చేయడం మినహా, వీటిని ఒక్కొక్క సారి మాత్రమే మసహ్ చేయాలి. అంగాలను ఒకొకసారి కడుగుకున్నా కూడా సరిపోతుంది, అయితే జాగ్రత్తగా పూర్తిగా కడుక్కోవలసి ఉంటుంది.

## వుదూను భంగపరిచే అంశాలు :

వుదూ ఈ క్రింది నాలుగు విషయాల ద్వారా భంగమవుతుంది:

- రెండు మార్గాల నుండి (పాయువు లేదా మూత్ర మార్గం) ఏదైనా బయటకు రావడం, గాలి, మూత్రం, మలం, వీర్యం లేదా కామ కోరికతో వచ్చే తడి వంటివి.
- నిద్ర లేదా మత్తు కారణంగా స్పృహ కోల్పోవడం.
- ఎటువంటి అడ్డంకి లేకుండా కామకోరికతో జననేంద్రియాలను తాకడం.
- ఒంటె మాంసం తినడం.

అదనపు పఠనం

వుదూ ఎలా చేయాలో తెలుసుకోవడానికి, ఒసూల్ సెంటర్ రూపొందించిన ఈ వీడియోను చూడండి.

వీడియోను చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

### చర్చించండి

వుదూను నేర్చుకోవడంలో మరియు దానిని సరిగ్గా అమలు చేయడంలో సహాయపడే కొన్ని మార్గాలను పేర్కొనండి?

## నాకు వదూను మరలా పునరావృతం చేయడం ఎప్పుడు తప్పనిసరి అవుతుంది?

ఒకసారి వుదూ చేసుకుంటే, వుదూ చెల్లకుండా చేసే పరిస్థితులు ఎదురయ్యే వరకూ, మళ్ళీ వుదూ చేసుకోవాల్సిన అవసరం లేదు.

### అభ్యసనము

కింది ప్రతి పదబంధాన్ని దాని సంబంధం ప్రకారం సరైన కాలమ్‌లో ఉంచండి:

- మూత్ర విసర్జన
- ఖుర్‌ఆన్‌ను తాకడం
- నిద్రపోవడం
- నమాజు
- దైవగృహం కాబా యొక్క తవాఫ్ చేయడం
- కామకోరికతో జననేంద్రియాలను తాకడం
- ఒంటె మాంసం తినడం

వీటికి వుదూ చేయడం తప్పనిసరి :

వదూను భంగపరిచే అంశాలు :

## సాక్సులపై మసహ్ చేయడం:

ఒక వ్యక్తి వుదూ ఉన్న స్థితిలో సాక్సులు ధరించి ఉంటే, అతను తన తడి చేతులతో సాక్సులపై పాదాలను తుడుచుకోవచ్చు, వాటిని తీసివేసి పాదాలను కడుక్కోవాల్సిన అవసరం లేదు. అయితే దీనికి మూడు షరతులు ఉన్నాయి:

1. సాక్సులు వుదూ చేసిఉన్న స్థితిలో ధరించి ఉండాలి.

2. సాక్సులు పాదం మరియు చీలమండలను కప్పి ఉంచాలి.

3. సాక్సులపై మసహ్ చేసే వ్యవధి నివాసితుని (ప్రయాణంలో లేని వ్యక్తి)కి 24 గంటలు, ప్రయాణికుడికి 72 గంటలు మించకూడదు.



సాక్సులపై మసహ్ చేసే వ్యవధి అనేది మొదటిసారి మసహ్ చేసిన సమయం నుండి ప్రారంభమవుతుంది.

# సమీక్షాత్మక ప్రశ్నలు

సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

**1** కింది వుదూ ఆచరణలను వాటి క్రమంలో అమర్చండి, మొదటిదానితో ప్రారంభించండి:

a) తలకు మసహ్ చేయడం ◯ ..........................

b) నోటిని శుభ్రపరచుకోవడం (పుక్కిలించడం) ◯ ..........................

c) ముఖం కడుగుకోవడం ◯ ..........................

d) చెవులకు మసహ్ చేయడం ◯ ..........................

e) పాదాలు కడుగుకోవడం ◯ ..........................

f) చేతులు కడుగుకోవడం ◯ ..........................

**2** కింది వాటి నుండి వుదూ అవసరమయ్యే ఆరాధనలను గుర్తించండి:

◯ a) నమాజు

◯ b) ఉపవాసం

◯ c) ఖుర్ఆన్‌'ను తాకడం

◯ d) అదాన్ (నమాజుకు పిలుపు) ఇవ్వడం

◯ e) తవాఫ్ (దైవ గృహమైన కాబా చుట్టూ ప్రదక్షిణలు) చేయడం

**3** సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

వుదూను భంగపరిచే అంశాల సంఖ్య:

◯ 2

◯ 3

◯ 4



## నాలుగవ పాఠం

# గుస్ల్

### పరిచయం

కొన్ని సందర్భాల్లో, ఆరాధన చేయడానికి వుదూ సరిపోదు, బదులుగా గుస్ల్ చేయడం తప్పనిసరి. ఈ పాఠంలో, మనం గుస్ల్ అంటే ఏమిటి, దానిని తప్పనిసరి చేసే కారణాలు మరియు దానిని ఎలా చేయాలో తెలుసుకుంటాము.

## గుస్ల్ అంటే ఏమిటి?

గుస్ల్ అంటే పెద్ద హదత్ (పెద్ద అశుద్ధత)ను తొలగించాలనే సంకల్పంతో మొత్తం శరీరాన్ని నీటితో కడుగుకోవడం.

## గుస్ల్ ఎలా చేయాలి?

గుస్ల్ చేయడంలో, పుక్కిలింపు మరియు ముక్కులో నీటిని పీల్చి కడగడంతోపాటు మొత్తం శరీరాన్ని నీటితో కడుగుకోవడం తప్పనిసరి. దీనితో పెద్ద అశుద్ధత నుండి శుద్ధుడవుతాడు.

పెద్ద అశుద్ధత (హదస్-ఏ-అక్బర్): దీనిని తొలగించడానికి గుస్ల్ చేయడం అవసరం, దీనికి వుదూ సరిపోదు. దీనిలోని రకాలు:

1. జనాబత్(లైంగిక అశుద్ధత): ఇది పురుషునికి లేదా స్త్రీకి సంభోగం వలన లేదా సంభోగం లేకుండానే, కామంతో వీర్యం స్ఖలించినప్పుడు ఏర్పడే స్థితి.
2. హైద్(ఋతుస్రావం) : స్త్రీ నుండి సహజంగా వెలువడే నెలసరి రక్తస్రావం.
3. ప్రసవాంతర రక్తస్రావం: బిడ్డ జననం తరువాత వెలువడే రక్తం.

## పూర్తి గుస్ల్ చేసే విధానం:

ఒక ముస్లిము పూర్తి గుస్ల్ చేయాలనుకుంటే, అతను ఈ క్రింది దశలను అనుసరించాలి:

1. మనస్సులో గుస్ల్ యొక్క సంకల్పం చేసుకోవాలి మరియు జననేంద్రియాలను నీటితో శుభ్రం చేసుకోవాలి.
2. నమాజు కోసం చేసే విధంగా వుదూ చేయాలి.
3. శరీరం మొత్తాన్ని నీటితో కడుగుకోవాలి.

## గుస్ల్ ఎప్పుడు తప్పనిసరి?

ఒక ముస్లిము పై మూడు సందర్భాలలో గుస్ల్ తప్పనిసరి అవుతుంది:

**మొదటిది:**
కామ కోరికతో వీర్యం విడుదల కావడం, అది మేల్కొని ఉన్నప్పుడు లేదా నిద్రలో ఉన్నప్పుడు అయినా.

**రెండవది:**
సంభోగం, వీర్యం విడుదల అయినా కాకపోయినా.

**మూడవది:**
స్త్రీకు ఋతుస్రావం లేదా ప్రసవాంతర రక్తస్రావం అయినప్పుడు మరియు రక్తస్రావం ఆగిన తరువాత గుస్ల్ చేయాలి.

### చర్చించండి



పెద్ద అశుద్ధతను తొలగించడానికి గుస్ల్ చేయాలనే ఆదేశం దేనిని సూచిస్తుంది?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## లైంగిక అశుద్ధత(జనాబత్) కలిగిన ఉన్న వ్యక్తికి నిషేధించబడినవి :

సంభోగం లేదా వీర్యం విడుదల కారణంగా గుస్ల్ చేయవలసిన వ్యక్తి యొక్క స్థితిని జనాబత్ లేదా లైగిక అశుద్ధత అని అంటారు, అలాంటి వ్యక్తిని జునుబీ అంటారు. ఈ స్థితిలో ఉన్నప్పుడు అతనికి ఈ క్రిందివి నిషేధించబడ్డాయి:



1 నమాజు



2 కాబా యొక్క తవాఫ్ చేయడం



3 ఖుర్ఆన్'ను తాకడం లేదా పట్టుకోవడం



4 మస్జిదులో ఉండడం



5 ఖుర్ఆన్ చదవడం

## తయమ్ముమ్:

నీరు అందుబాటులో లేకపోవడం వల్ల లేదా అనారోగ్యం లేదా ఇతర కారణాల వల్ల నీటిని ఉపయోగించలేకపోవడం వల్ల వుదూ లేదా గుస్ల్ చేయలేని వ్యక్తికి, వాటికి బదులుగా తయమ్ముమ్ చేయడం అనుమతించబడుతుంది. తయమ్ముమ్ చేసే విధానం: తన హృదయంలో తయమ్ముమ్ చేయాలని సంకల్పించుకుని, తన రెండు చేతులను ఒక్కసారి మట్టిపై కొట్టాలి, ఆపై చేతుల్లో మిగిలి ఉన్న మట్టితో తన ముఖాన్ని తుడుచుకుని, తరువాత తన చేతులను తుడుచుకోవాలి.




## తయమ్ముమ్ చేసిన తరువాత నీళ్ళు అందుబాటులోకి వస్తే ఏమి చేయాలి?

నీరు దొరికితే లేదా నీటిని ఉపయోగించగలిగితే, అతని తయమ్ముమ్ శుద్ధత అనేది రద్దు అవుతుంది. ఆ తరువాత అతను వుదూ లేదా గుస్ల్ చేయాలి.

## సమీక్షాత్మక ప్రశ్నలు

**1**

లైంగిక అశుద్ధతను తొలగించాలంటే, మొత్తం శరీరాన్ని నీటితో కడుగుకోవడం తప్పనిసరి.

- ◯ ఒప్పు ◯ తప్పు

నిద్రలో వీర్యం విడుదలైనప్పుడు గుస్ల్ తప్పనిసరి కాదు, కానీ మేల్కొని ఉన్నప్పుడు విడుదలైనప్పుడు తప్పనిసరి.

- ◯ ఒప్పు ◯ తప్పు

లైంగిక అశుద్ధత కలిగిన వ్యక్తి మస్జిదులో కూర్చోవడం నిషిద్ధం.

- ◯ ఒప్పు ◯ తప్పు

**2**

ఒక ముస్లిముకు తయమ్ముమ్ ఎప్పుడు అనుమతించబడుతుంది:

- ◯ a) నీటిని ఉపయోగించలేకపోయినప్పుడు
- ◯ b) నీరు దొరకనప్పుడు
- ◯ c) పైన పేర్కొన్నవన్నీ



ఐదవ పాఠం

# ముస్లిం మహిళకు సంబంధించిన నియమాలు

## పరిచయం

అల్లాహ్ స్త్రీకు కొన్ని ప్రత్యేక లక్షణాలను మరియు ప్రత్యేకతలను ప్రసాదించాడు, అవి ఆమెను పురుషుడి నుండి వేరుచేస్తాయి. అలాగే, పురుషుడికి కాకుండా ఆమెపై కొన్ని ప్రత్యేక ఆరాధనలు కూడా విధించబడ్డాయి. ఈ పాఠంలో, మనం ముస్లిము  మహిళకు సంబంధించిన కొన్ని నియమాల గురించి తెలుసుకుంటాము.

## ఇస్లాంలో స్త్రీ యొక్క స్థానం :

ఇస్లాంలో స్త్రీ యొక్క గౌరవానికి సంబంధించిన నియమాలకు కొన్ని ఉదాహరణలు:

- ఇస్లాం స్త్రీకు వారసత్వంలో ఆమె హక్కును, గౌరవప్రదమైన మరియు న్యాయమైన పంపకంలో ఇచ్చింది. కొన్ని సందర్భాల్లో పురుషుడికి సమానంగా మరియు మరికొన్ని సందర్భాల్లో ఆమె బంధుత్వం మరియు ఆమెపై ఉన్న ఆర్థిక బాధ్యతలను బట్టి భిన్నంగా ఉంటుంది.
- ఇస్లాం అనేక విభిన్న విషయాలలో పురుషుడికి మరియు స్త్రీకు సమానత్వం ఇచ్చింది, వాటిలో అన్ని ఆర్థిక లావాదేవీలు కూడా ఉన్నాయి.
- ఇస్లాం స్త్రీకు తన భర్తను ఎన్నుకునే స్వేచ్ఛను ఇచ్చింది.
- ఇస్లాం ఆమె తండ్రి పేరు మరియు గౌరవాన్ని నిలుపుతుంది, వివాహం తరువాత ఆమె వంశపారంపర్యత మారదు, ఆమె తన తండ్రి మరియు కుటుంబానికి చెందినదిగానే ఉంటుంది.
- భార్య, తల్లి మరియు కుమార్తె వంటి వారికి ఆర్థిక సహాయం చేయవలసిన బాధ్యత ఉన్న స్త్రీలకు పురుషుడు ఆమెను చూసుకోవాలని మరియు ఎటువంటి ఉపకారం లేకుండా ఆమెకు ఆర్థిక సహాయం చేయాలని ఇస్లాం ఆదేశించింది.
- తనకు ఎవరూ లేని నిస్సహాయ స్త్రీకు సేవ చేయడం యొక్క గౌరవం మరియు ఔన్నత్యాన్ని ఇస్లాం నొక్కి చెప్పింది, ఆమె బంధువు కానప్పటికీ, ఆమెకు సేవ చేయడానికి ప్రయత్నించడాన్ని ప్రోత్సహించింది మరియు దానిని అల్లాహ్ దృష్టిలో ఉత్తమమైన ఆచరణలలో ఒకటిగా చేసింది.

**అదనపు పఠనం**

ఇస్లాంలో మరియు ఇతర ధర్మాల లో స్త్రీల స్థాయిని పోల్చే ఈ వీడియోను చూడండి.

వీడియోను చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

## స్త్రీ మరియు పురుషుడి మధ్య సంబంధం:

స్త్రీ, పురుషుల మధ్య సంబంధం మూడు రకాలు:

| స్త్రీ అతని భార్య అయినప్పుడు | ఆమె అతని మహ్రమ్‌లలో ఒకరైనప్పుడు | స్త్రీ అతనికి పరాయి స్త్రీ అయినప్పుడు |
|---|---|---|
| వివాహిత జంటకు, ఇతరులకు అనుమతించబడని విధంగా ఒకరినొకరు చూసుకోవడం మరియు ఆనందించడం అనుమతించబడుతుంది. అల్లాహ్ భార్యను భర్తకు వస్త్రంగా మరియు భర్తను భార్యకు వస్త్రంగా పేర్కొన్నాడు. ఇది వారి మధ్య మానసిక, భావోద్వేగ మరియు శారీరక అనుబంధం యొక్క అద్భుతమైన ఉదాహరణ. | మహ్రమ్‌లు అంటే ఒక పురుషుడు శాశ్వతంగా వివాహం చేసుకోవడం నిషేధించబడిన స్త్రీలు, ఉదాహరణకు: తల్లి, సోదరి, సోదరి కుమార్తె, సోదరుడి కుమార్తె, తండ్రి సోదరి, తల్లి సోదరి మరియు భార్య తల్లి. ఈ స్త్రీలు తమ మహ్రమ్‌ల ముందు తమ చేతులు, మెడ, జుట్టు మొదలైన వాటిని అసభ్యంగా లేదా అతిగా కాకుండా బహిర్గతం చేయవచ్చు. | పరాయి స్త్రీ అనగా అతనికి మహ్రమ్ కాని స్త్రీ. ఆమె అతని బంధువు (అతని పినతండ్రి కూతురు, అతని చిన్నాన్న కూతురు, అతని సోదరుని భార్య లేదా ఇతర సన్నిహిత బంధువులు) కావచ్చు లేదా బంధువు కాని, కుటుంబ సంబంధం లేని స్త్రీ కావచ్చు. ఇస్లాం స్త్రీ, పురుషుల మధ్య సంబంధాలకు కొన్ని నియమాలను విధించింది. వాటిలో ముఖ్యమైనవి హిజాబ్ ధరించడం, ఏకాంతంలో కలవకపోవడం వంటివి. |

## ముస్లిం స్త్రీ యొక్క హిజాబ్:

స్త్రీలలో అందం, ఆకర్షణ అధికంగా ఉండటం వల్ల వారు పురుషులకు పరీక్షగా మారే అవకాశం ఎక్కువ. అందుకే అల్లాహ్ స్త్రీలపై హిజాబ్ ను విధించాడు, పురుషులపై కాదు. ఈ హిజాబ్ పరిమితి ఏమిటంటే, తన శరీరమంతా పరాయి పురుషులకు కనిపించకుండా దాచుకోవాలి. ఆమెకు నచ్చినట్లుగా రకరకాల ఆకారాలు, రంగుల దుస్తులు ధరించవచ్చు, కానీ ఈ నాలుగు షరతులు పాటించాలి:

### మొదటిది:
హిజాబ్ తప్పనిసరిగా కప్పాల్సిన భాగాలను కప్పి ఉంచాలి.

### రెండవది:
హిజాబ్ వదులుగా, విశాలంగా ఉండాలి, శరీర భాగాలను తెలియచేసేలా బిగుతుగా ఉండకూడదు.

### మూడవది:
హిజాబ్ పారదర్శకంగా ఉండి, దాని క్రింద శరీర భాగాలు కనిపించకూడదు.

### నాల్గవది:
హిజాబ్ దానికదే అలంకారంగా ఉండకూడదు.

## స్త్రీలకు సంబంధించిన రక్తస్రావాలు:

స్త్రీలలో రెండు రకాల రక్తస్రావం జరుగుతుంది:

| ఋతుస్రావం | ప్రసవాంతర రక్తస్రావం |
|---|---|
| ఇది సాధారణంగా ప్రతి నెల స్త్రీ గర్భాశయం నుండి వచ్చే సహజ రక్తస్రావం ఇది కొన్ని రోజులు ఉంటుంది. దీనిని "నెలసరి" అని కూడా అంటారు. | ఇది బిడ్డ జననం తరువాత స్త్రీ గర్భాశయం నుండి వెలువడే సహజ రక్తస్రావం. ఇది 40 రోజుల వరకు కొనసాగే అవకాశం ఉంటుంది. |

## ఋతుస్రావం మరియు ప్రసవ రక్తస్రావం యొక్క నియమాలు :

అల్లాహ్ ఋతుక్రమంలో ఉన్న స్త్రీలు మరియు ప్రసవానంతర రక్తస్రావం ఉన్న స్త్రీల కోసం కొన్ని నియమాలను విధించాడు, వీటిలో:

- నమాజ్ నుండి మినహాయింపు: ఋతుక్రమం లేదా ప్రసవానంతర రక్తస్రావం ఉన్నప్పుడు స్త్రీలు నమాజ్ చేయవలసిన అవసరం లేదు. ఈ సమయంలో వారు చేయని నమాజ్‌లను తిరిగి చేయవలసిన అవసరం కూడా లేదు.
- ఉపవాసం నుండి మినహాయింపు: ఋతుక్రమం లేదా ప్రసవానంతర రక్తస్రావం ఉన్నప్పుడు స్త్రీలు ఉపవాసం ఉండకూడదు. అయితే, రమదాన్ నెలలో వారు ఉండని ఉపవాసాలను తరువాత పూర్తి చేయాలి.
- లైంగిక సంబంధం నిషేధించబడింది: ఋతుక్రమం లేదా ప్రసవానంతర రక్తస్రావం నుండి పూర్తిగా శుద్ధి సాధించి స్నానం చేసే వరకు భర్త తన భార్యతో లైంగిక సంబంధం కలిగి ఉండకూడదు. అయితే, ఈ సమయంలో లైంగిక సంపర్కం కాకుండా సరసాలడడం వంటి వాటికి అనుమతి ఉంది.
- రక్తస్రావం ఆగిపోయిన తర్వాత గుసుల్: ఋతుక్రమం లేదా ప్రసవానంతర రక్తస్రావం పూర్తిగా ఆగిపోయిన తర్వాత, స్త్రీ తప్పనిసరిగా స్నానం చేయాలి.

**అదనపు పఠనం**

ఇస్లాంలో స్త్రీల గౌరవం గురించి మరింత తెలుసుకోవడానికి, "ఇస్లాం నీడలో స్త్రీ" అనే పుస్తకాన్ని చదవండి, ఇది ఒసూల్ స్టోర్‌లో అనేక అంతర్జాతీయ భాషల్లో అందుబాటులో ఉంది.

పుస్తకాన్ని డౌన్‌లోడ్ చేయడానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

### చర్చించండి

స్త్రీలకు కొన్ని ధార్మిక బాధ్యతలను నుండి మినహాయింపు ఇవ్వడం వెనుక దాగి ఉన్న వివేకవంతమైన కారణాలను సమీక్షించండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

# సమీక్షాత్మక ప్రశ్నలు

**1**

ఇస్లాం పురుషుడికి స్త్రీని చూసుకోవాలని మరియు ఎటువంటి ఉపకారం లేకుండా ఆమెకు ఆర్థిక సహాయం చేయాలని ఆదేశించింది.

- ఒప్పు
- తప్పు

హిజాబ్ వదులుగా మరియు వెడల్పుగా ఉండాలని షరతు లేదు.

- ఒప్పు
- తప్పు

ఋతుస్రావం నుండి శుద్ధత పొందిన స్త్రీ, నమాజు చేయడానికి ముందు గుస్ల్ చేయాలి.

- ఒప్పు
- తప్పు

ఋతుస్రావం అనేది ప్రసవం తరువాత స్త్రీ గర్భాశయం నుండి వచ్చే సహజ రక్తస్రావం.

- ఒప్పు
- తప్పు

**2**

ఒక ముస్లిము మహిళ తన శరీరం మొత్తాన్ని ఎవరి నుండి కప్పి ఉంచాలి?

- a) ఇతర మహిళలు
- b) అపరిచిత పురుషులు
- c) భర్త యొక్క తండ్రి

ఋతుస్రావం లేదా ప్రసవాంతర రక్తస్రావం నుండి శుద్ధత పొందిన తరువాత, ఒక స్త్రీ తప్పనిసరిగా భర్తీ చేయవలసినవి:

- a) నమాజులు
- b) ఉపవాసాలు
- c) పైన పేర్కొన్నవన్నీ



# ఆరవ పాఠం: నమాజు

# నమాజు

## పరిచయం

నమాజు అనేది ఒక ముస్లిము నేర్చుకోవలసిన మరియు ఆచరించవలసిన ధార్మిక ఆచారాలలో అత్యంత ఉన్నతమైనది. దైవప్రవక్త ముహమ్మద్ (స) మనకు అల్లాహ్ సంతుష్టత చెందే విధంగా నమాజు ఎలా చేయాలో నేర్పించారు. ఈ పాఠంలో మనం తప్పనిసరి నమాజులు, వాటి ప్రాముఖ్యత, వాటి షరతులు మరియు వాటిని సరైన పద్ధతిలో ఎలా చేయాలో తెలుసుకుంటాము.

## నమాజు అంటే ఏమిటి?

నమాజు అనేది ఒక ముస్లిము తన ప్రభువుకు దగ్గరయ్యేందుకు చేసే ఒక రోజువారీ ఆరాధన. ఇందులో పగలు మరియు రాత్రి కలిపి ఐదు సార్లు చేయవలసిన కొన్ని పదాలు మరియు ఆచరణలు ఉంటాయి.

నమాజు ఇస్లాం యొక్క ఐదు మూలస్తంభాలలో రెండవది.

## నమాజు యొక్క ప్రాముఖ్యత:

నమాజుకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి, వాటిలో:

- షహాదా (విశ్వాస ప్రకటన) తరువాత ఇది ఇస్లాం యొక్క ఐదు మూలస్తంభాలలో రెండవది.
- ఇది ఆరోగ్యం మరియు అనారోగ్యం, భద్రత మరియు భయం వంటి అన్ని పరిస్థితులలోనూ తప్పనిసరిగా నిర్వహించాల్సిన ఆరాధన.
- ఇది ఒక విశ్వాసి మరియు అవిశ్వాసికి మధ్య వ్యత్యాసం చూపే ఆరాధన.

## మనం ఎందుకు నమాజు చేస్తాము?

మనం నమాజు చేస్తాము ఎందుకంటే అది అల్లాహ్ ముస్లిములపై విధిగావించిన ఆరాధన.



## నమాజు గురించిన విజ్ఞత మరియు ప్రయోజనాలు:

- ఇది విశ్వాసి మరియు అతని ప్రభువు మధ్య ఒక బంధం.
- ఇది ప్రాపంచిక చింతల నుండి మనస్సుకు ఉపశమనం కలిగిస్తుంది.
- నమాజు ఒక విశ్వాసిలో మనోబలాన్ని మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.
- నైతికతను మెరుగుపరుస్తుంది మరియు చెడుకార్యాల నుండి దూరంగా ఉంచుతుంది.

## నమాజుకు చెందిన షరతులు:

నమాజు చేయడంలో కొన్ని షరతులు ఉన్నాయి, అవి:

- శుద్ధి: ఇందులో శరీరం మరియు నమాజు చేసే ప్రదేశం మలినాల నుండి పరిశుభ్రంగా ఉండటం మరియు వుదూ లేదా గుస్ల్ ద్వారా హదత్(అశుద్ధత) నుండి పవిత్రంగా ఉండటం ఉంటాయి.
- అవయవాలను ఆచ్ఛాదన చేయడం(కప్పి ఉంచడం) అనగా : ఇతరుల సమక్షంలో శరీరంలోని కొన్ని భాగాలను కప్పి ఉంచడాన్ని ఇది సూచిస్తుంది. పురుషుల విషయంలో, నమాజు సమయంలో నాభి నుండి మోకాళ్ళ వరకు తప్పనిసరిగా కప్పి ఉంచాలి. స్త్రీల విషయంలో ముఖం మరియు చేతులు మినహా మిగతా శరీర భాగాలన్నీ గోప్య భాగాలు.
- ఖిబ్లా వైపు తిరిగి ఉండడం: మక్కా నగరంలో ఉన్న పవిత్ర కాబా గృహ దిశగా తిరిగి ఉండాలి. నమాజు చేసేవారు తమ నమాజులో ఆ దిశగా నమాజు చేయాలి.
- నమాజు సమయం ప్రారంభం: నమాజు సమయం ప్రారంభం కాకముందే నమాజు చేసినా, సమయం దాటి ఆలస్యంగా చేసినా అది చెల్లదు. నమాజును దాని నిర్దేశిత సమయంలోనే చేయడం ఉత్తమం, ముఖ్యంగా సమయం ప్రారంభంలోనే చేయడం మరింత శ్రేష్ఠం.

**అదనపు పఠనం**

నమాజు ఎలా చేయాలో తెలుసుకోవడానికి, ఒసూల్ సెంటర్ నిర్మించిన ఈ వీడియోను చూడండి.

వీడియోను చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

## ఐదు నమాజులు:

అల్లాహ్ తన దాసులపై పగలు మరియు రాత్రి ఐదు నమాజులు చేయాలని ఆదేశించాడు, అవి:

| నమాజు | ప్రారంభ సమయం | ముగింపు సమయం: | రకాతేల సంఖ్య |
|---|---|---|---|
| ఫజ్ర్ నమాజు | తెల్లవారుజామున | సూర్యోదయం | 2 |
| దుహర్ నమాజు: | సూర్యుడు మధ్యాహ్నం పశ్చిమం వైపు వంగినప్పుడు | ఒక వస్తువు యొక్క నీడ దాని ఎత్తుకు సమానంగా ఉన్నప్పుడు | 4 |
| అసర్ నమాజు: | ఒక వస్తువు యొక్క నీడ దాని ఎత్తుకు సమానంగా ఉన్నప్పుడు | సూర్యాస్తమం | 4 |
| మగ్రిబ్ నమాజు: | సూర్యాస్తమయం | ఎర్రటి సంధ్యాకాంతి అదృశ్యమయ్యే సమయం | 3 |
| ఇషా నమాజు: | ఎర్రటి సంధ్యాకాంతి అదృశ్యమయ్యే సమయం | అర్ధరాత్రి | 4 |

## మనం ఎలా నమాజు చేస్తాము?

ఒక ముస్లిము నమాజు చేయాలనుకుంటే, అతను ఈ క్రింది దశలను అనుసరించాలి:



**1** తన మనస్సులో నమాజు చేయాలనే సంకల్పాన్ని కలిగి ఉండాలి.

**2** ఖిబ్లా దిశగా నిలబడి, తన చేతులను భుజాలు లేదా చెవుల పక్క వరకూ పైకెత్తి, "అల్లాహు అక్బర్" అని చెప్పాలి.



**3**

తన కుడి చేతిని ఎడమ చేతిపై ఉంచాలి. ఆ తరువాత ఇస్తిఫ్తాహ్(ప్రారంభ) దుఆలలో ఒక దుఆ చదవాలి, ఉదాహరణకు: "సుబ్హానక అల్లాహుమ్మ వబిహమ్దిక వ తబారకస్ముక, వ తఆలా జద్దుక వలా ఇలాహ గైరుక" ("ఓ అల్లాహ్! నీవు పరిశుద్ధుడవు. సర్వస్తుతులు నీకే చెల్లును నీ పేరు ఎంతో శుభప్రదమయినది. నీ గొప్పతనము ఎంతో ఉన్నతమయినది నీవు తప్ప మరే ఆరాధ్యుడూ లేడు") ఆ తరువాత, అఊదుబిల్లాహి మినషైతాన్ నిర్రజీం (నేను షైతాన్ నుండి అల్లాహ్ శరణు కోరుతున్నాను). బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం (అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను) అని చెప్పాలి. ఆ తరువాత సూరా అల్-ఫాతిహా చదవాలి, ఆపై చదవడం పూర్తయిన తరువాత "ఆమీన్" అని చెప్పాలి. ఆమీన్ అంటే "ఓ అల్లాహ్, మా వేడుకోలును స్వీకరించు" అని అర్థం. ఆ తరువాత, ఫాతిహా తరువాత, ఖుర్ఆన్ నుండి తనకు గుర్తున్న వాటిని చదవాలి, అది ఒక్క ఆయత్ అయినా సరే.



**4** తన చేతులను భుజాలు లేదా చెవుల పక్కన పైకెత్తి, «అల్లాహు అక్బర్» అని చెప్పాలి, ఆపై వంగి, తన చేతులను మోకాళ్లపై ఉంచి, వీపు మరియు తల ఒకే స్థాయిలో, సమంగా ఉండేలా చూసుకోవాలి. రుకూ స్థితిలో ఉన్నపుడు , "సుబ్ హాన రబ్బియల్ అదీం" (నా మహోన్నతుడైన ప్రభువు పరిశుద్ధుడు) అని మూడు సార్లు చెప్పాలి.



**5** ఆ తరువాత తన తలను పైకెత్తి నిలబడి, చేతులను భుజాల పక్కన పైకెత్తాలి, మరియు “సమిఅల్లాహు లిమన్ హమిదహ్” (స్తుతించే వాని స్తుతిని అల్లాహ్ విన్నాడు) అని చెప్పాలి. ఆ తరువాత నిలబడి ఉన్నప్పుడు, “రబ్బనా వలకల్ హంద్” (ఓ మా ప్రభూ, నీకే సర్వస్తుతులు) అని చెప్పాలి.



**6**

ఆతరువాత సజ్దా చేయాలి, అనగా నేలపై సాష్టాంగపడి, తన నుదురు మరియు ముక్కును నేలపై ఉంచి, తన చేతులు, మోకాళ్ళు మరియు కాలి వేళ్ళ చివరలను నేలపై ఉంచాలి, మరియు “సుబ్ హాన రబ్బియల్ ఆలా” (నా మహోన్నతుడైన ప్రభువు పరిశుద్ధుడు) అని మూడు సార్లు చెప్పాలి.



**7**

తన తలను పైకెత్తి, «అల్లాహు అక్బర్» అని చెప్పాలి మరియు ఎడమ పాదం మీద కూర్చోవాలి, కుడి పాదం నిటారుగా ఉంచి, తన చేతులను తొడలపై ఉంచాలి మరియు కూర్చున్నప్పుడు, "రబ్బిగ్ ఫిర్లీ" (ఓ నా ప్రభూ, నన్ను క్షమించు) అని చెప్పాలి.

**8**

మొదటి సజ్దా లాగే మళ్ళీ సాష్టాంగపడాలి మరియు వంగేటప్పుడు «అల్లాహు అక్బర్» అని చెప్పాలి. రెండవ సజ్దాలో కూడా మొదటి సజ్దాలో చేసినట్లే చేయాలి.





**9**

తన తలను పైకెత్తి రెండవ రకాత్ కోసం నిలబడి, «అల్లాహు అక్బర్» అని చెప్పాలి. ఆపై రెండవ రకాత్‌ను మొదటి రకాత్ లాగే చేయాలి.



**10** రెండవ రకాత్‌లో రెండవ సజ్దా తరువాత, రెండు సజ్దాల మధ్య కూర్చున్నట్లుగా కూర్చోవాలి మరియు ఇలా చెప్పాలి:
"అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్ నబియ్యు వరహ్మతుల్లాహి వబరకాతుహూ అస్సలాము అలైనా వఅలా ఇబాదిల్లాహిస్సాలిహీన్, అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వఅష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వరసూలుహు".
"నా వాక్కు, శరీర, ధన సంబంధమైన ఆరాధనలన్నియూ అల్లాహ్ కొరకే. ఓ ప్రవక్తా! మీపై అల్లాహ్ యొక్క శాంతి, కరుణ మరియు ఆయన శుభాలు కురువుగాకా. అల్లాహ్ తప్ప వేరు ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్(స) అల్లాహ్ యొక్క దాసుడు, సందేశహరుడని సాక్ష్యమిస్తున్నాను".
దీనిని మొదటి తషహుద్ అంటారు.ఆ తరువాత,
"అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదివ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదివ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్". అని చెప్పాలి. దీనినే దరూదే ఇబ్రాహీం అంటారు.
(ఓ అల్లాహ్, ఇబ్రాహీం మరియు వారి సంతతిపై నీవు దీవించినట్లుగా, ముహమ్మద్ మరియు వారి సంతతిపై నీ దీవెనలు కురిపించు. నిశ్చయంగా నీవు స్తుతించదగినవాడివి, మహిమాన్వితుడివి. ఇబ్రాహీం మరియు వారి సంతతిపై నీవు ఆశీర్వదించినట్లుగా, ముహమ్మద్ మరియు వారి సంతతిపై నీ ఆశీర్వాదాలు కురిపించు. నిశ్చయంగా నీవు స్తుతించదగినవాడివి, మహిమాన్వితుడివి)



**11** తన కుడి వైపు తిరిగి, "అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్" (మీపై అల్లాహ్ యొక్క శాంతి మరియు కృప ఉండుగాక) అని చెప్పాలి, ఆపై తన ఎడమ వైపు తిరిగి అదే విధంగా చెప్పాలి. దీనితో అతని నమాజు ముగుస్తుంది.

ఈ విధానం రెండు రకాత్‌ల నమాజులకు వర్తిస్తుంది, ఉదాహరణకు ఫజ్ర్ మరియు జుమా. అయితే, మూడు రకాత్‌ల నమాజులకు (ఉదా. మగ్రిబ్) లేదా నాలుగు రకాత్‌ల నమాజులకు (ఉదా. దుహర్, అసర్ మరియు ఇషా), మొదటి తషహుద్ తరువాత, మొదటి రకాత్‌లో వలె మిగిలిన రకాత్‌లను పూర్తి చేయాలి, కానీ ఫాతిహా తరువాత ఏమీ చదవకూడదు. ఆ తరువాత, రెండవ రకాత్ తరువాత కూర్చున్నట్లుగా కూర్చోవాలి, మొదటి తషహుద్, తరువాత దరూదే ఇబ్రాహీం చదవాలి, ఆపై సలాం చెప్పాలి.

## జుమా(శుక్రవారపు) నమాజు:

- అల్లాహ్ ముస్లిములపై శుక్రవారం నాడు ప్రత్యేక నమాజును విధిగావించాడు, దీనిని జుమా నమాజు అంటారు. దీనికి ప్రత్యేక విధానం మరియు షరతులు ఉన్నాయి, మరియు ఇది ఆ రోజు యొక్క దుహర్ నమాజుకు బదులుగా ఉంటుంది.
- ముస్లిములు దీని కోసం మస్జిదులో సమావేశమవుతారు, అక్కడ ఇమామ్ రెండు ఖుత్బాలు (ప్రసంగాలు) ఇస్తాడు, ఆపై వారితో రెండు రకాత్‌ల నమాజు చేస్తాడు, ఈ నమాజులో ఖుర్ఆన్'ను బిగ్గరగా చదువుతాడు.
- జుమా నమాజుకు హాజరు కావడానికి గుస్ల్ చేయడం మరియు త్వరగా రావడం ఉత్తమం. సరైన కారణం లేకుండా దానిని విడిచిపెట్టడం అనుమతించబడదు. దీనిని విడిచిపెట్టినవారు నాలుగు రకాత్‌ల దుహర్ నమాజు చేయవలసి ఉంటుంది, అప్పుడు ఈ నమాజులో ఖుర్ఆన్'ను బిగ్గరగా చదవకూడదు.
- స్త్రీలు లేదా ప్రయాణికులపై జుమా నమాజు తప్పనిసరి కాదు.

### చర్చించండి

ఒక ముస్లిము ఎదుర్కొనే మరియు సమయానికి నమాజు చేయకుండా నిరోధించే కొన్ని సవాళ్లను మీ సహచరులతో చర్చించండి మరియు ఈ సవాళ్లను ఎలా అధిగమించవచ్చు.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................



"ఓ విశ్వాసులారా! శుక్రవారం నాడు నమాజు కొరకు అజాన్ (పిలుపు) ఇవ్వబడి నప్పుడు, మీరు అల్లాహ్ ధ్యానం వైపు పరుగెత్తండి. క్రయవిక్రయాలను వదలి పెట్టండి. మీరు గనక తెలుసుకో గలిగితే ఇది మీ కొరకు ఎంతో మేలైనది". (జుమా:9)

# సమీక్షాత్మక ప్రశ్నలు

**1**

ఒక ముస్లిము తన నమాజు సమయం ప్రారంభం కాకముందే కూడా నమాజు చేయవచ్చు.

- ఒప్పు
- తప్పు

ఫజ్ర్ నమాజు సమయం సూర్యోదయంతో ముగుస్తుంది.

- ఒప్పు
- తప్పు

**2**

శుక్రవారం నాడు ప్రత్యేకమైన రెండు ఆరాధనలను పేర్కొనండి.

........................................................................................................

........................................................................................................

ఒక ముస్లిము యొక్క రోజువారీ జీవితంపై ఐదు నమాజులు ఎలాంటి ప్రభావం చూపుతాయి?

........................................................................................................

........................................................................................................

ఈ వెబ్‌సైటును సందర్శించడం ద్వారా: https://islamicfiqh.net ఇస్లాంలో నమాజు విడిచిపెట్టే వ్యక్తి గురించి ధార్మిక ఆదేశం గురించి మాట్లాడండి.

........................................................................................................

........................................................................................................

**3**

నమాజు సమయంలో పురుషుడు కప్పి ఉంచవలసిన శరీర భాగాలు:

- a) ముఖం, చేతులు, పాదాలు తప్ప మొత్తం శరీరం.
- b) నాభి నుండి మోకాళ్ళ వరకు.
- c) భుజం నుండి మోకాళ్ళ వరకు.

నమాజు చేసేటప్పుడు ఒక ముస్లిము ఎటువైపు తిరిగి ఉండాలి?

- a) ఉత్తరం వైపు
- b) పడమర వైపు
- c) కాబా వైపు

సాష్టాంగం(సజ్దా) లో ఏమి పలకాలి?

- a) సుబ్హాన రబ్బియల్ అదీమ్ (సర్వోన్నతుడైన నా ప్రభువు పరిశుద్ధుడు)
- b) సుబ్హాన రబ్బియల్ అలా (మహోన్నతుడైన నా ప్రభువు పరిశుద్ధుడు)
- c) రబ్బిగ్ఫిర్ లీ (నా ప్రభూవా, నన్ను క్షమించు)



ఏడవ పాఠం

# జకాత్ (విధి దానం)

## పరిచయం

చరిత్ర ప్రారంభం నుండి, ఈ భూమిపై ప్రజలు వివిధ స్థాయిలలో జీవిస్తున్నారు - ధనవంతులు, వారి వద్ద పుష్కలంగా డబ్బు ఉంటుంది, మరియు పేదలు, వారికి తినడానికి కూడా తగినంత ఉండదు. ఇది ఈ లోకంలో అల్లాహ్ యొక్క సహజ నియమాలలో ఒకటి. ఇస్లాం ధనవంతుల సంపదలో ఒక భాగాన్ని పేదలకు ఇవ్వాలని ఆదేశించింది, తద్వారా వారు సహాయం పొందగలరు మరియు పేదరికం యొక్క భారం వారికి తగ్గుతుంది. ఇస్లాం ఒక ముస్లిము తన సంపద నుండి తనకు తప్పనిసరిగా ఇవ్వవలసిన దానికంటే ఎక్కువ ఇవ్వాలని మరియు దానికి ప్రతిఫలంగా అతను తన జీవితంలో మరియు మరణం తరువాత గొప్ప ప్రతిఫలాలను పొందుతాడని ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రతి సందర్భంలోనూ మరియు అన్ని సమయాల్లో పేదలకు దానధర్మాలు చేయాలని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించాలని మరియు బట్టలు లేనివారికి దుస్తులు ఇవ్వాలని ప్రోత్సహిస్తుంది, ఇవన్నీ ముస్లిం సమాజం ఐక్యంగా ఉండటానికి మరియు అల్లాహ్ కోరుకున్న విధంగా ఉండటానికి ఆదేశించబడినది. ఈ పాఠంలో మనం జకాత్ యొక్క నియమాలు, దానిని ఎలా చెల్లించాలి మరియు దానికి లోబడి ఉండే సంపద గురించి తెలుసుకుంటాము.

## జకాత్ అంటే ఏమిటి?

జకాత్ అనగా ధనవంతులైన ముస్లిముల సంపద నుండి ఒక నిర్ణీత భాగాన్ని తీసి పేదలకు ఇవ్వడం. ఇది ఇస్లాం యొక్క ఐదు ప్రాథమిక అంశాలలో మూడవది.

**అదనపు పఠనం**

జకాత్ మరియు సమాజంపై దాని ప్రభావం గురించి మాట్లాడే ఈ వీడియోను చూడండి, ఇది ఒసూల్ సెంటర్ రూపొందించినది.

వీడియోను చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

## మనం జకాత్ ఎందుకు ఇస్తాము?

మనం జకాత్ ఇస్తాము, ఎందుకంటే అల్లాహ్ మనపై జకాత్‌ను విధిగావించాడు, మేము ఆయన ఆదేశాలను పాటిస్తాము.

## జకాతులో‌ని విజ్ఞత  మరియు దాని ప్రయోజనాలు:

**మొదటిది:**
డబ్బు పట్ల వ్యామోహం మరియు పిసినారితనం నుండి మనస్సును ఇది శుద్ధి చేస్తుంది.

**రెండవది:**
డబ్బు పెరగడం. జకాత్ ఇవ్వడం వల్ల డబ్బు తరగదు, బదులుగా అది పెరుగుతుంది మరియు అందులో బర్కత్ (శుభం, ఆశీర్వాదం) కలుగుతుంది.

**మూడవది:**
దీనివల్ల నిరుపేదలు మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందుతుంది

## ఏ రకాల సంపదపై జకాత్ తప్పనిసరి?


బంగారం మరియు వెండి


నగదు


పంటలు మరియు పండ్లు


పశువులు

వాణిజ్య వస్తువులు: ఇల్లు లేదా దుకాణం, కారు లేదా జంతువు వంటి వ్యాపారం చేయడం కోసం ఉద్దేశించిన ఏదైనా వస్తువు.


వాణిజ్య వస్తువులు

పశువులు: ఒంటెలు, ఆవులు మరియు గొర్రెలు లేదా మేకలు వగైరా.

## నగదుపై జకాత్ ఎలా చెల్లించాలి ?

నగదుపై జకాత్ తప్పనిసరి అయినపుడు, ఇస్లామీయ సంవత్సరం అనుసారంగా ఒకసారి జకాత్ చెల్లించవలసి ఉంటుంది. జకాత్ మొత్తం రెండున్నర (2.5%) శాతం ఇవ్వవలసి ఉంటుంది, దానిని నిరుపేదలు మరియు నిస్సహాయులకు ఇవ్వవలసి ఉంటుంది.

### అభ్యసనము

క్రింది వాటిని వాటి సంబంధిత గడుల్లో ఉంచండి:

- బంగారం, వెండి
- చేతి గడియారం
- డబ్బు
- ఇంటి ఫర్నిచర్
- కోళ్ళు
- గొర్రెలు
- యాపిల్ తోట

వీటిపై జకాత్ చెల్లించాలి

జకాత్ లేనివి

### చర్చించండి

ధనికులందరూ తమ సంపదపై జకాత్ చెల్లించడం వల్ల కలిగే ప్రభావాలు ఏమిటి?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

# సమీక్షాత్మక ప్రశ్నలు

**1** ఈ వీడియో చూడండి “Why do Muslims pay zakat?” ఆపై జకాత్ యొక్క ఉన్నతమైన లక్ష్యాల గురించి మాట్లాడండి.



**2** ఒక ముస్లిము తన నగదుపై జకాత్ చెల్లించాలి:

- ◯ a) జీవితంలో ఒకసారి
- ◯ b) సంవత్సరంలో ఒకసారి
- ◯ c) నెలలో ఒకసారి

నగదుపై జకాత్ ఇవ్వవలసిన మొత్తం(శాతంలో):

- ◯ a) 25%
- ◯ b) 10%
- ◯ c) 2.5%



## ఎనిమిదవ పాఠం

# ఉపవాసం

### పరిచయం

ఉపవాసం అనేది అల్లాహ్ అన్ని ప్రవక్తల అనుచర సమాజాలపై విధించిన ఆరాధనల్లో ఒకటి. ఇస్లాంలో, ఒక ముస్లిము ఈ విధిని అల్లాహ్‌కు విధేయతతో నెరవేరుస్తాడు. ఈ పాఠంలో మనం ఉపవాసం యొక్క అర్థం, దానిని భంగపరిచే కారణాలు, మరియు దాని ముఖ్యమైన నిబంధనల గురించి తెలుసుకుంటాము.

## ఉపవాసం అంటే ఏమిటి?

ఉపవాసం: ఇది ఒక ఆరాధన, దీనిలో ఒక ముస్లిము తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం వరకు తినడం, త్రాగడం మరియు శృంగారం నుండి దూరంగా ఉండడం అనేది చేస్తాడు.

రమదాన్ నెల ఉపవాసం ఇస్లాం యొక్క ఐదు మూలస్తంభాలలో నాల్గవది.

## మనం ఎందుకు ఉపవాసం ఉంటాము?

ఒక ముస్లిము అల్లాహ్‌కు విధేయత చూపడానికి, ఆయన ఆదేశాలను పాటించడానికి ఉపవాసం ఉంటాడు.

## ఉపవాసం యొక్క కారణాలు మరియు ప్రయోజనాలు:

- ఆరాధనను పెంచడం మరియు పాపాలను తగ్గించడం ద్వారా అల్లాహ్ పట్ల భయభక్తులను సాధించడం.
- పేదలు మరియు అవసరంలో ఉన్నవారు అనుభవించే ఆకలి బాధను అనుభూతి చెందడం.
- తనను తప్పుదారి పట్టించే ప్రలోభాల నుండి తనను తాను విముక్తిచేసుకోవడం, వాటిని అదుపులో ఉంచుకోవడం మరియు అవి మన జీవితాలను శాసించకుండా చూసుకుంటూ, నిగ్రహాన్ని అలవర్చుకోవడం.

అల్లాహ్ ముస్లిములకు మరియు పూర్వపు ఇతర ప్రవక్తల అనుచర సమాజాలకు ఉపవాస ఆరాధనను విధిగా విధించాడు,

తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: ఓ విశ్వసించిన వారలారా! ఉపవాసాలుండటం మీపై విధిగా నిర్ణయించబడింది - మీ పూర్వీకులపై కూడా ఇదే విధంగా ఉపవాసం విధించబడింది. దీనివల్ల మీలో భయభక్తులు పెంపొందే అవకాశం ఉంది. (బఖరా: 183).

## ఉపవాసాన్ని భంగం కలిగించే కారణాలు:

ఉపవాసం ఉన్న వ్యక్తి కొన్ని చర్యలకు దూరంగా ఉండాలి, వాటిని చేస్తే ఉపవాసం భంగమై పోతుంది. అవి:

1. తినడం, త్రాగడం, మరియు ఇంజెక్షన్ ద్వారా పోషకాలను తీసుకోవడం.
2. ఉద్దేశపూర్వకంగా వీర్యాన్ని విడుదల చేయడం, అది సంభోగం ద్వారా అయినా లేదా ఇతరత్రా ద్వారా అయినా. రమదాన్ లో ఉపవాసంలో ఉండి పగటిపూట సంభోగం చేయడం అనేది మహా పాపం.
3. ఉద్దేశపూర్వకంగా వాంతి చేసుకోవడం.

స్త్రీ విషయంలో, ఈ క్రింది సందర్భాలలో కూడా ఆమె ఉపవాసం చెల్లదు:

4. ఋతుస్రావం లేదా ప్రసవ రక్తస్రావం అవుతున్నపుడు.

## పవిత్ర రమదాన్ నెల :

ఇస్లామీయ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన రమదాన్, ఒక పవిత్రమైన నెల. ఈ నెలలోనే అల్లాహ్ తన దైవప్రవక్త ముహమ్మద్ (స) పై ఖుర్ఆన్‌ను అవతరింపజేశాడు. అల్లాహ్ దీని పగటిపూట ఉపవాసాన్ని, రాత్రిపూట నమాజును పాపాలకు క్షమాపణ పొందే మార్గంగా చేశాడు. ఆయన ఈ నెలలో ఒక రాత్రిని వేయి నెలల కంటే శ్రేష్ఠమైనదిగా ప్రత్యేకించాడు, దీనిని "లైలతుల్ ఖద్ర్" (విధి నిర్ణయ రాత్రి) అని అంటారు. ఎవరైతే ఈ రాత్రిని అల్లాహ్ యొక్క స్మరణములతో, నమాజులతో సజీవంగా ఉంచుతారో, వారి గత పాపాలన్నీ క్షమించివేయబడతాయి.



ముస్లిములు రమదాన్ నెలలో తరావీహ్ నమాజులు చేస్తారు, ఇది ఈ నెలతో ముడిపడి ఉన్న ఒక సున్నత్ (దైవప్రవక్త(స) వారి ఆచరణ) ఇది ఇషా నమాజు తరువాత చేయబడుతుంది.

## రమదాన్ లో ఉపవాసం విరమించడానికి ఎవరికి అనుమతి ఉంది?

అల్లాహ్ రమదాన్ మాసపు ఉపవాసం విరమించడానికి కొన్ని రకాల వ్యక్తులకు అనుమతినిచ్చాడు, వారు:

1. ఉపవాసం వల్ల అనారోగ్యానికి గురయ్యే రోగి.
2. ఉపవాసం ఉండలేని వృద్ధులు.
3. ప్రయాణంలో ఉన్న వ్యక్తి.
4. ఋతుస్రావం లేదా ప్రసవ రక్తస్రావం జరుగుతున్న స్త్రీలు.
5. తమకు లేదా తమ పిల్లలకు హాని జరిగే భయం ఉన్న గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు.

### ఉపవాసానికి సంబంధించిన గమనికలు:

- రమదాన్‌లో ఎవరైనా సరైన కారణంతో ఉపవాసం విడిచిపెడితే, వారు విడిచిపెట్టిన ప్రతి రోజుకు రమదాన్ తర్వాత మరొక రోజు ఉపవాసం ఉండాలి.
- ఒక వ్యక్తికి నయం అయ్యే అవకాశం లేని అనారోగ్యం వల్ల ఉపవాసం విరమించాల్సి వస్తే, రమదాన్ ఉపవాసం ఆ వ్యక్తికి మినహాయించబడుతుంది. అయితే, ఉపవాసం విరమించిన ప్రతి ఒక్క రోజుకి బదులుగా ఉపవాసం ఉంటున్న ఒక పేద వ్యక్తికి భోజనం పెట్టాలి.
- ఒకవేళ వృద్ధుడైన ముస్లిం వ్యక్తి తన వయస్సు కారణంగా ఉపవాసం ఉండలేకపోతే, అతను రమదాన్ ఉపవాసాల నుండి మినహాయించబడతాడు. అయితే, అతను తప్పిపోయిన ప్రతి రోజుకి బదులుగా ఉపవాసం ఉంటున్న ఒక పేద వ్యక్తికి భోజనం అందించాలి.



ముస్లిములు మగ్రిబ్ అదాను సమయంలో ఉపవాసాన్ని ముగిస్తారు, చాలా మంది ముస్లిములు తమ తోటివారితో ఇఫ్తార్ భోజనాన్ని పంచుకోవడానికి ఇష్టపడతారు.

# సమీక్షాత్మక ప్రశ్నలు

**1** ఈ వీడియోని చూడటం ద్వారా: Why do Muslims fast Ramadan? (రమదాన్ నెలలో ముస్లిములు ఎందుకు ఉపవాసం ఉంటారు) ఉపవాసం ద్వారా ఒక ముస్లిము పొందే ప్రభావాల గురించి మాట్లాడండి.



**2** అల్లాహ్ కొన్ని రకాల వ్యక్తులకు ఉపవాసం విరమించుకోవడానికి అనుమతినిచ్చాడు, వారిలో కొందరిని పేర్కొని దాని వెనుక ఉన్న కారణాలను వివరించండి.

**3** ఒక ముస్లిము ఉపవాసం ఉన్నప్పుడు వీటికి దూరంగా ఉండాలి:

- a) తినడం మరియు త్రాగడం
- b) శృంగారం
- c) పైన పేర్కొన్నవన్నీ

ఉపవాసాన్ని చెల్లనివిగా చేసే అంశాల సంఖ్య:

- a) 6.
- b) 5.
- c) 4.



# తొమ్మిదవ పాఠం

# హజ్

## పరిచయం

హజ్ అనేది ఇస్లాం యొక్క మూలస్తంభాలలో ఒకటి మరియు ఇది ఒక ముస్లిము అల్లాహ్ కు దగ్గరయ్యే ఉత్తమమైన ఆచరణలలో ఒకటి. దీని ప్రాముఖ్యత గురించి దైవప్రవక్త(స) వారి నుండి అనేక హదీసులు ఉన్నాయి. ఈ పాఠంలో, మనం ఈ గొప్ప ఆచరణ గురించి కొంత సమాచారాన్ని తెలుసుకుంటాము.

## హజ్ అంటే ఏమిటి?

హజ్: ఇది ఒక ఆరాధన, దీని కోసం ఒక స్తోమత ఉన్న ముస్లిము ఇస్లామీయ క్యాలెండర్ చివరి నెల అయిన ధుల్-హిజ్జా నెలలో నిర్దిష్ట ఆరాధనలు చేయడానికి పవిత్ర నగరం మక్కాకు వెళ్తాడు.

హజ్ ఇస్లాం యొక్క ఐదు మూల స్తంభాలలో ఐదవది.

**హిజ్రీ శకం:**

ఇది మక్కా నుండి మదీనాకు దైవప్రవక్త (స) చేసిన పవిత్రమైన వలస(హిజ్రత్)ను సూచిస్తుంది. ఖలీఫా ఉమర్ బిన్ ఖత్తాబ్(ర) వారు దైవప్రవక్త(స)వారు మదీనా నగరానికి వలస వెళ్ళిన సంవత్సరాన్ని ఇస్లామీయ క్యాలెండర్ ప్రారంభంగా ఎంచుకున్నారు. ఇస్లామీయ క్యాలెండర్‌లో పన్నెండు నెలలు ఉంటాయి, ఇది ముహర్రం నెలతో ప్రారంభమై ధుల్-హిజ్జాతో ముగుస్తుంది. ముస్లిములు తారీకులు, సంఘటనలు మరియు సందర్భాలను నమోదు చేయడానికి ఇస్లామీయ క్యాలెండర్‌ను ఉపయోగిస్తారు.

## మనం హజ్ ఎందుకు చేస్తాము?

ఒక ముస్లిము దైవగృహం యొక్క హజ్ చేయమని అల్లాహ్ పిలుపుకు ప్రతిస్పందనగా మక్కాకు హజ్ కోసం మక్కాకు వెళతాడు.

## హజ్'లోని విజ్ఞత మరియు ప్రయోజనాలు:

- గతప్రవక్తలందరూ కాబాకు హజ్ చేసినట్లే, మనం కూడా వారి ఆదర్శాలను అనుసరించి హజ్ యాత్ర చేస్తాము.
- హజ్ యాత్రికుడు, హజ్ లో పూర్తిగా ఆరాధనలో లీనమైపోతాడు, అనేక రోజులు పూర్తిగా ఆరాధనకే అంకితమై ఒక ఆరాధన నుండి మరొక ఆరాధనకు మారుతుంటాడు.
- ఆ పవిత్ర స్థలాలలో ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన ముస్లిములను చూడడం, వారితో పరిచయాలు మరియు బంధాలు ఏర్పరచుకోవడం చేస్తాడు.

### చర్చించండి

హజ్ చేసిఉన్న మీ సహచరులతో చర్చించండి మరియు వారు దానిని చేసినప్పుడు వారి భావాలను తెలుసుకోండి.

## హజ్ ఎవరిపై తప్పనిసరి?

హజ్ జీవితంలో ఒక్కసారైనా దాని స్థోమత కలిగిన ముస్లిం పురుషులు మరియు స్త్రీలపై తప్పనిసరి. శారీరకంగా మరియు ఆర్థికంగా హజ్ చేయగలిగిన ప్రతి ఒక్కరిపై హజ్ తప్పనిసరి.

### హజ్‌కు సంబంధించిన గమనికలు:

- ఒక ముస్లిము సంవత్సరంలోని నిర్దిష్ట సమయంలో, నిర్దిష్ట ప్రదేశమైన (మక్కా)లో మాత్రమే హజ్ చేయగలడు.
- హజ్‌లో అనేక ఆరాధనలు ఉంటాయి, వాటిని ఒక ముస్లిము హజ్‌కు వెళ్లే ముందు నేర్చుకోవాలి.



ప్రతి సంవత్సరం ప్రపంచ నలుమూలల నుండి లక్షలాది మంది ముస్లింలు హజ్ యాత్రకు తరలివస్తారు. వారంతా ఒకే విధమైన దుస్తులు ధరించి, ఐక్యతను ప్రదర్శిస్తారు. ధనిక, పేద అనే భేదం లేకుండా అందరూ సమానంగా ఉంటారు.

# సమీక్షాత్మక ప్రశ్నలు

**1** ఈ వీడియోని చూడటం ద్వారా: (Why Do Muslims Perform Pilgrimage Hajj?), (ముస్లిములు ఎందుకని హజ్ యాత్ర చేస్తారు) హజ్ ఆరాధన మానవ స్వభావంతో ఎలా సరిపోలుతుందో వివరించండి.



**2** హజ్ చేసే నెల:

- a) రమదాన్ నెల
- b) దుల్-హిజ్జా నెల
- c) డిసెంబర్ నెల

ఒక ముస్లిము పై హజ్ తప్పనిసరి:

- a) జీవితంలో ఒకసారి
- b) జీవితంలో రెండుసార్లు
- c) వారు హజ్ చేయగలిగినప్పుడల్లా

# స్వీయ మూల్యాంకనం

| | అభ్యాస లక్ష్యం | మూల్యాంకన స్థాయి | | | |
|---|---|---|---|---|---|
| | | లేదు | బలహీనమైనది | మంచిది | అద్భుతం |
| 1 | మీరు ఇప్పుడు ఆరాధన యొక్క అర్థాన్ని తెలుసుకున్నారా ? | | | | |
| 2 | మీరు ఆరాధన యొక్క షరతులను పేర్కొనగలరా? | | | | |
| 3 | మీరు ఆరాధన రకాలను పేర్కొనగలరా? | | | | |
| 4 | మీరు శుద్ధత అంటే ఏమిటో తెలుసుకున్నారా ? | | | | |
| 5 | శుద్ధత రకాలు ఎన్నో మీకు తెలుసా? | | | | |
| 6 | వుదూ చేసే విధానాన్ని మీరు వివరించగలరా? | | | | |
| 7 | వుదూను భంగపరిచే  కారణాలు మీకు తెలుసా? | | | | |
| 8 | సాక్సులపై మసహ్ యొక్క నిబంధనలు మీకు తెలుసా? | | | | |
| 9 | మీకు గుస్ల్ చేసే విధానం తెలుసా? | | | | |
| 10 | గుస్ల్ చేయవలసిన సందర్భాలు మీకు తెలుసా? | | | | |
| 11 | జనాబా స్థితిలో ఉన్న వ్యక్తికి ఏమి నిషేధించబడిందో మీకు తెలుసా? | | | | |
| 12 | స్త్రీలకు సాధారణంగా ఏఏ రకాల రక్తస్రావం అవుతుందో మీకు తెలుసా? | | | | |
| 13 | స్త్రీ రక్తస్రావం గురించి ముఖ్యమైన నిబంధనలు మీకు తెలుసా? | | | | |
| 14 | మీరు నమాజు యొక్క అర్థాన్ని అవగాహన చేసుకున్నారా? | | | | |
| 15 | మనం ఎందుకు నమాజు చేస్తామో మీకు అర్థమైనదా ? | | | | |
| 16 | నమాజు యొక్క షరతులు మీకు తెలుసా? | | | | |
| 17 | ఐదు నమాజులు మీకు తెలుసా? | | | | |
| 18 | నమాజు చేసే విధానం మీకు తెలుసా? | | | | |

| | అభ్యాస లక్ష్యం | మూల్యాంకన స్థాయి | | | |
|---|---|---|---|---|---|
| | | లేదు | బలహీనమైనది | మంచిది | అద్భుతం |
| 19 | శుక్రవారపు నమాజు యొక్క నిబంధనలు మీకు తెలుసా? | | | | |
| 20 | మీరు జకాత్ యొక్క అర్థాన్ని అవగాహన చేసుకున్నారా? | | | | |
| 21 | మనం ఎందుకు జకాత్ ఇస్తామో మీకు అర్థమైనదా ? | | | | |
| 22 | జకాత్ తప్పనిసరి అయ్యే సంపదలు మీకు తెలుసా? | | | | |
| 23 | జకాత్ యొక్క షరతులు మీకు తెలుసా? | | | | |
| 24 | జకాత్'కు అర్హులైన వ్యక్తుల రకాలు మీకు తెలుసా? | | | | |
| 25 | మీరు ఉపవాసం యొక్క అర్థాన్ని అవగాహన చేసుకున్నారా? | | | | |
| 26 | మనం ఎందుకు ఉపవాసం ఉంటామో మీకు అర్థమైనదా ? | | | | |
| 27 | తప్పనిసరి ఉపవాసం గురించి మీకు తెలుసా? | | | | |
| 28 | ఉపవాసాన్ని చెల్లనివిగా చేసే కారణాలు మీకు తెలుసా? | | | | |
| 29 | రమదాన్ లో ఉపవాసం విరమించుకోవడానికి ఎవరికి అనుమతి ఉందో మీకు తెలుసా? | | | | |
| 30 | మీరు హజ్ యొక్క అర్థాన్ని అవగాహన చేసుకున్నారా? | | | | |
| 31 | మనం ఎందుకు హజ్ చేస్తామో మీకు అర్థమైనదా ? | | | | |
| 32 | హజ్ ఎవరిపై తప్పనిసరి అవుతుందో మీకు తెలుసా? | | | | |
| 33 | మీరు సరైన పద్ధతిలో వుదూ చేయగలరా? | | | | |
| 34 | మీరు సరైన పద్ధతిలో గుస్ల్ చేయగలరా? | | | | |
| 35 | మీరు సరైన విధంగా నమాజు చేయగలరా? | | | | |
| 36 | మీరు ఇస్లాం ధర్మం యొక్క సౌలభ్యం మరియు సహనశీలతను అనుభూతి చెందారా? | | | | |



## నాల్గవ విభాగం

# ఇస్లామీయ నియమనిబంధనలు







# విభాగంలోని పాఠాలు

1. దుస్తులు
2. ఆహారం మరియు పానీయాలు
3. ఆర్థిక లావాదేవీలు
4. ఉత్తమ నడవడిక







## మొదటి పాఠం

# దుస్తులు

### పరిచయం

మనిషి ధరించే దుస్తులు అల్లాహ్ యొక్క అనుగ్రహాలలో ఒకటి. తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "ఓ ఆదం సంతతి వారలారా! మేము మీ కోసం దుస్తుల్ని దించాము. అవి మీ మర్మస్థానాలను కప్పి ఉంచటమేగాకుండా, మీ శరీరానికి శోభాయమానంగా కూడా ఉంటాయి, అయితే భయభక్తులతో కూడుకున్న దుస్తులు ఇంతకన్నా మంచివి. ఇవి వీళ్లు జ్ఞాపకముంచు కునేందుకుగాను అల్లాహ్ (చేసిన) సూచనలలోనివి". (ఆరాఫ్: 26). ఈ పాఠంలో మనం దుస్తులకు సంబంధించిన కొన్ని నిబంధనల గురించి తెలుసుకుంటాము.

### దుస్తుల గురించిన ప్రాథమిక నియమం:

దుస్తుల విషయంలోని ప్రాథమిక, మౌలిక నియమం 'అనుమతి'. ఖుర్ఆన్ లేదా దైవప్రవక్త (స) సున్నత్‌లో నిషేధించబడని ఏ దుస్తులనైనా సరే ధరించడం అనుమతించబడినది.

వ్యవహారాలలో ఒక భాగమైన వస్త్రధారణ విషయంలోనూ ప్రాథమిక, మౌలిక నియమం అనుమతే. స్పష్టమైన ఆధారం, అంటే ఖుర్ఆన్ లేదా దైవప్రవక్త (స) వారి సున్నత్ ఆధారంగా నిషేధించబడనంత వరకూ ఏ దుస్తులూ నిషేధించబడవు. ఇక్కడ ప్రస్తావించబడిన నిషిద్ధ దుస్తులు మాత్రం, ఖుర్ఆన్ లేదా దైవప్రవక్త (స) వారి సున్నత్ ఆధారంగా నిషేధించబడినవే.

### చర్చించండి

దుస్తుల ద్వారా ఏ అవసరాలు తీరుతాయి?

........................................

........................................

........................................

........................................

పురుషుని విషయంలో, అతని నాభి నుండి మోకాళ్ల వరకు గల భాగం గోప్య భాగం. ఆ భాగం కనబడకూడదు. స్త్రీ విషయంలో, ఆమె మొత్తం శరీరం అపరిచిత పురుషుల ముందు కనబడకూడదు. అయితే, ఆమె తన తండ్రి, కొడుకు, సోదరుడు వంటి మహ్రమ్(వివాహం చేసుకోవడం శాశ్వతంగా నిషేధించబడిన బంధాలు)ల ముందు, లేదా ఇతర స్త్రీల ముందు ఆమె చేతులు, మెడ, జుట్టు మొదలైన వాటిని అసభ్యంగా లేదా అతిగా కాకుండా బహిర్గతం చేయవచ్చు.

## నిషిద్ధ దుస్తులు:

అల్లాహ్ కొన్ని రకాల దుస్తులను నిషేధించాడు, వాటిలో:

- గోప్యఅంగాలను/మర్మాంగాలను కప్పకుండా బహిర్గతం చేసే దుస్తులు.
- స్త్రీ పురుష లింగ భేదం తెలియకుండా చేసే దుస్తులు; ఉదాహరణకు పురుషులు స్త్రీల దుస్తులు ధరించడం లేదా స్త్రీలు పురుషుల దుస్తులు ధరించడం.
- గర్వం మరియు అహంకారాన్ని ప్రదర్శించే దుస్తులు.
- దుబారా మరియు డబ్బు వృధా చేసే దుస్తులు.
- పురుషులు పట్టు వస్త్రాలు ధరించడం, బంగారంతో అలంకరించుకోవడం నిషిద్ధం.
- అవిశ్వాసుల ప్రత్యేక దుస్తులను పోలి ఉండే దుస్తులు ధరించడం నిషిద్ధం, ఉదాహరణకు పూజారులు మరియు సన్యాసుల దుస్తులు.




దైవప్రవక్త(స) వారు పురుషులు స్త్రీలను, స్త్రీలు పురుషులను అనుకరించడాన్ని, పోలి ఉండదాన్ని నిషేధించారు. దీనిలో వస్త్రధారణ, మాటతీరు అన్నీ వస్తాయి. ఇలా పురుషులు స్త్రీలను లేదా స్త్రీలు పురుషులను అనుకరించడం అనేది మహా పాపంగా పరిగణించబడుతుంది. దీనికి అల్లాహ్ శిక్ష విధిస్తాడు. ఇస్లాం పురుషుడి స్వభావం, అతని రూపం స్త్రీకి భిన్నంగా ఉండాలని కోరుకుంటుంది. అలాగే స్త్రీ విషయంలో కూడా. ఇలా ఉండడం సహజ నైజానికి, సహజ ప్రవృత్తికి నిదర్శనం.

## అభ్యసనము

పురుషులకు మాత్రమే నిషేధించబడిన దుస్తులు మరియు పురుషులు మరియు స్త్రీలకు నిషేధించబడిన దుస్తులను గుర్తించండి:

- గోప్యంగా ఉండవలసిన అవయవాలను బహిర్గతం చేసి, వాటిని కప్పి ఉంచనివి
- వ్యతిరేక లింగాన్ని (ఆపోజిట్ సెక్స్) అనుకరించేవి
- దుబారా మరియు వృధా ఖర్చుతో కూడినవి
- గర్వం మరియు అహంకారాన్ని ప్రదర్శించేవి
- పట్టు మరియు బంగారంతో చేసిన దుస్తులు
- అవిశ్వాసుల దుస్తుల అనుకరణ కలవి





## చర్చించండి

ఒక స్త్రీ లేదా పురుషుడు ధరించడానికి తగిన దుస్తులను నిర్ణయించే విషయంలో ఫ్యాషన్ ట్రెండ్స్, ఆచారాలు, సంప్రదాయాలు లేదా నియమాలను మనం ఆధారంగా తీసుకోవచ్చా?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## సమీక్షాత్మక ప్రశ్నలు

**1** నిషేధించబడిన దుస్తుల గురించి ఆలోచించండి మరియు వాటిని నిషేధించడానికి గల కారణాలను విశ్లేషించి చెప్పండి.

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

**2** సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

- బంగారం ధరించడం నిషేధించబడినది:
  - ◯ a) పురుషులకు
  - ◯ b) స్త్రీలకు
  - ◯ c) పిల్లలకు

- పురుషులకు నిషేధించబడినది:
  - ◯ a) ఉన్ని ధరించడం
  - ◯ b) పట్టు ధరించడం
  - ◯ c) పైన పేర్కొన్నవన్నీ



## రెండవ పాఠం

# ఆహారం మరియు పానీయాలు

### పరిచయం

ఒక ముస్లిము తాను తీసుకునే ఆహారం మరియు పానీయాలను అల్లాహ్ అనుగ్రహించిన గొప్ప వరాలుగా భావిస్తాడు. వాటి గురించి కృతజ్ఞతలు చెల్లించడం అతని విధి. వాటిని వినియోగించుకుంటూ తన ఆరాధనలను మరింత ఉన్నతంగా చేయగలడు, ఈ పాఠంలో, ఆహారం, పానీయాల విషయంలో ఇస్లాం ఏం బోధిస్తుందో, అంతేకాకుండా, ముస్లిములు తినకూడని ఆహారాల గురించి కూడా తెలుసుకుంటాం.

## ఆహారం, పానీయాల విషయంలో ప్రాథమిక, మూల నియమం:

ఆహార పానీయాలన్నీ సహజంగానే అనుమతించబడ్డవే (హలాల్). ఖుర్ఆన్ లేదా ప్రవక్త (స) వారి బోధనల(హదీసుల) ద్వారా నిషేధించబడినవే తప్ప మరేవీ నిషిద్ధం(హరామ్) కావు. తన దివ్యవచనములో అల్లాహ్ సెలవిస్తున్నాడు: "ప్రజలారా! భూమిలోని ధర్మసమ్మతమైన(హలాల్), పవిత్రమైన వాటన్నింటినీ తినండి". (బఖరా: 168).

## నిషేడించబడిన (హరాం) ఆహారాలు, పానీయాలు:

కొన్ని రకాల ఆహారాలు, పానీయాలను అల్లాహ్ నిషేధించాడు, అవి:

- మద్యం, ఇది బుద్ధిని హరిస్తుంది. బుద్ధిని కాపాడుకోవడం ఇస్లాం యొక్క ముఖ్య లక్ష్యాలు, ఉద్దేశాలలో ఒకటి.
- మాదక ద్రవ్యాలు, ఇవి బుద్ధిని, శరీరాన్ని నాశనం చేస్తాయి.
- సరైన పద్ధతిలో జబహ్ చేయకుండా మరణించిన జంతువులు లేదా జబహ్ చేసేటప్పుడు అల్లాహ్ నామస్మరణ చేయని జంతువులు.
- పంది మాంసం, ఇది అశుద్ధమైనది, తినడం నిషిద్ధం.
- మాంసాహార జంతువులు; సింహాలు, పులులు, గద్దలు, డేగలు వంటివి.
- విగ్రహాలు వంటి అసత్య దేవుళ్ళకు అర్పణంగా వధించబడిన, బలి ఇవ్వబడిన జంతువులు.

షరియా యొక్క లక్ష్యాలు:
ఇది ఇస్లామీయ శాస్త్రాలలో ఒకటి, దీని నుండి షరియా యొక్క నియమాలు మరియు కారణాలు తెలుసుకోవచ్చు, ఉదాహరణకు: అల్లాహ్ ఈ నియమాలను ఎందుకు విధిగావించాడు? ఈ నియమం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? వగైరా.

## ఇస్లామీయ జబహ్ యొక్క షరతులు ఏమిటి?

ఇస్లామీయ జబహ్ అనేది క్రింది షరతులకు అనుగుణంగా జబహ్ లేదా నహర్(ఒంటెను జబహ్ చేసే విధానం) చేయడం:

1. జబహ్ చేసే వ్యక్తి ముస్లిము లేదా యూదుడు లేదా క్రైస్తవుడు అయి ఉండి, జబహ్ విధానాన్ని సరిగ్గా అర్థం చేసుకుని ఉండాలి.
2. జబహ్ చేసే సాధనం జబహ్ కు అనువైనదిగా ఉండాలి మరియు రక్తాన్ని ప్రవహింపజేయాలి మరియు దాని పదునుతో కోయగలగాలి. జంతువును దాని తలపై కొట్టడం ద్వారా లేదా విద్యుత్ షాక్ వంటి విధానం ద్వారా చంపే సాధనాలను ఉపయోగించడం నిషేధించబడినది.
3. జబహ్ చేసే వ్యక్తి జబహ్ కోసం తన చేతిని కదిలించేటప్పుడు అల్లాహ్ పేరును ఉచ్చరించాలి, అనగా “బిస్మిల్లాహ్” అని చెప్పాలి.
4. జబహ్ లో కోయవలసిన భాగాలను కోయాలి, అవి: అన్నవాహిక, వాయునాళం మరియు మెడలోని రెండు పెద్ద సిరలు, లేదా ఈ నాలుగు భాగాలలో మూడును కోయగలగాలి.

## సముద్ర జంతువులను తినడం యొక్క నియమం ఏమిటి?

నీటిలో మాత్రమే జీవించే జలచరాలు, చేపలు, రొయ్యలు మొదలైన వాటిని చనిపోయినా కూడా తినవచ్చు. అవి సముద్రాలు, నదులు లేదా సరస్సులలో నివసించినా పర్వాలేదు.



అడవి జంతువులను వేటాడి తినవచ్చు, వాటిని వేటాడేటప్పుడు అల్లాహ్ పేరును ఉచ్చరించాలి మరియు అవి సజీవంగా దొరికితే వాటిని జబహ్ చేయాలి.

## రెస్టారెంట్లు మరియు దుకాణాలలో మాంసం సంబంధించిన నిబంధనలు:

1. ముస్లిం కాని వ్యక్తి లేదా గ్రంథవాసులు(అహ్లె కితాబ్/క్రైస్తవులు, యూదులు) కాని వారు (ఉదా: బౌద్ధులు, బహుదైవారాధకులు, నాస్తికులు) జంతువును జబహ్ చేసినట్లయితే, ఆ మాంసం తినడం నిషిద్ధం (హరామ్). అలాగే, ముస్లింలు కాని వారు లేదా క్రైస్తవులు, యూదులు కాని వారు ఎక్కువగా నివసించే దేశాల్లోని రెస్టారెంట్లు, దుకాణాల్లో లభించే మాంసం కూడా ఈ కోవలోకే చెందుతుంది.

2. ముస్లిం లేదా గ్రంథవాసుడు (క్రైస్తవుడు/యూదుడు) షరియా విధానంతో జంతువును జబహ్ చేస్తే, దాని మాంసం తినడం ఖుర్ఆన్ ప్రకారం అనుమతించబడినది (హలాల్).

3. ముస్లిములు లేదా గ్రంథవాసులు ధర్మ విరుద్ధంగా జబహ్ చేసిన జంతువులు - విద్యుత్ షాక్, నీళ్ళలో ముంచి చంపడం వంటి పద్ధతులు - నిషిద్ధం (హరామ్).

4. గ్రంథవాసులు జబహ్ చేసిన జంతువులు మరియు వారి రెస్టారెంట్లు, దుకాణాలలో లభించే మాంసం సాధారణంగా అనుమతించబడినదే (హలాల్). కానీ తినే ముందు బిస్మిల్లా చెప్పడం ముఖ్యం. అయితే, ఒక ముస్లిము సాధ్యమైనంత వరకు హలాల్ అని ఖచ్చితంగా తెలిసిన మాంసమే తినడం ఉత్తమం.

### చర్చించండి

మీ దేశంలో అనుమతించబడిన ఆహారాలను పొందడంలో మీకు సహాయపడే కొన్ని వెబ్‌సైట్‌లను మీ సహచరులతో చర్చించండి.

........................................................................

........................................................................

........................................................................

........................................................................



దుకాణాలు మరియు రెస్టారెంట్లలో అమ్మే జంతువుల నిబంధనలు వాటిని జబహ్ చేసిన వ్యక్తి ధర్మం ఆధారంగా మారుతూ ఉంటాయి.

# సమీక్షాత్మక ప్రశ్నలు

**1** నిషేధించబడిన ఆహారాలు మరియు పానీయాల గురించి విశ్లేషించి, వాటిని నిషేధించడానికి గల కారణాల గురించి ఆలోచన చేయండి.

**2** యూదుడు లేదా క్రైస్తవుడు జంతువును జబహ్ చేస్తే, వారు దానిపై అల్లాహ్ పేరును ప్రస్తావించకపోయినా కూడా దానిని తినవచ్చు.

- ○ సరైనది
- ○ తప్పు

విద్యుత్ ఘాతం (కరెంట్ షాక్) ద్వారా చనిపోయిన జంతువును తినడం అనుమతించబడదు.

- ○ సరైనది
- ○ తప్పు



## మూడవ పాఠం

# ఆర్థిక లావాదేవీలు

### పరిచయం

ఇస్లాం ధర్మం యొక్క గొప్పతనం ఏమిటంటే, అది మానవ జీవితంలోని అన్ని కోణాలనూ తాకుతుంది. అందులో భాగంగా ప్రజలు ఒకరితో ఒకరు ఎలా వ్యవహరించాలో, వారి హక్కులను ఎలా కాపాడుకోవాలో, ఎవరిపైనా అన్యాయం జరగకుండా ఎలా చూసుకోవాలో కూడా ఇస్లాం శ్రద్ధ వహిస్తుంది. ఈ శ్రద్ధలో భాగంగా ప్రజల మధ్య ఆర్థిక లావాదేవీలను నియంత్రించే నియమాలు, నిబంధనలు రూపొందించబడ్డాయి. ఈ పాఠంలో, మనం ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొన్ని నిబంధనలను, మరియు కొన్ని లావాదేవీలు ఎందుకు నిషేధించబడ్డాయో తెలుసుకుంటాం.

## ఆర్థిక లావాదేవీలు అంటే ఏమిటి?

ఆర్థిక లావాదేవీలు: అనగా డబ్బు మార్పిడి జరిగే లావాదేవీలు, అది మరొక డబ్బుతో (కొనుగోలు వంటివి), సేవతో (అద్దె వంటివి) లేదా ప్రతిఫలం లేకుండా (బహుమతి వంటివి) అయినా సరే.

## ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ప్రాథమిక నియమం :

ఆర్థిక లావాదేవీలలో ప్రాథమిక మరియు మూల నియమం అన్నీ అనుమతించబడినవే (హలాల్). ఖుర్ఆన్ లేదా దైవప్రవక్త (స) వారి సున్నత్ లో నిషేధించబడినవి తప్ప మరే ఇతర లావాదేవీలు నిషేధించబడలేదు.

> ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మూల/ప్రాథమిక సూత్రం ఏమిటంటే, అవన్నీ సాధారణంగా అనుమతించబడినవే (హలాల్). ఖురాన్ లేదా ప్రవక్త (స) వారి సున్నత్ లో నిషేధించబడినవి తప్ప మరే ఇతర లావాదేవీలు నిషేధించబడలేదు. అయితే ఇది ఆరాధనల విషయంలో వర్తించదు. ఆరాధనలలోని ప్రాథమిక, మూల నియమం 'నిషేధం'. ఖురాన్ లేదా ప్రవక్త (స)వారి సున్నత్ లో అనుమతించబడిన ఆరాధనలకే అనుమతి ఉంటుంది. ఆరాధనలు అనేవి దైవ నిర్దేశితమైనవి, కాబట్టి ఆరాధనలు చేయడానికి ప్రత్యేకమైన ఆధారం ఉండాలి.

## నిషేధించబడిన ఆర్థిక లావాదేవీలు:

అల్లాహ్ కొన్ని ఆర్థిక లావాదేవీలను నిషేధించాడు, వాటిలో:

- మోసం లేదా బలవంతం వంటి అన్యాయమైన మార్గాల ద్వారా జనుల డబ్బును తీసుకోవడం.
- లావాదేవీలో పాల్గొనేవారిలో ఒకరిని వారు చేయకూడదనుకున్న లావాదేవీని చేయమని బలవంతం చేయడం.
- మనిషి ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలైన మద్యం, మాదకద్రవ్యాలు, పొగాకు మొదలైన వాటితో వ్యాపారం చేయడం.
- వడ్డీ, ఇది అప్పుగా ఇచ్చిన డబ్బుపై అదనపు శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలనే షరతుతో డబ్బును అప్పుగా ఇవ్వడం; ఉదాహరణకు 5% అదనంగా ఇవ్వడం వగైరా.
- లోపల ఏముందో తెలియని పెట్టెను అమ్మడం వంటి తెలియని వస్తువులను అమ్మడం.
- జూదం మరియు బెట్టింగ్‌లు, ఇందులో విజేత ఓడిపోయిన వ్యక్తి డబ్బును అక్రమంగా తీసుకుంటాడు.

## ఆర్థిక లావాదేవీ నిషేదానికి గల కారణాలు:

ఆర్థిక లావాదేవీ నిషేదానికి గల ప్రధాన కారణాలు:




### చర్చించండి

ఒక ముస్లిము తన జీవితంలోని అనేక ఆర్థిక లావాదేవీలలో పాల్గొనేటప్పుడు, వాటిలో ఏది అనుమతించబడినది మరియు ఏది నిషేధించబడినదో ఎలా తెలుసుకోగలడు?

## అభ్యసనము

క్రింది వాటిని వాటి సంబంధిత గడుల్లో ఉంచండి:

- మద్యం అమ్మకం
- లంచం
- ఆన్‌లైన్‌లో దుస్తులు కొనుగోలు చేయడం
- హానికరమైన పదార్థాలతో వ్యాపారం చేయడం
- 10% శాతం అదనంగా తిరిగి చెల్లించాలనే షరతుతో ఒక వ్యక్తికి డబ్బును అప్పుగా ఇవ్వడం
- త్రాగునీటిని అమ్మడం
- పోటీలో పాల్గొనేవారందరూ డబ్బు చెల్లించడం మరియు విజేత ఆ డబ్బులను తీసుకోవడం వంటి పోటీలు.

అనుమతించబడిన ఆర్థిక లావాదేవీ:

నిషేధించబడిన ఆర్థిక లావాదేవీ:



వడ్డీ (రిబా) అనేది ఇస్లాం నిషేధించిన అత్యంత తీవ్రమైన ఆర్థిక లావాదేవీలలో ఒకటి, ఎందుకంటే ఇది హానికరమైనది, ఇది తీవ్రమైన పాపాలలో ఒకటిగా పరిగణించబడుతుంది, దీనిలో పాల్గొనే వారిని తీవ్రంగా శిక్షిస్తానని అల్లాహ్ హెచ్చరించాడు.

## సమీక్షాత్మక ప్రశ్నలు

**1** నిషేధించబడిన ఆర్థిక లావాదేవీల గురించి లోతుగా ఆలోచించండి. అలాగే వాటిని ఎందుకు నిషేధించారు అనే దాని వెనుక ఉన్న వివేకాన్ని కూడా పరిశీలించండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

**2** ఇరు పక్షాలు అంగీకరిస్తే జూదం అనుమతించబడుతుంది

◯ సరైనది ◯ తప్పు

అవసరమైతే వడ్డీతో అప్పు తీసుకోవచ్చు.

◯ సరైనది ◯ తప్పు



## నాలుగవ పాఠం

# ఉత్తమ నడవడిక

### పరిచయం

ఇస్లాం ధర్మం దాని అనుచరులను ఉన్నతమైన నైతిక ప్రవర్తన కలిగి ఉండాలని ప్రోత్సహిస్తుంది. ప్రవక్త ముహమ్మద్ (స) తన ప్రవచనాల(హదీథ్)లో నైతికత యొక్క ప్రాముఖ్యతను పదే పదే నొక్కి చెప్పారు. అనేక రకాల ఇస్లామీయ ఆచారాలను ప్రవక్త (స) వారు మంచి నడవడికతో ముడిపెట్టారు. సదాచార సంపన్నుడైన ముస్లిం ఈ లోకంలోనూ, పరలోకంలోనూ గొప్ప ప్రతిఫలాలను పొందుతాడు. ఈ పాఠంలో, మనం ఇస్లాంలో నైతిక నడవడిక యొక్క ప్రాముఖ్యతను మరియు దాని కొన్ని ప్రయోజనాలను అర్థం చేసుకుంటాము.

### ఇస్లాంలో నైతిక నడవడిక:

- ఇస్లాంలో మంచి నడవడికకు గొప్ప ప్రాముఖ్యత ఉంది. ఇది ఇస్లామీయ ధర్మశాస్త్రం(షరీయ) యొక్క ముఖ్యమైన లక్ష్యాలలో ఒకటి మరియు దైవప్రవక్త (స) వారి సందేశ లక్ష్యాలలో ఒకటి.
- నైతికత అనేది విశ్వాసం(ఈమాన్)తో దగ్గరి సంబంధం కలిగి ఉంటుంది, కాబట్టి విశ్వాసులలో అత్యంత పరిపూర్ణ విశ్వాసం కలిగిన వారు ఉత్తమ నడవడిక కలిగిన వారు అయి ఉంటారు.
- నమాజు మరియు ఉపవాసం వంటి వాటికి ప్రతిఫలం పొందినట్లుగానే ఒక ముస్లిము తన మంచి నడవడికకు కూడా ప్రతిఫలం పొందుతాడు.

### చర్చించండి

ఒక ముస్లిము తన తోటివారితో ఎలా వ్యవహరించాలి? ఇస్లాం పట్ల ఇతరుల దృక్పథాన్ని వారి నడవడిక ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## మంచి నడవడిక యొక్క ప్రాముఖ్యత:

- అల్లాహ్ పట్ల భయభక్తులు మరియు ఉత్తమ నడవడిక అనేవి స్వర్గానికి తీసుకెళ్లే అత్యంత ముఖ్యమైన విషయాలు అని దైవప్రవక్త (స)వారు తెలియజేశారు.
- పునరుర్థాన రోజున ఒక వ్యక్తి యొక్క మంచి ఆచరణలు త్రాసులో ఉంచబడినపుడు అత్యంత బరువైన విషయం ఉత్తమ నడవడిక అని కూడా దైవప్రవక్త (స)వారు తెలియజేశారు.
- పునరుర్థాన రోజున వారికి(స) దగ్గరగా ఉండే విశ్వాసులు ఉత్తమ నడవడిక కలిగిన వారని కూడా దైవప్రవక్త (స) తెలియజేశారు.

మనిషికి సంబంధించిన త్రాసు: పునరుర్థాన రోజున ఒక వ్యక్తి యొక్క మంచి మరియు చెడు ఆచరణలు ప్రత్యేకమైన త్రాసులో తూకం వేయబడతాయి. ఈ త్రాసు యొక్క రూపం లేదా పరిమాణం ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. ఎవరి మంచి ఆచరణల వైపు త్రాసు భారీగా ఉంటుందో వారు స్వర్గానికి వెళతారు, మరియు ఎవరి చెడు ఆచరణల వైపు త్రాసు భారీగా ఉంటుందో వారు నరకానికి వెళతారు.

### అభ్యసనము

క్రింది వాటిని వాటి సంబంధిత గడుల్లో ఉంచండి:

- వినయం, వినమ్రత
- ముఖంలో చిరునవ్వు
- దారి నుండి హానికర వస్తువును తొలగించడం
- నిజాయితీ
- ఆశ
- ఇతరులకు సహాయం చేయడం
- మంచి పనుల్లో సహకరించడం

మంచి నడవడికలలో:

మనసుతో చేసే ఆరాధనలు:

## ఇస్లాంలో నైతిక ప్రవర్తన, ఉత్తమ నడవడిక యొక్క రంగాలు:

ఇస్లాంలో ఉత్తమ నడవడిక అనేది ఏ ఒక్క రంగానికే పరిమితం కాదు, దీనికి అనేక క్షేత్రాలు ఉన్నాయి, అవి:

- అల్లాహ్ పట్ల నైతిక ప్రవర్తన; అల్లాహ్ పట్ల భయభక్తులు మరియు ఆయన పట్ల సద్సంకల్పం కలిగి ఉండడం వంటివి.
- దైవప్రవక్త (స) పట్ల నైతిక ప్రవర్తన; వారి(స) పట్ల ప్రేమ, గౌరవం మరియు వారి(స) గురించి మాట్లాడేటప్పుడు మర్యాదగా ఉండటం, మరియు వారి(స) పేరు ప్రస్తావించినప్పుడు వారి(స)కి దీవెనలు(దరూద్) కలగాలని అల్లాహ్ ను వేడుకోవడం.
- ధార్మిక నియమావళి(షరియా)పట్ల నైతిక ప్రవర్తన; షరియా యొక్క నిబంధనలకు లొంగిఉండడం మరియు వాటిని గౌరవించడం వంటివి.
- స్వయం స్వీయ స్వీయ స్వీయ స్వీయ స్వీయ స్వీయ స్వీయ స్వీయ స్వీయ పట్ల నైతికత; విధేయత వైపు తనను తాను మృదువుగా నడిపించడం మరియు సోమరితనం నుండి దూరంగా ఉండటంలో దృఢంగా ఉండటం వంటివి.
- ఇతరుల పట్ల నైతికత; నిజాయితీ మరియు విశ్వసనీయత వంటివి.
- జంతువుల పట్ల నైతికత; వాటిని జాగ్రత్తగా చూసుకోవడం మరియు వాటిని కొట్టడం లేదా హింసించడం జరగకూడదు.
- పర్యావరణం పట్ల నైతికత; దానిని నాశనం అవడం నుండి కాపాడుకోవడం, చెట్లను నాటడం మరియు దాని వనరులను వృధా చేయకపోవడం వంటివి.

**అదనపు పఠనం**

ఇస్లాం యొక్క నైతిక నడవడికలు, విలువలు, వాటి గొప్పతనం, మరియు మానవాళిపై దాని ప్రభావం గురించి మరింత తెలుసుకోవడానికి, "ఇస్లాం శాంతి మతం" అనే పుస్తకాన్ని చదవండి. ఈ పుస్తకం ఒసూల్ స్టోర్‌లో అనేక అంతర్జాతీయ భాషల్లో అందుబాటులో ఉన్నది.

పుస్తకాన్ని డౌన్‌లోడ్ చేయడానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి



ఇస్లాంలో నైతికత అనేది మనుషులతో వ్యవహరించడానికి మాత్రమే పరిమితం కాదు, జంతువులు మరియు పర్యావరణంతో వ్యవహరించడం వరకు విస్తరించి ఉంటుంది.

# సమీక్షాత్మక ప్రశ్నలు

**1** "The Beauties of Islam" (ఇస్లాం యొక్క సుందర గుణాలు) అనే వీడియోను చూడటం ద్వారా, మానవుల ఆధ్యాత్మిక మరియు నైతిక ప్రవర్తన యొక్క అవసరాలను ఇస్లాం ఎంతవరకు తీరుస్తుందో వివరించండి.

వీడియోను చూడటానికి బార్‌కోడ్‌ను స్కాన్ చేయండి

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

**2** ఉత్తమ నడవడిక యొక్క ప్రాముఖ్యతను సూచించే దైవప్రవక్త (స) హదీసును పేర్కొనండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

**3** ఇస్లాంలో నైతికనడవడిక అనేది కేవలం మనుషులతో వ్యవహరించడానికి మాత్రమే పరిమితం.

◯ సరైనది ◯ తప్పు

# స్వీయ మూల్యాంకనం

| | అభ్యాస లక్ష్యం | మూల్యాంకన స్థాయి | | | |
|---|---|---|---|---|---|
| | | లేదు | బలహీనమైనది | మంచిది | అద్భుతం |
| 1 | మీరు దుస్తులు ధరించడం యొక్క ప్రాథమిక సూత్రాన్ని వివరించగలరా? | | | | |
| 2 | నిషేధించబడిన దుస్తుల గురించి తెలుసుకున్నారా? | | | | |
| 3 | ఆహారాలు మరియు పానీయాలకు సంబంధించిన ప్రాథమిక సూత్రం ఏమిటో మీకు తెలుసా? | | | | |
| 4 | నిషేధించబడిన ఆహారాల గురించి మీరు తెలుసుకున్నారా? | | | | |
| 5 | నిషేధించబడిన పానీయాల గురించి మీరు తెలుసుకున్నారా? | | | | |
| 6 | ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ప్రాథమిక సూత్రం ఏమిటో మీరు నేర్చుకున్నారా? | | | | |
| 7 | నిషేధించబడిన ఆర్థిక లావాదేవీల గురించి మీరు తెలుసుకున్నారా? | | | | |
| 8 | మీరు ఇస్లాం ధర్మం యొక్క సులభత్వం మరియు సహనశీలతను అనుభూతి చెందుతున్నారా? | | | | |

# ముగింపు

చివరగా, కొత్తగా ఇస్లాం స్వీకరించిన వ్యక్తికి ఈ క్రింది సూచనలు చేస్తున్నాము:

- తన ధర్మం గురించి అవసరమైన విషయాలను నేర్చుకోవడంపై శ్రద్ధ వహించాలి. ఈ విషయంలో పండితులు, ధర్మప్రచారకులు, పుస్తకాలు, సూచనలు లేదా ఆడియో, వీడియోల వంటి విశ్వసనీయమైన, నమ్మదగిన వనరులను సంప్రదించాలి.
- నేర్చుకున్న దాని ప్రకారం ఆచరించాలి. ఒక ముస్లిము తాను నేర్చుకున్న ఉపయోగకరమైన జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలి.
- జ్ఞానం మరియు ఆచరణలో క్రమంగా అభివృద్ధి చెందాలి. జ్ఞానాన్ని అర్జించడం, మంచి నడవడికను అలవరచుకోవడం మరియు ఆరాధనలను నిర్వర్తించడం వంటివి ఒక వ్యక్తి ఒక్కసారిగా సాధించలేడు. వాటిని ఒక్కొక్కటిగా నేర్చుకుంటూ, ఆచరిస్తూ ముందుకు సాగాలి.
- విశ్వాసాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేసే అన్ని విషయాలకు దూరంగా ఉండాలి, అవి సందేహాలు లేదా మనోవాంఛలు అయినా సరే.
- అల్లాహ్ నుండి సరైన మార్గనిర్దేశం కోసం నిరంతరం వేడుకోవాలి మరియు సత్యాన్ని అసత్యం నుండి వేరు చేయగలగాలి.
- ఇస్లామీయ నిబంధనలు ఒకరి సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి, కాబట్టి ఒక ముస్లిము తన శక్తి మేరకు వాటిని పాటించాలి, తనకు అసాధ్యమైన వాటిని చేయడానికి తనను తాను బలవంతం చేసుకోకూడదు.
- తన విశ్వాసాన్ని మరియు సత్ప్రవర్తనను పెంచే సత్ప్రవర్తన గల ముస్లింలతో కలిసి ఉండాలి మరియు మనోవాంఛలు మరియు సందేహాలతో నిండిఉన్న వారితో సహవాసం చేయకుండా ఉండాలి.

# చివరి పరీక్ష

పేరు:

అత్యుత్తమ స్థాయి (గ్రేడ్): /40 మార్కులు

a. కింది వాటి నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి: 15 మార్కులు

**1** అల్లాహ్ మానవునిలో దేని యొక్క పోలికను ఉంచాడు?

- ○ దైవదూతలు
- ○ షైతానులు
- ○ జంతువులు
- ○ పైన పేర్కొన్నవన్నీ

**2** మానవుడు సృష్టించబడిన పదార్థం యొక్క మూలం:

- ○ నీరు
- ○ మట్టి
- ○ అగ్ని
- ○ రాయి

**3** ఇస్లాం ప్రకారం, మానవజాతి అనేది దాని ఈ తండ్రి యొక్క వంశం నుండి వచ్చినది:

- ○ ఇబ్రాహీం(అ)
- ○ ఈసా(అ)
- ○ ఆదం(అ)
- ○ ముహమ్మద్(స)

**4** ఒక వ్యక్తి మరణించినప్పుడు, ఈ దశకు వెళతాడు:

- ○ ఆచరణ మరియు పరీక్ష
- ○ ప్రతిఫలం మరియు తీర్పు
- ○ శూన్యత మరియు వినాశనం
- ○ పైన పేర్కొన్నవన్నీ

**5** ముహమ్మద్(స)వారిని ప్రవక్తగా పంపిన తర్వాత, అల్లాహ్ ఒకే ఒక ధర్మాన్ని మాత్రమే స్వీకరిస్తాడు, అదే:

- ○ యూద ధర్మం
- ○ క్రైస్తవ ధర్మం
- ○ ఇస్లాం ధర్మం
- ○ హిందూ ధర్మం

**6** ఇస్లాం యొక్క మూలస్తంభాల సంఖ్య:

- ○ 3
- ○ 4
- ○ 5
- ○ 6

**7** ఖుర్ఆన్ లో అల్లాహ్ తాను కోరుకుంటే అన్ని పాపాలను క్షమించగలనని చెప్పాడు, కానీ ఈ క్రింది వాటిని మినహాయించి:

- హత్య
- దొంగతనం
- అల్లాహ్ కు భాగస్వామిని కల్పించడం (షిర్క్)
- అబద్ధం

**8** ఒక ముస్లిము ఖుర్ఆన్ నుండి ఒక్కో అక్షరం చదివిన ప్రతిసారి అతనికి లభించేది:

- ఒక సత్ఫలితం
- రెండు సత్ఫలితాలు
- ఏడు సత్ఫలితాలు
- పది సత్ఫలితాలు

**9** ఖుర్ఆన్ యొక్క పేర్లలో ఇవి ఉన్నాయి:

- జ్ఞాపిక (అల్-దిక్ర్)
- సత్యాసత్యాలను వేరుపరిచేది (అల్-ఫుర్ఖాన్)
- గ్రంథం (అల్-కితాబ్)
- పైన పేర్కొన్నవన్నీ

**10** "వలమ్ యకున్ లహూ కుఫువన్ అహద్" అని చెప్పినపుడు «(కుఫువన్)» అనే పదానికి అర్థం:

- సంపూర్ణుడు
- ఆరాధించదగినవాడు
- సరిసమానుడు
- ఒక్కడే

**11** "ఖుల్ అఊదు బిరబ్బిల్ ఫలఖ్" అని చెప్పినపుడు «(అల్-ఫలక్)» అనే పదానికి అర్థం:

- రాత్రి చీకటి
- చంద్రోదయం
- వేకువప్రొద్దు
- సూర్యాస్తమయం

**12** "ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్" అని చెప్పినపుడు «(అఊదు)» అనే పదానికి అర్థం:

- నేను ఆశ్రయం పొందుతాను, రక్షణ కోరుకుంటాను
- నేను ఆరాధిస్తాను, దగ్గరవుతాను
- నేను స్తుతిస్తాను, జ్ఞాపకం చేసుకుంటాను
- నేను లొంగిపోతాను, సమర్పించుకుంటాను

**13** "మిన్ షర్రిల్ వస్వాసిల్ ఖన్నాస్" అని చెప్పినపుడు «(అల్- వస్వాసిల్ ఖన్నాస్)» అనే పదానికి అర్థం:

- చేతబడి చేసేవాడు
- అసూయపడేవాడు
- షైతాన్
- అవిశ్వాసుడు

**14** "ఇన్న షానిఅక హువల్ అబ్తర్" అని చెప్పినపుడు «(షానిఅక)» అనే పదానికి అర్థం:

- ◯ నిన్ను అసహ్యించుకునేవాడు
- ◯ నిన్ను ప్రేమించేవాడు
- ◯ నీపై విశ్వాసం ఉంచేవాడు
- ◯ నీ నుండి దూరంగా ఉండేవాడు

**15** శారీరక ఆరాధనలలో ఇవి ఉన్నాయి:

- ◯ ప్రేమ
- ◯ ఆశ
- ◯ నమాజ్
- ◯ పైన పేర్కొన్నవన్నీ

**b. కింది పదాలను వాటి సరైన సమూహాల ప్రకారం వర్గీకరించండి:** 8 మార్కులు

ప్రదక్షిణ (తవాఫ్)

నమాజు (సలాహ్)

తినడం

కిబ్లా వైపు తిరగడం

మూత్ర విసర్జన

గోప్య భాగాలను కప్పి ఉంచుకోవడం

త్రాగడం

నిద్ర

ఉదూను తప్పనిసరి చేసే అంశాలు:

నమాజ్ యొక్క షరతులు:

శుద్ధత(తహార) ను భంగపరిచేవి:

ఉపవాసాన్ని భంగపరిచేవి:

c. ఈ కింది ఉదూ లోని ఆచరణాలను వాటి క్రమంలో అమర్చండి, మొదటి దానితో ప్రారంభించండి:

6 మార్కులు

| తలపై మసహ్ చేయడం | చేతులను మోచేతుల వరకు కడుక్కోవడం | ముఖం కడుక్కోవడం | పాదాలు కడుక్కోవడం | చెవులపై మసహ్ చేయడం | పుక్కిలించడం, ముక్కులో నీళ్లు పోసుకోవడం |
|---|---|---|---|---|---|

1 ______ 2 ______ 3 ______

4 ______ 5 ______ 6 ______

d. ఈ కింది నమాజ్ లోని ఆచరణలను వాటి క్రమంలో అమర్చండి, మొదటి దానితో ప్రారంభించండి:

6 మార్కులు

| సూరా అల్-ఫాతిహా పఠించడం | రుకూ చేయడం | తక్బీరే తహ్రీమా చెప్పడం | సలాం చెప్పడం | తషహుద్ దుఆలు పఠించడం | సజ్దా చేయడం |
|---|---|---|---|---|---|

1 ______ 2 ______ 3 ______

4 ______ 5 ______ 6 ______

e. కింది వాటిలో సరైన వాక్యం ముందు (సరి), తప్పు వాక్యం ముందు (తప్పు) గుర్తు పెట్టండి:

5 మార్కులు

1. ముస్లిములు రమదాన్ మాసంలో హజ్ యాత్ర చేస్తారు. ◯
2. ముస్లిం పురుషులకు బంగారం ధరించడం నిషిద్ధం. ◯
3. ముస్లిములు పంది మాంసం తినవచ్చు. ◯
4. ఆర్థిక లావాదేవీల విషయంలో ప్రాథమిక, మూల నియమం 'అనుమతి' మరియు 'హలాల్'. ◯
5. తీర్పుదినాన దైవప్రవక్త(స) వారికి అత్యంత సన్నిహితంగా ఉండే భాగ్యం, ఉత్తమ నడవడిక కలిగిన వారికే లభిస్తుంది. ◯

مركز أصول
OsoulCenter
www.osoulcenter.com

Telugu - التلغو

ఈ కోర్సు మీకు ఈ క్రింది అంశాలను అందిస్తుంది:

1. ఇస్లాం మరియు దాని అత్యంత ప్రధాన అంశాల గురించిన సంక్షిప్త వివరణ.
2. పవిత్ర ఖుర్ఆన్ యొక్క అవలోకనం మరియు కొన్ని చిన్న చిన్న ఖుర్ఆన్ అధ్యాయాల (సూరాల) అర్థాల వివరణ.
3. తప్పనిసరి ఆరాధనల యొక్క నియమాల సంక్షిప్త వివరణ.
4. ఇస్లాంలో లావాదేవీలు, ఆచారాలు మరియు నైతిక నడవడిక యొక్క అత్యంత ప్రముఖమైన నియమాల సంక్షిప్త వివరణ.

ఈ పాఠ్యాంశాన్ని బోధనా ప్రణాళిక ప్రకారం పలు విభాగాలుగా విభజించారు. ప్రతి విభాగంలోని పాఠాలు ఆరు రోజుల పాటు బోధించేలా రూపొందించబడ్డాయి, ప్రతి పాఠం ఎంత సమయం తీసుకుంటుందో కూడా పేర్కొన్నారు. కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారు సమాచారాన్ని గుర్తుంచుకోవడానికి, అర్థం చేసుకోవడానికి సహాయపడేలా అనేక యాక్టివిటీలు, అభ్యాసనాలతో ఈ పాఠ్యాంశాన్ని ఒక బోధనా పద్ధతిలో రూపొందించారు. అంతేకాకుండా ప్రతి విభాగం చివరలో మూల్యాంకన ప్రశ్నలు కూడా ఉన్నాయి.

తద్వారా విద్యార్థులు తాము నేర్చుకున్న దానిపై తమ అవగాహన స్థాయిని అంచనా వేసుకోవచ్చు.
కొత్తగా ఇస్లాం స్వీకరించిన వారి అభ్యాస ప్రక్రియను మెరుగుపరచడానికి, పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడంలో వారికి సహాయపడటానికి ఈ పాఠ్యాంశంలో అనేక అంశాలు చేర్చబడ్డాయి.


ISO 9001
osoulcenter
www.osoulcontent.org.sa
ఈ పుస్తకాన్ని మరియు ఇతర పుస్తకాలను
ఒసుల్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చును
OSOUL STORE
osoulstore.com